ప్రో: పడకంటి వెంకటేశ్వర్లు
ఓం శ్రీ వెంకటేశాయ నమః
ఫోన్: 0870-2441986, 2441094
సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.

# న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

ఓం శ్రీ వెంకటేశాయ నమః
సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 188 వెల : 4 మంగళవారం 24 జూన్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై
# ఫోకస్

☛జిల్లాల పర్యటనకు మీనాక్షి నటరాజన్ నిర్ణయం ☛గాంధీభవన్ భేటీలో పలు అంశాలపై సమీక్ష

**హైదరాబాద్,జూన్23:** ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరోసారి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. త్వరలోనే 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నియోజికవర్గ నేతలతో మాట్లాడిన మీనాక్షి నటరాజన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు చర్చించారు. పిసిసి చీఫ్ మహేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భేటీ జరిగింది. సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. త్వరలోనే ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్న మీనాక్షి నటరాజన్.. ఒక్కో గ్రామంలో నియోజకవర్గ నేతలు రాత్రి మిగతావి 2లో

# ఉప ఎన్నికల్లో సత్తాచాటిన ఆప్

☛గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ
☛కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్..కాంగ్రెస్ వశమైన నిలంబర్
☛రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్




**న్యూఢిల్లీ, జూన్ 23:** గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో మిగతావి 2లో

## ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో
# కీలక నిర్ణయం

☛చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ ఆమోదం
☛కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ మినిట్స్ నోట్ అందచేత
☛కొత్తగా స్పోర్ట్స్ పాలసీకి కేబినేట్ ఆమోదం
☛రైతుభరోసా విజయవంతంతో నేడు రైతునేస్తం సభ
☛బనకచర్లపై రాజీపడేది లేదని నిర్ణయం
☛కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జూన్23:** చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ మేర ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. కాళేశ్వరం కమిషన్ కోరిన మేరకు కేబినేట్ మినిట్స్ వివరాలు అందించాలని నిర్ణయించారు. అలాగే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా జమ అయినందున మంగళవార రాష్ట్రవ్యాప్తంగా భరోసా రైతు నేస్తం సభలు నిర్వహించాలని మిగతావి 2లో



## ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం

- మాజీ సిఎస్ శాంతి కుమారి తదితరుల విచారణ

**హైదరాబాద్,జూన్23:** ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా ఈ కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) రఘునందన్ రావులను విచారణకు పిలిచి వారి స్టేట్‌మెంట్లను నమోదు చేసింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, సెక్షన్ 5(2) ప్రకారం, ఫోన్ ట్యాపింగ్ మిగతావి 2లో

## స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

- ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలన్న ఇసి




వివరాలు 2లో

## రైతు భరోసా నిధుల విడుదలతో
# రైతుల్లో ఆనందం

☛ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల ☛నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు ☛డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



వివరాలు 2లో



## హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

☛నేడు పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం
☛నిజామాబాద్‌లో ఈదురుగాలుల వర్షం పడే ఛాన్స్
☛వాతావరణ విభాగం హెచ్చరిక

**హైదరాబాద్,జూన్23:** హైదరాబాద్ మహా నగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షం మిగతావి 2లో

## పేదల ఇళ్లపై, పోడు భూములపై
# బుల్డోజర్ దాడులు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



**హైదరాబాద్,జూన్23:** తెలంగాణలో పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ల దాడులు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లోని పేదల ఇండ్లు కూల్చడం తర్వాత, ఇప్పుడు ఆదివాసీల పోడు భూముల పైనా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ట్విటర్ వేదికగా స్పందించిన కేటీఆర్, 'పేదలపైనా, అడవులపైనా ఇప్పుడు బుల్డోజర్లు దాడి చేస్తున్నాయి. పోడు భూముల్లో వ్యవసాయం చేసి జీవిస్తున్న ఆదివాసీలపై పోలీసులు దాడి చేయడం మిగతావి 2లో

## పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ
# బిఆర్ఎస్

☛రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి
☛హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు
☛28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక
☛నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి



**నిజామాబాద్,జూన్23:** బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను రప్పా,రప్పా జైలులో వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఉదయం బిఆర్ఎస్ ను బెదిరించి సాయంత్రం మిలాఖత్ అవ్వొద్దని సూచించారు. ములాఖత్ అయితే కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తప్ప, ఎవరూ గెలవరు అని చెప్పారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఓటమి తప్పదు అని హెచ్చరించారు. ఈ నెల 29న జిల్లాలో అమిత్ షా పర్యటన చేయనున్నారని ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. ఇక్కడి పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభి ంచనున్నారని చెప్పారు. నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు మిగతావి 2లో

# నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

- సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,జూన్23:** రైతు భరోసా విజయోత్సవ సభ ను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబో యే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికా రులతో కలిసి మంత్రి పరిశీలించారు. మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

బస చేసి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. నామినేటెడ్ పోస్టులు రాని వారికి చోటు కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, దాని ఆధారంగానే ఇటు పార్టీలో అటు ప్రభుత్వంలో పదవుల పంపిణీ జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీని ప్రాతిపదికగా తీసుకొని పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం పీసీసీ అబ్జర్వర్లు, అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా పీసీసీ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా, మండల అధ్యక్షులను ఏ ప్రాతిపదికన నియమించాలి? ఎవరిని నియమించాలి అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా సమాజంలో ఎవరి వాటా వారికే అనే సిద్దాంతంతో ముందుకు సాగుతామని చెప్పారు. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా ఇదే పద్ధతిని పాటిస్తామని అన్నారు.

# హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

(మొదటి పేజీ తరువాయి)

దంచి కొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గత కొద్దిరోజుల నుంచి వాతావరణం చల్ల బడింది. కొంత సేపు ఎండలు పెట్టినా.. మిగితా సమయం మబ్బులు కమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది నేడు మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహ బూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. నిజామాబాద్ జిల్లాలో కూడా గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఇవి కశ్మీర్, సిమ్లా మీదుగా హిమాలయాల వరకు విస్తరిస్తుండగా, మరో రెండు మూడు రోజుల్లో దేశమ ంతటా వ్యాపించనున్నాయని భారత వాతావరణశాఖ, విశాఖ పట్నం తెలిపింది. ఈ సారి రుతుపవనాల వ్యాప్తి మాములు కంటే సుమారు 15 రోజులు ముందుగానే వచ్చాయని తెలిపింది. నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో, 5.8 నుండి 7.6 కిలోమీటర్ల పైన ఆవరించడంతో.. దీనివల్ల రాబోయే రెండు రోజులు వర్షాల సూచన ఉండనుంది. ఉత్తర కోస్తాంధ్రలో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచనలున్న నేపథ్యంలో, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికార అధికారులు హెచ్చరించారు. రుతుపవనాల ఈ చురుకైన ప్రవాహంతో వ్యవసాయానికి అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

# నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు, దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి రైతు భరోసా పొందిన లబ్దిదారులు పాల్గొననున్నారని , కార్యక్రమం ఏర్పాట్లు ఎక్కడ కూడా లోపాలు లేకుండా, రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితరు

# ఉప ఎన్నికల్లో సత్తాచాటిన ఆప్

(మొదటి పేజీ తరువాయి)

బిజెపికి ఓటమి తప్పలేదు. దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపుచేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్లతేడాతో విజయం సాధించారు. గుజరాత్‌లో భాజపాకు పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ.. 2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్న ప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి భాజపాలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్‌లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు. పంజాబ్‌లోని లుథియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు, భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓట్లు; అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంపై కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు భాజపాతో విసిగివేసా రిపోయారని, ఇప్పుడు వారంతా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. అయితే, తాను రాజ్యసభకు వెళ్లట్లేదని స్పష్టత ఇచ్చిన కేజ్రీవాల్.. ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు నుంచి ఎవరు పోటీ చేయాలనేది ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు, కేరళలో నిలంబర్ అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఎల్డీఎఫ్‌కు షాక్ తగిలింది. ఈ సీటులో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ అభ్యర్థి ఆర్యదాన్ షౌకత్ సీపీఎం అభ్యర్థిపై 11,077 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. షౌకత్ ప్రముఖ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ తనయుడు. గత ఎన్నికల్లో ఎల్డీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన పీవీ అన్వర్ రాజీనామాతో ఈ సీటుకు ఉప ఎన్నిక అనివార్యమైంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లోని కాలీగంజ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. టీఎంసీ అభ్యర్థి అలీఫా అహ్మద్‌కు 32,308 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 13,144 ఓట్లు మాత్రమే వచ్చాయి. భాజపా అభ్యర్థి 11,987 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. టీఎంసీ సిట్టింగ్ ఎమ్మెల్యే నసీరుద్దీన్ అహ్మద్ మృతితో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం కాగా.. ఆయన కుమార్తె అలిఫా అహ్మద్‌ను దీదీ బరిలో నిలిపారు.

# ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించారు. సోమ వారం సుదీర్ఘంగా భేటీ అయిన కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. నేటితో రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందని, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని తెలిపారు. రైతుభరోసా కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేబినెట్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. 'వ్యవసాయం దండగ కాదు.. పండుగ అనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పొంగులేటి అన్నారు. తెలంగాణ నీటి వాటాను ఏపీకి అప్పగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్తాం. గోదావరి జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోవద్దని నిర్ణయం తీసుకున్నాం. గోదావరి జలాల విషయంలో జులై మొదటి వారంలో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినిపిస్తాం. కాళేశ్వరంపై ఈనెల 30లోపు కమిషన్‌కు పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం. కాళేశ్వరానికి గత ప్రభుత్వ మంత్రివర్గ ఆమోదం ఉందా? లేదా? వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం' అని పొంగులేటి వివరించారు. నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించింది. మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం

(మొదటి పేజీ తరువాయి)

చేయాలంటే రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లేదా డీజీపీ అనుమతితో పాటు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ అనుమతీ తప్పనిసరి. ట్యాపింగ్ చేయాల్సిన నెంబర్ల జాబితాను రివ్యూ కమిటీ పరిశీలించి, అనుమతిని కేంద్రానికి పంపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం సుమారు 618 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ కోసం రివ్యూ కమిటీకి సమర్పించింది. అప్పట్లో సీఎస్‌గా ఉన్న శాంతి కుమారి ఆ లిస్ట్ పంపి టెలికం అనుమతులు తీసుకున్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఇప్పటికే అదే కేసులో అప్పటి హోంశాఖ కార్యదర్శి, ప్రస్తుత డీజీపీ జితేందర్,ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్‌లకు ప్రశ్నలతో కూడిన నోటీసులు జారీ చేయగా, తాజాగా శాంతి కుమారి, రఘునందన్ రావులను స్వయంగా విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. కేసు మరింత లోతుగా సాగుతున్న దశలో, ఈ రెండు స్టేట్‌మెంట్లు కీలకంగా మారనున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి పోటీలో ఉన్న సమయంలో ట్యాపింగ్ జరిగినట్లు సిట్ బృందం గుర్తించింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన తమ్ముడు కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఫోన్స్ ట్యాప్ అయినట్లు దర్యాప్తు బృందం గుర్తించింది. వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేత బిళ్ళ సుధీర్ రెడ్డి, మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి వాంగ్మూలం నమోదు చేసింది. గత బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతలు సహా జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రధానంగా ప్రతిపక్ష నేతలు, సొంత పార్టీలోని అనుమానిత ఎమ్మెల్యేలు, వ్యాపార ప్రముఖులపై నిఘా పెట్టారు. స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు అందించే ఫోన్ నెంబర్లను మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు ఆధ్వర్యంలోని ఎస్ఐబీ టీమ్ ట్యాపింగ్ చేసేది. సంబంధిత వ్యక్తుల వ్యక్తిగత, కుటుంబ, అనుచరుల వివరాలు, వ్యాపార లావాదేవీలను సేకరించేది. ఇలా ప్రభుత్వ పెద్దలు సూచించిన పొలిటికల్ లీడర్ల ఫోన్ నెంబర్స్‌తో పాటు వందల సంఖ్యలో ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేశారు. ఇందులో ప్రణీత్‌రావుతో కలిసి పని చేసిన కానిస్టేబుల్ నుంచి అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి వరకు అక్రమాలకు పాల్పడినట్టు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. ట్యాపింగ్ ద్వారా రికార్డ్ చేసిన ఆడియోలతో పలువురిని బ్లాక్‌మెయిల్ చేసినట్టు సిట్ ఆధారాలు సేకరించింది.

# స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

- ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలన్న ఇసి




హైదరాబాద్,జూన్23: ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఎన్నికలు నిర్వహణకు సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

# రైతు భరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

- ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల
- నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్,జూన్23: రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

# పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

కొత్త శకం ప్రారంభమైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రూపాయి నాణేనికి రెండు ముఖాల్లా ఉన్నాయి. కేసీఆర్ అవినీతిపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో నిండి ఉందని, రూ. 38 వేల కోట్ల ప్రాజెక్టును రూ. 1.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా కేసీఆర్ భారీ మోసం చేశారని పేర్కొన్నారు. దీనివల్ల అధికారులు, రాజకీయ నాయకులు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఇకపోతే, కేసీఆర్ తనను తాను ఇంజినీర్, డాక్టర్ అంటూ ప్రాజెక్టును సమర్థించుకున్నా, విచారణకు వచ్చినప్పుడు కేబినెట్‌లో చర్చించి తీసుకున్న నిర్ణయం అని తప్పించుకోవడం చూస్తే బతకడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. 'రాహుల్

# పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

అమానుషం' అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి పేదల పట్ల మానవత్వం లేదు, ఆడబిడ్డల పట్ల కనికరం లేదు అని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాటిని మరిపించేందుకు బలవంతపు చర్యలకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. 'హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో పేదల ఇండ్లను కూల్చడం మొదలై.. పరిశ్రమల పేరుతో లగచర్ల, దిలావర్‌పూర్, పెద్ద ధన్వాడ, చారగొండ, సిరసనగండ్లలో రైతుల భూములపైనా దాడులు జరుగుతున్నాయి' అని చెప్పారు. పట్నం, పల్లె తేడా లేకుండా బుల్డోజర్లను

## దేశ సేవలో తరించిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ



**కరీంనగర్, రామడుగు, జూన్ 23** కొందరు ఎందుకు పుట్టామో తెలియకనే తనువు చాలిస్తారు. ఇంకొందరు ఈ గడ్డపై పుట్టి పెరిగిన రుణం తీర్చుకోవడానికి దేశ సేవలో ఎంత దూరమైనా వెళతారని అలాంటి వ్యక్తుల్లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఒకరని పలువురు బీజేపీ కార్య కర్తలు పేర్కొన్నారు. సోమవారం శ్యామా ప్రసాద్ ముఖర్జీ భలి దాన్ దివస్ పురస్కరించుకుని మండల కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ అఖండ భారత్ కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప దేశ భక్తుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ లాంటి వ్యక్తులు ఈ మట్టిపై పుట్టడం మన దేశ ప్రజలు చేసిన పుణ్య ఫలాలనీ వారు ఈ సందర్భంగా ఆయన సేవలు కొని యాడారు. అనంతరం వివిధ రకాల మొక్కలు నాటారు

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్



**నల్లగొండ టౌన్ :** డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా సోమవారం బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల లు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్ర ˇమనికి ముఖ్య అతిథిగా బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి హాజం ˇయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖర్జీ దేశసేవా త్యాగాలను గుర్తు చేశారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నిర్భయమైన పోరాటం దేశాన్ని ఒక తాటిపై నిలబెట్టే విధంగా మార్గదర్శకం అయ్యిందని, నేటి తరానికి ఆయనే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్ర ˇమంలో బిజెపి నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, పిల్లి రామరాజు యాదవ్, వీరెల్లి చంద్రశేఖర్, గడ్డం మహేష్, ఫకీర్ మోహన్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్గొండ ప్రతినిధి** ప్రతి సోమ వారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 52 మంది అర్జీదా రులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కా రానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు



**హస్తినాపురజూన్ 23 :** డివిజన్ పరిధిలో ని చౌరస్తా జెడ్పి రోడ్డు సోమవారం హస్తినాపురం డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఒకే ప్రధాని ఒకే జెండా ఒకే చట్టం అనే నినాదంతో దేశం కోసం ప్రాణాలర్పించిన జన సంఘ వ్యవస్థాపకులు ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ కన్న కలలను 370 ఆర్టికల్ రద్దు చేసి మోడీ ఆ మాట నిలబెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బొగ్గుల మాధవరెడ్డి, రాజేంద్రప్రసాద్ శాంతి మిత్ర, నరేష్ యాదవ్, గజ్జల రాజు గౌడ్,%జఎశ్రీఅఅసవతీ% కిరణ్ రెడ్డి, గౌను వెంకటేష్ గౌడ్, శేఖర్ గౌడ్, పాశం జీవన్ రెడ్డి, సంధి శ్రీనివాస్ రెడ్డి సోమిరెడ్డి సాయికృష్ణారెడ్డి, మల్లేష్ యాదవ్, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి



**బి.యన్ రెడ్డి నగర్ జూన్ 23 :** డివిజన్ పరిధిలోని ఎస్ కే డి నగర్ లో నూతన డ్రైనేజీ పైపులైన్ ప్రారంభం కానున్న సందర్భంగా సోమవారం కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రెండు రోజుల్లో డ్రైనేజీ పైప్ లైన్ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరివెన్నెల, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అవగాహనతోనే సికిల్ సెల్ నిర్మూలన

**వైద్య అధికారిని సిరి చందన, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** సంపూర్ణ అవగాహనతోనే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని నిర్మల్ ఎంత వచ్చునని జూన్ 19 నుంచి జూలై రెండవ తేదీ వరకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైద్యాధికారిని సిరి చందన ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ లు తెలిపారు. సోమవారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం పెరిగిపాడు తండా పాఠశాలలో అవగాహన సదస్సు జరిగింది గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరి మాట్లాడుతూ 2 047 కు ముందే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలనలో మిషన్ లో భాగంగా వ్యాధికి సంబంధించి వివిధ వర్గాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సాధారణంగా ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలు గుండ్రంగా ఉంటే సికిల్ సెల్ వ్యాధిలో ఈ కణాలు కొడవటి ఆకారంలో ఉంటాయని వివరించారు. ఈ వ్యాధి తల్లిదండ్రుల నుంచి అనువంశికంగా సంక్రమిస్తుందని ఇది అంటువ్యాధి కాదని వివరించారు. రక్త పరీక్ష ద్వారా వ్యాధిని నిర్మూలించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ ఈ వ్యాధి ఎక్కువగా గిరిజన తెగలకే సోకుతుందని, వారిలో మేనరికాలు ఒకే రక్తం కలిగిన వారిని వివాహం చేసుకోవడం వల్ల ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఈ వ్యాధిని గుర్తించిన వెంటనే చికిత్స ఇప్పించడం వల్ల రోగులను ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చు అని పేర్కొన్నారు. ఐదు సంవత్సరముల నుండి 40 సంవత్సరంల లోపు గిరిజన ప్రాంతంలో వారికి ఆరోగ్య కార్యకర్తల ద్వారా సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఈ పరీక్షలకు ప్రజలు వైద్య ఆరోగ్య శాఖకు సహకరించవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త నాగమల్లేశ్వరి ఆశా కార్యకర్త సైదాబీ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం అక్రమంగా సేకరించి,రవాణ చేస్తున్న నిందితులపై కేసు నమోదు.

**అక్రమ రవాణదారుల సమాచారం ఉంటే పోలీస్ సిబ్బందికి తెలియజేయండి, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి- మిర్యాలగూడ రూరల్ పోలీస్ సిబ్బంది.**





**మిర్యాలగూడ 23 జూన్( న్యూస్ : 9 )**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో 23న,మధ్యాన సమయలో నందిపాడు గ్రామ శివారులో గల కేశవ దాబా హెూటల్ వద్ద ఆటోలో ప్రభుత్వ రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నారనే ముందస్తు సమాచారం పై మిర్యాలగూడ రూరల్ పోలీస్ సిబ్బందితో వెళ్లి తనిఖీ నిర్వహించగా ఏపీ 24 ఎక్స్ 6052 అను నెంబర్ గల అప్పి ఆటోలో మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన షేక్ మౌలానా తో పాటుగా అతని భార్య షేక్ షాహినా కలసి ఉప్పు,ముగ్గు అమ్ముతూ అదే సమయంలో తెల్ల రేషన్ కార్డు దారుల వద్ద నుండి అతి తక్కువ ధరకు పిడిఎస్ బియ్యంను సుమారుగా 5 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసి వాటిని ఎక్కువ ధరకు ఇతర ప్రాంతాలకు చెందిన వారికి అమ్మడం కోసం త్రిపురారం వైపు తీసుకు వెళ్తున్నట్టుగా ఒప్పుకోవడంతో ఆ బియ్యంను అలాగే ఆటోను స్వాధీనపరుచుకొని నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సంబంధిత పోలీస్ సిబ్బంది ఒకానొక సందర్భంలో పత్రిక ప్రతినిధులకు తెలియజేయడం జరిగింది. పిడిఎస్ బియ్యం అక్రమంగా సేకరించడం తరలించడం లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరిస్తూ అలాగే ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారి సమాచారం పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తూ,సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## దేశసమగ్రత, ఐక్యతను కాపాడేందుకు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి:** దేశసమగ్రత, ఐక్యతను కాపాడేందుకు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణాత్మమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రవికుమార్ యాదవ్ కొనియాడారు. గచ్చిబౌలి డివిజన్ గోపనపల్లి విలేజ్ లో జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి బలిదాన్ దివాస్ సందర్భంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి ఆయన నివాళులర్పించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. నెహ్రూ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆర్టికల్ 370 చట్టాన్ని వ్యతిరేకిస్తూ, కేంద్రమంత్రి పదవి కి రాజీనామాచేసి జనసంఘ్ ను స్థాపించారనున్నారు. దేశంలో ఒకే రాజ్యాంగం ,ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాదని వారి స్ఫూర్తితోనే ప్రధాని నరేంద్రమోదీ ఆర్టికల్ 370,35 -ఏ రద్దు చేయటం జరిగిందని గుర్తుచేశారు. దేశసమగ్రతను, ఐక్యతను కాపాడేందుకు వారి చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణాత్మమని విలువల కోసం కట్టుబడిన వారిజీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, రంగస్వామి, మురళి, క్రాంతి కుమార్, రమేష్, జీవా, శ్రీను, సురేష్ క పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల సందర్భంగా స్వార్థంతో జీవో 118 తీసుకువచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచారు: మధుయాష్కీ గౌడ్.



**ఎల్బీనగర్ జూన్ 23 :** స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల్లో ఓట్ల స్వార్థం కోసం జీవో నం.118 తీసుకువచ్చి ప్రజలను మోసం చేశారని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ గవిమర్శించారు. చంపాపేట డివిజన్లోని మారుతి నగర్ కాలనీలో సోమవారం పర్యటించారు. కాలనీలో రూ.1.80 కోట్ల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. కాలనీలో రోడ్లు మంజూరు చేసినందుకు మధుయాష్కీ కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీవాసులు మాట్లాడుతూ.. జీవో 118 ద్వారా మోసపోయామని, బ్యాంకు లోన్లు రావడంలేదని, ఆపదకు ఇళ్లను అమ్ముకోవడానికి కూడా వీలు లేకుండా పోయిందని, భవనాలు ఉన్నప్పటికీ వెకెట్ ల్యాండ్ టాక్స్ వస్తున్నాయని.. తమ సమస్య పరిష్కరించాలని మధుయాష్కిని కాలనీవాసులు కోరారు. ఈ సందర్భంగా మధుయాష్కి గారు మాట్లాడుతూ.. తప్పుల తడకతో, ప్రజలు కష్టార్జితంతో కొనుక్కున్న స్థలాలకు భూ ఆక్రమణదారులుగా ముద్రవేసి జీవో 118 తీసుకు రావడమే కాకుండా... ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇంకా అబద్ధాలు , మోసాలతో ప్రజలను మభ్యపెడుతున్నాడని విమర్శించారు. హుడా చైర్మన్ గా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, మరీ ముఖ్యంగా రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరిస్తారని గెలిపించిన ప్రజలను, కాంగ్రెస్ పార్టీని మోసం చేసి సుధీర్ రెడ్డి పార్టీ మారాడు అన్నారు. కానీ ఆ సమస్య పరిష్కరించకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. ఇల్లు నిర్మించుకొని ఉన్నప్పటికీ వెకెట్ ల్యాండ్ టాక్స్ వస్తున్న విషయంపై ఇటీవల జిహెచ్ఎంసి కమిషనర్ను కలిసి మాట్లాడినట్లు వివరించారు. త్వరలోనే సరి చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జీవో 118 బాధితుల సమస్య ఇటీవల సీఎం దృష్టికి తీసుకెళ్లామని, సీఎం రేవంత్ రెడ్డి కి కూడా పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రజలకు సంపూర్ణ హక్కులు లభించేలా సమస్య పరిష్కరించేందుకు సీఎం తో మాట్లాడుతున్నట్లు వివరించారు. నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు సాఫీగా జరిగేందుకు సహకరిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం చేసిన మాదిరిగా జిహెచ్ఎంసి నిధులు ఇతర పనులకు మళ్లించకుండా.. జిహెచ్ఎంసి పరిధిలోనే అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మారుతి నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు రమేష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ కుమార్, మారుతి నగర్ ఈస్ట్ సంక్షేమ సంఘం ప్రతినిధులు రమణయ్య, జైపాల్ రావు, నాయకులు రఘునందన్ రెడ్డి, కర్మన్ఘాట్ దేవాలయ కమిటీ డైరెక్టర్లు దుర్గారెడ్డి, తోకటి కిరణ్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ల

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయని..

# హాజీపూర్‌లో హరితహారం చెట్ల నరికివేత



**జీపూర్:** హరిత తెలంగాణ లక్ష్యానికి విద్యుత్ అధికారులు తూట్లు పొడుస్తున్నారు. కరెంట్ తీగలకు అడ్డుగా వస్తున్నాయని పచ్చని చెట్లను విచణారహితంగా నరికివేస్తున్నారు. విద్యుత్ వైర్లను తాకుతున్న కొమ్మలను కాకుండా మొత్తం కొమ్మలను నరుకుతూ మోడుగా మారుస్తున్నారు. గ్రామాలు పచ్చదనంతో ఫరిడవిల్లాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా రహదారులకు ఇరు వైపులా పెద్దఎత్తున మొక్కలను నాటింది. ప్రస్తుతం ఆవి ఏపుగా పెరిగి పచ్చదనంతోపాటు నీడను పంచుతున్నాయి.అయితే హాజీపూర్ మండల కేంద్రం నుంచి టీకనపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో కరెంటు తీగలకు అడ్డుగా వస్తున్నాయని విద్యుత్ శాఖ అధికారు ఇటీవల చెట్లను నరికి వేశారు. అయితే చెట్లను నరకాలంటే అటవీ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. వివాహాది శు భకార్యాలకు అడవి నుంచి పాల పొరుకను తీసుకొచ్చి పచ్చని పందిరి వేస్తారు. ఆలా తెచ్చుకొనే గ్రామాల రైతులకు జరిమానా విదిస్తున్న అటవీ శాఖ అధికారులకు చెట్ల నరికి వేత కనిపించటం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు

# మంత్రివర్యా.. మాకొద్దా మహాలక్ష్మి?



**కోటపల్లి,** మహాలక్ష్మి పథకం ద్వారా పల్లె పల్లెకూ ఆర్టీసీ సేవలందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న సర్కారు.. ఆచరణలో మాత్రం విఫలమవుతున్నది. ఆ యా రూట్లలో ఆర్టీసీ బస్సులతో పాటు ట్రిప్పులనూ తగ్గిస్తుండగా, ప్ర యాణికులు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తున్నది. ప్రధానంగా వివేక్ మంత్రిగా ఉన్నని యోజకవర్గంలోని కోటపల్లి మండలంలో సగానికి పైగా గ్రామాలు నేటి వరకూ బస్సులకు నోచుకోకపోగా, మరోవైపు బస్సులు నడుస్తున్న రూట్లలో సేవలు తగ్గిస్తుండడం విమర్శలకు తావిస్తున్నది.జనగామ రూట్‌లో నిలిచిన ఆర్టీసీ సేవలుకోటపల్లి మండలం జనగామ గ్రామానికి ప్రతి రోజూ ఉదయం.. సాయంత్ర ఆర్టీసీ బస్సు నడిచేది. గతంలో ఈ రూట్‌లో రోడ్డు బాగున్నా.. ఏవేవో సాకులు చెప్పి ఆర్టీసీ బస్సును రద్దు చేశారు. ఈ విషయమై 'నమస్తే తెలంగాణ' ప్రముఖంగా కథనాలు ప్రచురించడంతో స్పందించిన ఆర్టీసీ.. బస్సు సేవలను పున:రుద్ధరించింది. గతంలో జనగామ రూట్‌లో బస్సులు నడిపించండి సారూ.. అంటూ చెన్నూర్ ఎమ్మెల్యే (ప్రస్తుత మంత్రి) వివేక్‌కు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులే స్వయంగా మొరపెట్టుకోవడం గమనార్హం. ప్రస్తుతం ఇదే మార్గంలో వారం నుంచి బస్సు సేవలు నిలిపి వేయడంతో పారుపల్లి, లిగన్నపేట, ఎదుల్లబంధం, సిర్సా, పుల్లగామ, రొయ్యలపల్లి, ఆలుగామ, జనగామ, సూపాక, నందరాంపల్లి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుఆర్టీసీ అధికారులు ఈ రూట్‌లో ఆర్టీసీ సేవలు రద్దు చేసి ప్రైవేట్ ప్రయాణాన్ని పోత్సహిస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. జనగామ రూట్‌లో బస్సు సేవలు లేకపోవడంతో సిర్సా, పారుపల్లికి చెందిన విద్యార్థులు కాలినడనక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు వెళ్లాల్సి వస్తున్నది. మంత్రి గడ్డం వివేక్ ప్రాతినిధ్యం వహిస్తున్న జనగామ రూట్‌లో బస్సులు నడిపించాలని సిర్సా గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు శుక్రవారం చెన్నూర్‌లో బస్టాండ్‌లోని ఆర్టీసీ సిబ్బందికి వినతి పత్రం ఇచ్చారు.సిరొంచ-కాళేశ్వరం రూట్‌లో తగ్గిన ట్రిప్పులుచెన్నూర్ నుంచి సిరొంచ-కాళేశ్వరం రూట్‌లలోనూ అధికారులు సర్వీస్ ట్రిప్పులను తగ్గించారు. ఇక పల్లెవెలుగు బస్సులకు.. ఎక్స్‌ప్రెస్ బస్సులంటూ బోర్డులు పెట్టి నడిపిస్తూ ప్రయాణికులపై భారం మోపుతున్నారు. నిత్యం ఈ మార్గం రద్దీ ఉండేది కాగా.. ఆర్టీసీ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపూ విమర్శలు వస్తున్నాయి. పల్లెవెలుగు బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సు బోర్డులు పెట్టి నడిపిస్తుండడం వల్ల ఈ బస్సు కోటపల్లి మండలం కొల్లూరు బస్ స్టాప్‌లో మినహా ఎక్కడా ఆగడం లేదు. ఈ మార్గంలో చెన్నూర్ మండలంలోని చింతలపల్లి, అక్కెపల్లి, కోటపల్లి మండలంలోని పారుపల్లి బస్టాప్, ఎర్రాయిపేట, రాంపూర్, దేవులవాడ, బబ్బెరచెలుక, వెలమపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో బస్సులు నిలుపడం లేదు. ఫలితంగా ప్రజలు అధిక చార్జీలు చెల్లించి ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఇకనైనా ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచడంతో పాటు ఎక్స్‌ప్రెస్ బస్సులుగా మార్చిన పల్లెవెలుగు బస్సులను తిరిగి పల్లెవెలుగు స్థానంలోనే కొనసాగించాలని, లేదంటే రోడ్డెక్కి ఆందోళన చేపడుతామని పారుపల్లి, ఎర్రాయిపేట, రాంపూర్, దేవులవాడ, బబ్బెరచెలుక, లక్ష్మీపూర్, వెలమపల్లి తదితర గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు.అసెంబ్లీలో మాట్లాడినా బస్సు రాలే..గతేడాది డిసెంబర్ 17న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో జనగామ, నక్కలపల్లి రూట్‌లతో పాటు హైదరాబాద్(ఉదయం) కు ఆర్టీసీ బస్సులు నడిపించాలని చెన్నూర్ ఎమ్మెల్యే (ప్రస్తుత మంత్రి) ప్రభుత్వాన్ని వివేక్ కోరారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఆపై వివేక్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఒక్క జనగామ రూట్‌లో మాత్రమే బస్సు నడిపించారు. ఆరు నెలల పాటు బస్సును నడిపిన ఆర్టీసీ అధికారులు.. ప్రస్తుతం వివేక్ మంత్రి అయిన సమయంలో ఆ బస్సు సేవలను నిలిపివేశారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నక్కలపల్లి గ్రామానికి ఇప్పటి వరకు బస్సు సర్వీస్ నడవకపోగా పంగిడిసోమారం, రాజారం, కావర కొత్తపల్లి, బొప్పారం, నాగంపేట, కొండంపేట, ఎసన్వాయి, ఎడగట్ట, పిన్నారం గ్రామాలు ఆర్టీసీ సేవలకు ఆమాడ దూరంలో ఉన్నాయి

# డంపింగ్ యార్డ్ ఏర్పాటును

## విరమించుకోవాలని కలెక్టర్ కు వినతి



**హుజురాబాద్ టౌన్, జూన్ 23:** హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో డంపింగ్ యార్డ్, విద్యుత్ ఉత్పత్తి కర్మాగార ఏర్పాటును తక్షణమే విరమించుకోవాలని కరీంనగర్లో జరిగిన ప్రజావాణిలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, గ్రామస్తులు కలిసి సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు వల్ల సిర్సపల్లితో పాటు చుట్టుపక్కల పది గ్రామాల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యలకు లోనయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే, ఈ ప్రాంత రైతులు వ్యవసాయ భూములు నష్టపోయే అవకాశం ఉందని, భూసారం తగ్గి పంటల దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు. ప్రాజెక్టును తక్షణమే ఆపివేయాలనిసిర్సపల్లితో పాటు చుట్టుపక్కల పది గ్రామాల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు వల్ల డిమాండ్ చేశారు. కలెక్టర్ ఈ అంశంపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ పీఏసీఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండారెడ్డి, హుజురాబాద్ మండల వైస్ ఎంపీపీ బండి రమేష్, బీజేపీ రాష్ట్ర నాయకులు సింగిరాల రామరాజు, పోతిరెడ్డిపేట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్నోజు రమేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎడ్ల బిక్షపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దూకుడు పెంచిన సిట్.. మాజీ సీఎస్ కీలక వాంగ్మూలం



**హైదరాబాద్, జూన్ 23:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) దూకుడు పెంచింది. అందులోభాగంగా సోమవారం ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. అయితే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్( ఎస్ఐబీ) రివ్యూ కమిటీ ప్యానల్‌ను తప్పుదోవ పట్టించిందని తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి వాంగ్మూలం ఇచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కోసం ఎస్ఐబీ పంపిన నెంబర్లపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు మాజీ సీఎస్ ఈ సందర్భంగా వాంగ్మూలం ఇచ్చినట్లు తెలుస్తోంది. అలాగే సాధారణ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు స్టేట్‌మెంట్‌ను సైతం సిట్ అధికారులు రికార్డు చేశారు. మావోయిస్టు సానుభూతిపరులు ఉగ్రవాద సంబంధిత సంస్థలతో సంబంధాలు కలిగి ఉన్నారని ఎస్ఐబీ నుంచి రివ్యూ కమిటీకి లేఖ ఇచ్చినట్లు గుర్తించారు.మరోవైపు ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ నేతల వాంగ్మూలాలను సిట్ అధికారులు నమోదు చేస్తున్నారు. ఆ క్రమంలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ఇక సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి బరిలో దిగిన సమయంలో.. ఆయనతోపాటు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఫోన్లు సైతం ట్యాప్ అయినట్లు సిట్ దర్యాప్తులో గుర్తించారు. అలాగే వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత బిళ్ల సుధీర్ రెడ్డి వాంగ్మూలాన్ని సైతం నమోదు చేశారు. ఆ క్రమంలో వాంగ్మూలాల నమోదు ప్రక్రియ కొనసాగుతో

# కాళేశ్వరంపై మా నిర్ణయమిదే.. రాజాసింగ్ హాట్ కామెంట్స్



**హైదరాబాద్:** బీఆర్ఎస్ నేతలకు బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవినీతిపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధారాలతో సహా బయటపెట్టగానే గులాబీ పార్టీ నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. బండి సంజయ్‌పై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను తాను ఖండిస్తున్నానని అన్నారు. ఇవాళ(సోమవారం) ఎమ్మెల్యే రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ముమ్మాటికీ అవినీతి ప్రాజెక్టేనని ఆయన ఆరోపించారు.అందులో బీజేపీది, తమ నేతలది ఒకే అభిప్రాయమని రాజాసింగ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పినట్లుగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని ఏటీఎం లాగా బీఆర్ఎస్ నేతలు వాడుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా చెప్పిన మాటలే తమ స్టాండ్ అని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. రూ.38 వేల కోట్లతో పూర్తయ్యే ఈ ప్రాజెక్ట్‌ని రీడిజైన్ పేరుతో రూ.1.20 లక్షల కోట్లు పెంచలేదా అని నిలదీశారు. ఆనాడు స్వయం ప్రకటిత ఇంజనీర్‌గా అవతారం ఎత్తి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని చేపడితే.. ఈనాడు కేటీఆర్ ఎన్డీఎస్ఏ కంటే తానే తెలివైన మేధావిగా ప్రవర్తించడం సిగ్గుచేటని రాజాసింగ్ విమర్శించారు.

# విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించేలా.. రైతులకు వరి విత్తనాల పంపిణీ



**శంకర్ పల్లి, జూన్ 23 :** శంకర్‌పల్లి మండల పరిధిలోని గోపులారం గ్రామంలో క్షేత్రస్థాయిలో రైతులకు మద్దతుగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గండిపేట్‌కు చెందిన రాక్ వెల్ ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలో వర్షాకాలం వరి సాగు కోసం అవసరమైన నాణ్యమైన వరి విత్తనాలను రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై ఈ సహాయాన్ని స్వీకరించారు. రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థుల్లో సహానుభూతి, సామాజిక బాధ్యత పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పొడవు శ్రీనివాస్ తెలిపారు. ఈ విధంగా విద్యార్థులకు రైతుల కష్టాలు, పండించే ప్రక్రియపై అవగాహన కలిగితే భవిష్యత్తులో వారు వ్యవసాయం పట్ల గౌరవం కలిగి ఉంటారు అని ఆయన అన్నారు.రాక్ వెల్ పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. రైతు దేశానికి వెన్నుముక, రైతులు పండించకపోతే ఆహారం ఉండదు. కేవలం విత్తనాలే కాదు, భవిష్యత్తులో మరిన్ని విధాలుగా మద్దతుగా.. సమాజపట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం కలిగిందని వారు పేర్కొన్నారు. గ్రామస్థులెవ్వరూ ఈ సేవా కార్యక్రమాన్ని మరువలేరని, ఇలాంటి ఉదార చర్యలు మరెన్నో జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ తేజ, అనిల్ కుమార్, వినాయక్, గ్రామ పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేకల అభినవ్ స్ఫూర్తిగా క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి



**కోదాడ రూరల్, జూన్ 23 :** కోదాడ పట్టణ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన చదరంగం క్రీడాకారుడు మేకల అభినవ్‌ను ఆదర్శంగా తీసుకుని యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం అభినవ్ 35వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్న వయస్సులో అభినవ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం క్రీడా ప్రపంచానికి తీరని లోటన్నారు. ఆయన పేరుతో నిర్మించిన స్టేడియాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.విద్యార్థినికి సన్మానం పది పరీక్షా ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని తాళ్లూరి రేఖాశ్రీని ఎమ్మెల్యే నగదు బహుమతితో సత్కరించి, ఉపాధ్యాయులను అభినందించారు. భవిష్యత్‌లో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించేందుకు మండల విద్యాధికారి, హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల క్రీడా మైదానంలో అంతర్జాతీయ మాదక ద్రవ్య, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మొక్క నాటారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.డి సలీం షరీఫ్, ఎడమ కాల్వ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ, సుధీర్, వైస్ చైర్మన్ ఎస్కె బషీర్, పార సీతయ్య, పైడిమర్రి సత్యబాబు, మేకల వేంకటేశ్వర్లు, అరుణ, ఎస్.కె నయీం, దొంగరి శ్రీను, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనార్టీ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పంది తిరపతయ్య, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నమో భారత్ ర్యాపిడ్ రైళ్ల ట్రయల్ రన్ విజయవంతం..! గంటలోనే 82 కిలోమీటర్లు దూసుకెళ్లిన రైలు



**ఢిల్లీ** సరాయ్-మోదీపూర్ మధ్య నమో భారత్ ర్యాపిడ్ రైళ్ల ట్రయల్ రన్ తొలిసారి విజయవంతంగా నిర్వహించారు. 82 కిలోమీటర్ల మార్గాన్ని రైలు గంటలోనే పూర్తి చేసింది. ట్రయల్ రన్ సమయంలో మీరట్ మెట్రో సైతం నమో భారత్ రైళ్లతోపాటు నడిచాయి. మీరట్‌లో శతాబ్దినగర్ నుంచి మోదీపురం వరకు రెండు నమో భారత్, మెట్రో రైళ్లతో ట్రయల్ రన్ కొనసాగుతున్నది. ట్రయల్ రన్ సమయంలో నమో భారత్ రైళ్లు మొత్తం 82 కిలోమీటర్ల దూరాన్ని 160 కిలోమీటర్ల వేగంతో నడిచాయి. సరాయ్ కాలే ఖాన్ నుంచి మోదీపురం మధ్యనున్న ప్రతి స్టేషన్‌లోనూ రైలు ఆగాయి. ఎన్‌సీఆర్‌టీసీ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం.. గంట కంటే తక్కువ సమయంలోనే సరాయ్ నుంచి మోదీపురం చేరుకుంది.ఈ విజయం ఢిల్లీ, ఘజియాబాద్, మీరట్‌లను కలిపే భారత తొలి నమో భారత్ కారిడారన్‌లో కీలమైన మైలురాయని నిపుణులు పేర్కొన్నారు. ప్రపంచంలోనే తొలి ఎల్ఈటీ బ్యాక్‌బోన్‌పై పనిచేసే ఈ అధునాత ఈటీసీఎస్ లెవెల్-3 హైబ్రిడ్ సిగ్నలింగ్ వ్యవస్థ, ప్రతి స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్లాట్‌ఫారం స్క్రీన్ డోర్స్ సైతం ట్రయల్ రన్ సమయంలో ఎలాంటి లోపాలు లేకుండా విజయవంతంగా పని చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ కారిడార్‌లోని 55 కిలోమీటర్ల మార్గంలో 11 స్టేషన్లతో ప్రయాణికులకు అందుబాటులో ఉండగా.. ఢిల్లీలోని సరాయ్ కాలే ఖాన్-న్యూ అశోక్ నగర్ మధ్య 4.5 కిలోమీటర్లు, మీరట్‌లోని మీరట్ సౌత్-మోదీపురం మధ్య సుమారు 23 కిలోమీటర్ల రూట్‌లో ట్రయల్ రన్‌తో పాటు తుదిదశ పనులు కొనసాగుతున్నాయి. దేశంలోనే తొలిసారిగా నమో భారత్ రైళ్ల కోసం ఉపయోగించే మౌలిక సదుపాయాలపైనే స్థానిక మెట్రో సేవలు అందిస్తుండడం విశేషం. మీరట్ సౌత్- మోదీపురం డిపో మధ్య మీరట్ మెట్రో ట్రయల్ రన్ కొనసాగుతున్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికలపై తీర్పు రిజర్వ్ చేసిన తెలంగాణ హైకోర్టు




**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇవాళ(సోమవారం) విచారణ జరిపింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వినిపించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే ఇంకా పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది.ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలనే నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటీషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన విషయం తెలిసిందే.

# యువత మత్తు పదార్థాలతో జీవితాలను చిత్తు చేసుకోవద్దు : సీఐ ప్రసాద్




**నందిగామ, జూన్ 23:** యువత మత్తు పదార్థాలతో జీవితాలను చిత్తు చేసుకోకూడదని నందిగామ సీఐ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవా రం సీఐ ప్రసాద్ సోమవారం విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ప్రస్తుతం చెడు వ్యసనాలకు అలవాటు పడి మత్తు ఇచ్చే గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి ఇతర పదార్థాలకు అలవాటుపడి తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారన్నారు. ఎట్టి పరిస్థితిలో మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిస్తే నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారుఎవరైనా ఇలాంటి మత్తు పదార్థాలు సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా సోషల్ మీడియాకు యువత అలవాటు పడి సమయాన్ని వృథా చేసుకోవడంతో పాటు సైబర్ నేరాలకు గురవుతున్నారని, ఇలాంటివి వాటికి యువత దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రవ ంలో ఎస్ఐ దేవరాజు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాద్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

www.news9-india.com

news9.india  News9India_  news9telugudaily

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బీఆర్ఎస్ నేత



**బచ్చన్నపేట జోన్ 23 :** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పసుల తిరుపతి( 42)(వెంకటేశ్వర్లు) అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేత కోడూరు శివకుమార్ వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారిని ఓదార్చి అంత్యక్రియల గాను ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. చిన్న వయసులోనే తిరుపతి చనిపోవడం బాధాకరం అన్నారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నా ు.కాగా, ఎవరికి ఎలాంటి ఆపద ఉన్న నేనున్నానంటూ ప్రతి కుటుంబాని ఆర్థిక సాయం అందిస్తున్న శివకుమార్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్య క్రమ ంలో నాగపురి బిక్షపతి, పిట్టల ఇస్తారి, తెలు శ్రీనివాస్, యాట రమేష్, కూరమ్ బాల య్య, కురాము వెంకటేశం, చిలక నర్సయ్య, సోప్పరి సిద్దులు ముదిరాజ్, సంఘం పాల్గొన్నారు.

# వ్యవసాయ భూములకు వెళ్లే బాట కబ్జా.. కలెక్టరేట్ ఎదుట రైతుల నిరసన



**ఖిలావరంగల్:** మూడు తరాలుగా ఉన్న బాటను కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి సాగు చేస్తుండడంతో తమ పొలాల వద్దకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన 37 మంది రైతులు వరంగల్ కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. వ్యవసాయ సాగుకు ఉపయోగించే ట్రాక్టర్లు, ఎడ్లు వెళ్లేందుకు దారి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వందేళ్లకు పైగా ఉన్న బాటను మూసివేయడం వల్ల సమయానికి పంటల సాగు చేయలేక పోత ున్నామన్నారు. ఇప్పటికి మూడుసార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోయారు. పూర్వం మాదిరిగానే తమ పంట పొలాలకు వెళ్లేందుకు రోడ్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ వినతి పత్రం అందజేశారు.అరి గోస పంచుకుంటున్నారుదొడ్ల కాడికి వ్యవసాయ భూములకు వెళ్లకుండా కొంతమంది బాటను ఆక్రమించి అరి గోస పంచుకుంటు న్నారు. బాట కావాలని తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తే ఆయన కూడా రోడ్డును ఆక్రమి ంచుకున్న వాళ్లతోటే కలిసి పోయిండు. కలెక్టర్‌కు మూడుసార్లు ఫిర్యాదు చేసిన సమస్యకు పరిష్కారం చూపెట్టలేదు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయాలి. %-% ఎల్లయ్య, రైతు, రాయపరి నక్షలో ఉన్న భూమిని దున్నుకున్నారుమూడు తంతేలనాటి బాట నక్షలో లేదు. నక్షలో ఉన్న భూ మిని కొంతమంది దున న్నకొని బాట లేకుండా చేసింద్రు. పనాది, కెనాల్ రోడ్డు, పాత నక్ష ప్రకా రం బాట లేకుండా ఆరుగురు వ్యక్తులు 37 మం ది రైతులను ఇబ్బంది పెడుతాండ్లు. ట్రాక్టర్లు, గొడ్లు వెళ్లకుండా చేయడంతో చాలా కష్టపడతానం. పెద్ద సార్లు స్పందించి మాకు బాట చూపెట్టాలి.

# ఇంట్లో వంట చేస్తుండగా పేలిన సిలిండర్



**నిజాంపేట్, జూన్ 23 :** రోజు దినచర్యలో భాగంగా ఇంట్లో వంట చేస్తున్న సమయంలో ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన జంబికుంటలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో వంట చేస్తున్న వ్యక్తి చేతులు, పెంకుటిల్లు మొగురాలు, కాలా యి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల పరిధిలోని జంబికుంట గామానికి చెందిన నిరుడి మోహన్ ఇంట్లో సిలిండర్ పేలింది.గత రెండు రోజుల నుండి గ్రామంలో భూలక్ష్మి అమ్మవారి జాతర ఉత్సవాలు జరుగుతుండగా ఊరిలో బంధువులతో సందడి నెలకొంది. ఇంట్లో బంధువులు ఉండటంతో సోమవారం ఉదయం అల్పాహారం కోరకు వంట చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా సిలిండర్ పేలడంతో వంట చేస్తున్న వ్యక్తి చేతులు కాలాయి. అంతలోనే మంటలు మండుతూ ఎగిసిపడటంతో ఇంటి మొగురాల్లు, సరం, ఇంటిలో విద్యుత్ దీపాల కోరకు ఏర్పాటు చేసుకున్న బోర్డులు వైరుతో సహా అన్ని కాలిపోయాయి.చుట్టు పక్కల వారు సంఘటనా స్థలానికి వచ్చి ఎంత ప్రయత్నం చేసినా మంటలు అదుపులోకి రాకపోవడంతో చాలాసేపు తిప్పలు పడాల్సి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి వారికి తగిన సహాయం అందించాలని గ్రామస్తులు,మాజి సర్పంచ్ రఘుపతి రెడ్డి కోరారు.

# కేసుల పరిష్కారంలో న్యాయవాదుల సహకారం అవసరం : జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన



**హుజూర్ నగర్, జూన్ 23 :** పెండింగ్ కేసుల పరిష్కారంలో న్యాయవాదుల సహకరించాలని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తి ఆయేషా సరీన అన్నారు. సోమవారం స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన స్వాగత సమావేశంలో ఆమె మాట్లాడారు. తనకు న్యాయమూర్తిగా హుజూర్ నగర్ రెండవ స్థానమన్నారు. తన పూర్వ న్యాయమూర్తులకు ఇచ్చిన సహకారాన్ని తనకు అందిస్తారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. తన నుంచి గాని తన సిబ్బంది నుంచి గాని ఏదైనా ఇబ్బంది కలిగితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో తన వంతు ప్రయత్నం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా తనకు పూర్తిగా సహకరిస్తున్నందుకు న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే సహకారాన్ని తన తోటి న్యాయమూర్తికి కూడా అందించాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సామల రామిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారంలో విధుల నిర్వహణలో న్యాయమూర్తులకు తమ న్యాయవాదులు పూర్తిగా సహకరిస్తారని న్యాయమూర్తులకు హామీ ఇచ్చారు. న్యాయవాదుల నుండి ఏదైనా సమస్యలు ఏర్ప డితే తన దృష్టికి తీసుకురావాలని ఆయన న్యాయమూర్తులను కోరారు.ఈ సందర్భంగా ఇరువురు న్యాయమూర్తులను బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగే శ్వరరావు, మహిళా న్యాయవాదులు రేణుకా దేవి, తెప్పని శ్రీలక్ష్మి, మంత్రిప్రగడ దీపిక, జుట్టుకొండ సంధ్య, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఏజీపీలు, అడిషనల్ పీపీలు తదితరులు పాల్గొన్నారు.

# భర్త నచ్చలేదని పెళ్లయిన నెలరోజులకే భార్య ఏం చేసిందంటే



సోనమ్ భర్త రాజారఘువంశీని హత్య చేసిన ఉదంతం మరువకముందే అలాంటి తరహాలోనే మరో ఘటన జరిగింది. ఛత్తీస్‌గఢ్‌లోని బలరాంపూర్ జిల్లాలో ఈ షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. . పెళ్లైన నెల రోజులకే నవవధువు భర్తకు చికెన్ బిర్యానీలో పురుగుల మందు కలిపి తినిపించి చంపేసింది. అబ్బా యి నచ్చలేదని చెప్పినా ఇంట్లో వాళ్లు బలవంతంగా వివాహం చేయడంతో.. ఆమె ఈ నేరానికి పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీ సులు చెప్పిన వివరాల ప్రకారం, పెళ్లయిన నాటి నుంచి మూడు సార్లు భర్తను చంపడానికి ప్రయత్నించి విఫలమైంది. చివరగా నాల్గవ ప్రయత్నంలో అనుకున్నట్టుగానే హత్య చేసింది.వివాహం అయిన 36 రోజులకే ఓ మహిళ తన భర్తకు విషం ఇచ్చి చంపింది. జార?ండ్‌లోని గర్వా జిల్లాలో ఈ దారుణ ఘటన వెలుగు చూసింది. పోలీసుల ప్రకారం, 22 ఏళ్ల బుధ్‌నాథ్ కు, ఛత్తీస్‌గఢ్‌లోని బిష్నూర్ గ్రామానికి చెందిన 19 ఏళ్ల సునీతా సింగ్ కు మే 11న వివాహం జరిగింది. పెళ్లి అనంతరం కొన్ని రోజులు అత్తమామల ఇంట్లో ఉన్న సునీత.. తర్వాత పుట్టింటికి వెళ్లింది. అత్తమామలు, భర్త నుంచి పదే పదే పిలుపులు వచ్చి నప్పటికీ ఆమె మెట్టినింటికి వెళ్లేందుకు ఇష్టపడలేదు. దీంతో జూన్ 5న ఈ వివాదంపై ఊళ్లో పంచాయతీ జరిగింది. అన ంతరం సునీత అయిష్టంగానే అత్తమామల ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. భర్తతో కలిసి జీవించడం ఆమెకు అస్సలు నచ్చలేదు. దీంతో భర్తను వదిలించుకోవాలని హత్యా ప్రయత్నాలు మొద లుపెట్టింది.అబ్బాయి నచ్చలేదని ఎంత మొత్తుకున్నా వినకుండా సునీతకు ఆమె కుటుంబం బలవంతంగా పెళ్లి చేసింది. వివాహం జరిగిన మూడు-నాలుగు రోజుల నుంచి ఆమె భర్తను చంపే దుకు కుట్ర పన్నినట్లు పోలీసుల విచారణలో తేలింది. భర్త కోసం చికెన్ బిర్యానీ వండి అందులో విషం కలిపినట్లు వెల్లడించాడు. భోజనం చేసి పడుకున్న బుధ్‌నాథ్ ఎంతసేపటికి మేల్కొకపోవడంతో అతడి తల్లికి అనుమానం వచ్చి చూడగా అప్పటికే చనిపోయాడు. దీంతో ఆమె రాంకా పోలీసులకు ఫిర్యాదు చేసి ంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా, పోలీసులు మృతుడి సునీతను అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీ సులు ఆమెను కఠినంగా విచారించడంతో అసలు నిజం ఒప్పుకుంది.

# నాణ్యతలేని ఎరువులను విక్రయిస్తే కేసులు నమోదు : ఏఓ లావణ్య




**జహీరాబాద్, జూన్ 23 :** జహీరాబాద్ పట్టణంలోని మండలం కేంద్ర ంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి లావ ణ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక దుకాణంలో విక్రయిస్తున్న ఎరువులను ఆమె పరిశీలించారు. అనంతరం వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు, క్రిమి సంహారక మం దులు విక్రయించాలని ఆదేశించాం రైతులకు రశీదు తప్పకుండా ఇవ్వాలన్నారు. నాణ్యతలేని ఎరువులను విక్రయిస్తే కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతీ దుకాణాలలో స్టాక్ బోర్డు పట్టిక, ప్రైస్ బోర్డు దుకాణం ఎదుట ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రతీ రశీదుపైన క్రిమి సంహారక మందులు తీసుకున్న రైతు సంతకం తీసుకోవాలన్నారు .దుకాణంలో విక్రయిస్తున్న ఎరువుల నాణ్యతను పరిశీలించేందుకు శాంపుల్ సేకరించి హైద రాబాద్ ల్యాబ్‌కు పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఆమెతోపాటు మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# వందేభారత్ రైలులో సీటు కోసం గొడవ ప్రయాణికుడిపై బీజేపీ ఎమ్మెల్యే వ్యక్తుల దాడి



**ఝూన్సీ :** ఢిల్లీ నుంచి భోపాల్ వెళ్తున్న వందేభారత్ రైలులో ఓ ప్రయాణికుడిని ఎమ్మెల్యేకు సంబంధించిన వ్యక్తులు చితకబాదారు. ఈ ఘటన కెమెరాలకు చిక్కింది. యూపీలోని ఝూన్సీకి చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజీవ్ సింగ్ తన భార్య, కుమారుడితో కలిసి వందేభారత్ రైలు ఎక్కారు. అయితే ఓ బోగీలో ఎమ్మెల్యే సింగ్‌కు సీటు ఓ చోట, తన ఫ్యామిలీ సభ్యులకు మరో చోటు సీటు దొరికింది. కుటుంబసభ్యులు కూర్చున్న చోట మరో ప్రయాణికుడు కూర్చుకున్నాడు. అయితే సీటు మారేందుకు అతను నిరాకరించాడు. దీంతో ఎమ్మెల్యే ఫ్యామిలీకి, ఆ వ్యక్తికి మధ్య గొడవ జరిగింది.అయితే ఝూన్సీ రైల్వే స్టేషన్ కు రైలు చేరుకున్న తర్వాత ఎమ్మెల్యేకు సంబంధించిన వ్యక్తులు వచ్చి ఆ ప్రయాణికుడిపై దాడికి పాల్పడ్డారు. ఆ ప్రయాణికుడిపై సుమారు డజన్ మంది ఏకపక్షంగా దాడి చేశారు. చెప్పులతోనూ అతనిపై విరుచుకుపడ్డారు. అతని శరీరం, దుస్తులు మొత్తం రక్తంతో నిండిపోయాయి. ఈ ఘటనపై ఝూన్సీ ఎస్పీ విపుల్ కుమార్ శ్రీవాత్సవ్ కేసు బుక్ చేసి విచారణ మొదలుపెట్టారు సీట్లు మార్పు విషయంలో గొడవ జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా సరైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే సింగ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎన్సీఆర్ కేసు బుక్ చేశారు. భార్య పిల్లలతో ప్రయాణిస్తున్న సమయంలో.. తోటి ప్రయాణ కుడు తన కుటుంబంతో దురుసుగా ప్రవర్తించినట్లు ఎమ్మెల్యే తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# క్యాన్సర్‌తో బాధపడుతున్న వృద్ధురాలు. చెత్తకుప్ప వద్ద పడేసిన మనవడు



**ముంబై:** క్యాన్సర్‌తో బాధపడుతున్న 60 ఏళ్ల వృద్ధురాలి పట్ల ఆమె కుటుంబం దారుణంగా ప్రవర్తించింది. మనవడు ఆమెను చెత్తకుప్ప వద్ద పడేశాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. శనివారం ఉదయం ఆరే కాలనీలో రోడ్డు పక్కన ఉన్న చెత్తకుప్ప దగ్గర 60 ఏళ్ల వృద్ధురాలు పడి ఉన్నది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్థానికంగా ఇది కలకలం రేపింది.కాగా, పోలీసులు అక్కడకు చేరుకున్నారు. వృద్ధురాలిని యశోద గైక్వాడ్‌గా గుర్తించారు. స్కిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న తనను మనవడు చెత్తకుప్ప వద్ద పడేసినట్లు పోలీసులకు ఆమె తెలిపింది. తన కుటుంబ సభ్యులు మలాడ్, కాండివాలిలో నివసిస్తున్నట్లు చెప్పింది. దీంతో పోలీసులు ఆమె ఫొటోను ఆయా పోలీస్ స్టేషన్లకు పంపారు.మరోవైపు చర్మ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆ వృద్ధురాలిని హాస్పిటల్‌లో చేర్చేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే ఆమె ఆరోగ్య పరిస్థితి చూసి అడ్మిట్ చేసుకునేందుకు పలు ఆసుపత్రులు నిరాకరించాయి. చివరకు శనివారం సాయంత్రం 5:30 గంటలకు ఆ వృద్ధురాలిని కూపర్ ఆసుపత్రిలో చేర్చారు. ఆమె కుటుంబ సభ్యుల కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆ వృద్ధురాలిని చెత్తకుప్ప వద్ద మనవడు ఎందుకు పడేశాడు అన్నదానిపై దర్యాప్తు చేస్తున్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి : కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం అర్బన్, జూన్ 23 :** అబద్ధపు, మోసపూరిత వాగ్దానాలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం టైం పాస్ రాజకీయాలతో ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లోని వార్డులు మొత్తం మురికి కుపంగా మారాయని, మురికి గుంటల వద్ద కనీసం బ్లీచింగ్ చల్లే నాథుడు కూడా లేరని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకాలం సీజన్ కావడంతో ముఖ్యంగా గ్రామాల్లో దోమలు, ఈగలతో ప్రజలు విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని, బ్లీచింగ్ చల్లే పరిస్థితి కూడా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే గ్రామాల్లో వీధి దీపాలు వెలిగే పరిస్థితి లేదని విమర్శించారు. అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకున్న గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్లను నియమించి తక్షణమే అక్కడ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మేనేజర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు, పల్లపు రాజు, పార్టీ సీనియర్ నాయకులు ఎండి.హుస్సేన్, రామిళ్ల మధ ుబాబు, ఖాజాభక్ష్, మాజీద్, మునీర్, షమ్మీ, మొయినుద్దీన్, పూర్ణచందర్, అజ్మీరా విజయ్, తుంగ కనకయ్య, ఆర్ శ్రీనివాస్, శ్రీదేవి, శైలజ, కోమల, సుందర్ పాసి, ఆశ, మాధవి, స్వర్ణ, లక్ష్మి, కమల, విజయ, జి. విజయ, సుహాని, మహేశ్వరి, రమణ, శ్రావణ్, నసీమా, మహబూబ్, షేక్ బాజీ, షేక్ బిబి, సత్యవతి, షేక్ కమరన్నిస, అశోక్, సూరి, మజీద్, కాజా, నగేశ్, నాగ రాజు, బాబు జానీ, షణ్ముఖ, సిద్ధు, బన్ను, అమన్, రాజ మల్లయ్య పాల్గొన్నారు.

## పాఠశాలకు బాంబు బెదిరింపు.. మెయిల్ పంపిన ఆగంతకుడు




**గుజరాత్** పాఠశాలలో బాంబు పెట్టామని, మధ్యాహ్నం 2 గంటలకు ఆ బాంబు పేలుతుందని ఓ ఆగం తకుడు పంపిన మెయిల్ కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన బాంబ్ స్క్వాడ్‌తో ఆ పాఠశాలకు చేరు కుని తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి బాంబు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. గుజరాత్ రాష్ట్రంలోని వడోదరలో ఈ ఘటన చోటుచేసుకుంది .వడోదరలోని సామా ఏరియాలోగల నవరచన పాఠశాలకు సోమవారం ఉదయం 6.50 గంటలకు బెదిరింపు మెయిల్ వచ్చింది. పాఠశాలలో బాంబు పెట్టామని, ఆ బాంబు మధ్యాహ్నం 2 గంటలకు పేలుతుందని ఆ మెయిల్‌లో ఉంది. దాంతో పాఠశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు తనిఖీ చేసి బాంబు లేదని తేల్చారు.కాగా ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వడోదర డీసీపీ పన్నా మోమయా తెలిపారు. బెదిరింపు ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది..? ఏ ఐపీ అడ్రస్ నుంచి ఆ ఈ మెయిల్ పంపారు..? అనే కోణంలో తమ దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి: కార్పొరేటర్ మెట్టు కుమార్



**పటాన్ చెరు, జూన్ 23:** ప్రజల సమస్యలు పరిష్కరించి వారికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం ఉదయం పటాన్‌చెరు డివిజన్‌లోని శాంతినగర్, శ్రీనగర్ కాలనీతో పాటు పలు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా బ్లాక్ ఆఫీస్ ఆవరణలో ఉన్న వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ప్రతీ రోజు వందలాది మంది వాకింగ్ చేసే వాకింగ్ ట్రాక్ పరిసర ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉండాలని, ట్రాక్‌కి ఇరువైపుల పెరిగిన పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, చెత్తాచెదారం లేకుండా చేయాలని జీహెచ్ఎంసీ సిబ్బందిని ఆదేశించారు.అదేవిధంగా చైతన్య నగర్ కాలనీ, గోకుల్ నగర్ కాలనీ, సీతారామపురం కాలనీలలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ వ్యవస్థ పనులను పరిశీలించారు. నాణ్యతా ట్రాక్‌కి ఇరువైపుల పెరిగిన పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు లోపాలు లేకుండా నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్, శ్రీ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అంజిరెడ్డి, కంజర్ల గ్రామ మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, చింతల్ బాయి సంజీవరెడ్డి, టైలర్ విజయ్, జనరల్ సెక్రెటరీ రవీంద్ర గిరి, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## నువ్వు విమానం నడిపేందుకు అనర్హుడివి.. వెళ్లి చెప్పులు కుట్టుకో'..

## పైలట్‌ను కులం పేరుతో దూషించిన అధికారులు



**ఇండిగో** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో పనిచేస్తున్న ఒక ట్రైనీ పైలట్‌ను కొందరు అధికారులు కులం పేరుతో దూషించి తీవ్రంగా అవమానించిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు ఇండిగో అధికారులపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేశారు. షెడ్యూల్ కులానికి చెందిన 35 ఏళ్ల ట్రైనీ పైలట్‌పై కొందరు అధికారులు దురుసుగా ప్రవర్తించారు. తపస్ డే, మనీశ్ సహానీ, రాహుల్ పాటిల్.. కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా అవమానించారు. 'నువ్వు విమానం నడిపేందుకు అనర్హుడివి.. వెళ్లి చెప్పులు కుట్టుకో' అంటూ తీవ్ర పదజాలంతో దూషించారు. దీంతో బాధితుడు బెంగళూరు పోలీసులను సంప్రదించారు. అక్కడి పోలీసులు ఈ ఘటనపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఈ కేసును ఇండిగో ప్రధాన కార్యాలయం ఉన్న గురుగ్రామ్‌కు బదిలీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అక్కడి పోలీసులు ముగ్గురు అధికారులపై ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టంలోని సంబంధిత సెక్షన్లతో పాటు, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద కేసులు నమోదు చేశారు.

## ఇరాన్‌లోని ఆరు వైమానిక క్షేత్రాలపై దాడి

## 15 విమానాలు ధ్వంసం: ఇజ్రాయిల్



**టెల్ అవివ్**: ఇజ్రాయిల్ రక్షణ దళాలు ఇవాళ కీలక ప్రకటన చేశాయి. ఇరాన్‌లో ఉన్న వైమానిక క్షేత్రాలను టార్గెట్ చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొన్నది. పశ్చిమ, తూర్పు, సెంట్రల్ ఇరాన్ ప్రాంతాల్లో ఉన్న సుమారు ఆరు విమానాశ్రయాలపై ఇజ్రాయిల్ మిలిటరీ అటాక్ చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొన్నది తన ఎక్స్ అకౌంట్‌లో ఐడీఎఫ్ ఈ విషయాన్ని చెప్పింది. రిమోట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లతో జరిగిన దాడిలో సుమారు 15 ఇరాన్ విమానాలు, హెలికాప్టర్లు ధ్వంసం అయినట్లు ఐడీఎఫ్ తెలిపింది. దాడుల వల్ల విమానాశ్రయ రన్‌వేలు, అండర్‌గ్రౌండ్ బంకర్లు, రీఫ్యుయలింగ్ విమానం, ఎఫ్-14, ఎఫ్-5, ఏహెచ్-1 విమానాలు ధ్వంసమైనట్లు ఐడీఎఫ్ తన ఎక్స్‌లో వెల్లడించింది. టార్గెట్ చేసిన విమానాశ్రయాల్లో మెహ్రాబాద్, మాషద్, డెజ్‌ఫుల్ ప్రదేశాలు ఉన్నాయి. ఈ విమానాశ్రయాల్లో టేకాఫ్ జరగకుండా ఉండే రీతిలో ఇజ్రాయిల్ మిలిటరీ అటాక్ కొనసాగించింది. ఇరాన్ ఆర్మీ స్థావరాలను ధ్వంసం చేసినట్లు చెప్పింది

## గాంధీభవన్ ముందు గొర్రెలతో యాదవుల నిరసన.. ఎందుకంటే..!



తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ ముందు యాదవ సామాజిక వర్గానికి చెందిన పలువురు నిరసన ప్రదర్శనకు దిగారు. తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా తమ గొర్రెలు, మేకలకు వైద్య సదుపాయం, బీమా సదు పాయం కల్పించాలని కోరారు. మొత్తం 30 గొర్రెలు, ఐదు మేకలతో యాదవ సామాజిక వర్గానికి చెందిన కొందరు గాంధీభవన్‌కు చేరుకున్నారు. తమ సామాజిక వర్గానికి మంత్రి పదవిగొర్రెలకు, మేకలకు వైద్య, బీమాసౌకర్యాలు కల్పించాలి అంటూ నినాదాలు చేశారు.

## అమెరికా నగరాల్లో ఇరాన్‌కు మద్దతుగా నిరసనలు




**ఇజ్రాయెల్-ఇరాన్** మధ్య భీకర పోరు కొనసాగుతోంది. ఇదే సమయంలో అగ్రరాజ్యం అమెరికా సైతం యుద్ధరంగంలోకి దిగింది. ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్ అణు స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులు చేసింది. . ఇరాన్ విషయంలో రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటామని చెప్పి రెండు రోజుల్లో దాడులకు తెగబడింది. ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలు లక్ష్యంగా బంకర్ బస్టర్ బాంబులతో అమెరికా విరుచుకుపడింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా తారాస్థాయికి చేరాయి. ఇక ఇరాన్‌పై అమెరికా దాడుల అనంతరం పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాలోని ప్రధాన నగరాల్లో ఇరాన్‌కు మద్దతుగా పెద్ద ఎత్తున ప్రజలు ఆందోళనకు దిగారు. ఇరాన్‌కు అనుకూలంగా ప్రదర్శన చేపట్టారు. 'ఇరాన్‌పై దాడులు ఆపండి', 'ఇరాన్‌పై యుఎస్-ఇజ్రాయెల్ యుద్ధం వద్దు' అనే నినాదాలతో పెద్ద ఎత్తున ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ మేరకు యుద్ధ వ్యతిరేక నినాదాలుచేశారు. అమెరికాలోని న్యూయార్క్, బోస్టన్, చికాగో, వాషింగ్టన్ డీసీ వంటి నగరాల్లో వందలాది మంది నిరసనకారులు యుద్ధానికి వ్యతిరేకంగా ఆందోళనల్లో పాల్గొన్నారు. వాషింగ్టన్ డీసీలోని వైట్‌హౌస్ వెలుపల, న్యూయార్క్‌లోని ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్‌లో ప్రదర్శనకారులు గుమిగూడారు. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు మద్దతివ్వడం మానుకోవాలని, ఇరాన్‌తో సంఘర్షణలో జోక్యం చేసుకోవద్దని డిమాండ్ చేశారు.

## ఇరాన్ కు అణ్వాయుధాలు సరఫరా చేసేందుకు చాలా దేశాలు సిద్ధంగా ఉన్నాయి : రష్యా మాజీ అధ్యక్షుడు



**రష్యా** అందరూ ఊహించినట్టుగానే ఇజ్రాయెలకు మద్దతుగా అమెరికా యుద్ధరంగంలోకి దిగింది. ఇరాన్ విషయంలో రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటామని చెప్పి రెండు రోజుల్లో దాడులకు తెగబడింది. ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలు లక్ష్యంగా బంకర్ బస్టర్ బాంబులతో అమెరికా విరుచుకుపడింది. ఇరాన్‌పై అమెరికా దాడిని పలు దేశాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రష్యా మాజీ అధ్యక్షుడు, రష్యా భద్రతా మండలి డిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్ (కీలక వ్యాఖ్యలు చేశారు .ఇరాన్‌పై దాడితో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యప్రాచ్యంలో కొత్త యుద్ధానికి తెరలేపారని ఆరోపించారు. శాంతి స్థాపకుడిగా వచ్చిన ట్రంప్.. అమెరికా కోసం కొత్త యుద్ధాన్ని ప్రారంభించారని వ్యాఖ్యానించారు. అంతేకాదు ఈ యుద్ధంలో అమెరికా ఎలాంటి గణనీయమైన సైనిక లక్ష్యాలను సాధించలేదని పేర్కొన్నారు. మధ్యప్రాచ్యంలో కొత్త యుద్ధానికి తెరలేపారని ఆరోపించారు. శాంతి స్థాపకుడిగా వచ్చిన 'ఇరాన్ అణుకేంద్రాలపై జరిపిన దాడులతో అమెరికా పెద్దగా సాధించిందేమీ లేదు. అణుకేంద్రాలకు పెద్దగా నష్టం వాటిల్లలేదు. ఈ దాడుల ద్వారా మధ్యప్రాచ్యంలో మరో కొత్త యుద్ధానికి అమెరికా తెరలేపింది' అని మండిపడ్డారు.

## విద్యా, వైద్య రంగంలోని అవినీతిపై ఉక్కు పాదం మోపాలి : పుల్లూరి కుమారస్వామి




**హనుమకొండ :** విద్యా, వైద్యంలో జరుగుతున్న అవినీతిపై ఉక్కు పాదం మోపాలని అవినీతి దళారి నిర్మూలన సంస్థ వ్యవస్థాపకుడు పుల్లూరి కుమారస్వామి డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. విద్య, వైద్యం రంగాలు నేడు కార్పొరేట్ రంగానికి చెందిన వ్యక్తులకు కాసుల వర్షం కురిపిస్తుంది. అధికారుల అలసత్వం, అవినీతి కారణంగా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ రెండు రంగాలు సామాన్య ప్రజలకు అందకుండా అందని ద్రాక్షల కార్పొరేట్ శక్తులకు బంగారు గుడ్లు పెట్టే బాతుల వ్యాపారమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం మానవతా విలువలను పక్కన పెడుతూ రోగుల పరిస్థితి ఎరగాచుపెడుతూ అవసరం లేని చికిత్సలు, స్కాన్లు ఖరీదైన మందులు ఐసియుల పేర్లు చెబుతూ కోట్ల రూపాయల దోచుకుంటున్నారని విమర్శించారు. కొన్ని ప్రైవేట్ దవాఖానల్లో అర్హతలలేని డాక్టర్స్ పనిచేయటం బాధాకరం అన్నారు. విద్యారంగానికి వస్తే ప్రైవేట్ స్కూల్స్ కాలేజీల్లో హంగులు ఆర్భాటాలు చేస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఆర్థికంగా నష్టపరుస్తూ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయకుండా ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో సరైన వారినే ఎన్నుకోవాలన్నారు. అలాగే అవినీతి నిర్మూల కోసం ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకువస్తూ ప్రతి జిల్లాలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్వరంగల్ జిల్లా ఉమ్మడి అధ్యక్షులు సుద్దాల అనిల్ కుమార్, వరంగల్ జిల్లా కన్వీనర్ గాదగోని శ్రీనివాస్, జీకే రవి, కే బాబురావు , అంబాల ఆనందం, కే.ప్రశాంతు పాల్గొన్నారు.

## ప్రతివర్గం పక్షాన పోరాటం.. అణగారిన వర్గాల సమస్యలపై ఎమ్మార్పీఎస్ భవిష్యత్తు పోరాటాలు : మంద కుమార్ మాదిగ



**రాయపోల్, జూన్ 23 :** సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె భూమి పూజ, గ్రామ కమిటీ నిర్మాణ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ మంద కుమార్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పీడిత వర్గాలను ఏకం చేద్దాం, అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు నడుద్దామన్నారు. జులై 7న మాదిగల ఆత్మగౌరవ ప్రతీకైన ఎమ్మార్పీఎస్ జెండా ప్రతి గ్రామంలో ఎగరాలని పిలుపునిచ్చారు. విద్యా, ఉద్యోగాల్లో వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలన్నారు. 78 యేండ్ల స్వతంత్ర భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని, ఈ ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా మాదిగల వరకే పరిమితం కాకుండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ మాదిగల కోసమే ఏర్పాటు చేసిన, మాదిగల వరకే పరిమితం కాలేదని ఈ సమాజంలో పీడింపబడుతున్న ప్రతివర్గం పక్షాన నిలబడి తన పోరాటాలను నిర్వహించిందని, పాలకులు విస్మరించిన, ప్రతిపక్షాలు, పార్టీలు పట్టించుకోని సమస్యలను ప్రజల పక్షాన ఎజెండాగా చేసుకుని పాలకుల మెడలు వంచి అనేక సంక్షేమ పథకాలను ఫలితాల రూపంలో సమాజానికి అందించిందని అన్నారు. ప్రతి వర్గం పక్షాన నిలబడి..ఆరోగ్య శ్రీ అయిన, వికలాంగుల పెన్షన్లైనా, వృద్ధులు వితంతువుల పెన్షన్లైనా, ఆకలి కేకల పోరాటంతో రేషన్ కోటా బియ్యం పెంపయినా, ఫాస్ట్ ట్రాక్ కోర్టులైన ఇలా ప్రతి వర్గం పక్షాన నిలబడి సమాజం పట్ల తన బాధ్యతను నిర్వర్తించిందని గుర్తు చేశారు. పీడిత వర్గాలను ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాన్ని ఎమ్మార్పీఎస్ నిర్మిస్తుందని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందకపోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని.. జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేని పోరాటం సాగిందని, ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని, దాని ద్వారా మాదిగలకు 9% రిజర్వేషన్లు దక్కాయన్నారు. ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలని, అందుకోసం వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి కోరారు. ఈ దేశంలో 100% సక్సెస్ రేట్ ఉన్న ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగేనని, వారి సారథ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి ముక్కపల్లి రాజు మాదిగ , దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ మైస రాములు మాదిగ,మండల అధ్యక్షుడు అయ్యగల్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం, నర్సింలు అధికార ప్రతినిధి తుడుం ప్రశాంత్ సలహాదారుడు స్వామి, కోశాధికారి కొనింటి రాజు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎల్లయ్య, తుడుం ప్రకాష్, రాయపోల్ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు తిప్పారం శ్రీకాంత్ ఉపాధ్యక్షుడు తుడుం వినోద్ ఉషి గారి మధుసూదన్ ప్రధాన కార్యదర్శి దయ్యాల నరేష్ కార్యదర్శి సహాయ కార్యదర్శి ఉషనగల లక్ష్మణ్, మాసంపల్లి కనకయ్య, కోశాధికారి జోగు పరిసరం ఇంద్రకరణ్ సలహాదారుడు మాసనపల్లి కుమార్, సభ్యుడు తుడుం వాల్మీకి మాసనపల్లి యాదగిరి మల్లేశం భూమి జోసెఫ్ మాసంపల్లి రాజు బోడ ఎల్లం దయ్యాల స్వామి శ్రీకాంత్ శేఖర్ ప్రభాకర్ మల్లయ్య నవీన్ నరేష్ మదనపల్లి ప్రభాకర్ శివప్రసాద్ చరణ్ తేజ్ జాంబవంతుడు యాదగిరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో పడకేసిన పారిశుధ్యం : మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్




**ఇల్లెందు జూన్ 23 :** కాంగ్రెస్ పాలనలో పారిశుధ్యం పడకేసిందని, ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిండిగల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు పిలుపుమేరకు ఇల్లెందు నియోజక వర్గం పరిధిలో అన్ని పంచాయతీ కార్యాలయాల ముందు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ధర్నా నిర్వహించి వినతిపత్రాలు అందజేశారు. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముందుగా జగదాంబ సెంటర్ దిండిగాల కార్యాలయం నుండి మోటార్ సైకిల్ ర్యాలీ ప్రారంభించి పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, గోవిందు సెంటర్ మీదుగా పార్టీ శ్రేణులు మున్సిపల్ కార్యాలయం చేరుకున్నారు. మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో హరిప్రియ నాయక్, దిండిగల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. గత 18 నెలలుగా కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన అభివృద్ధి పనులను మళ్లీ ప్రారంభిస్తూ ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక ఇల్లెందు నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఒక్క పని కూడా ప్రారంభించలేదన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక శ్రద్ధతో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా, ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా శానిటేషన్ కార్యక్రమాలతో, సైడ్ డ్రైనేజీల్లో నీరు నిల్వకుండా చెత్తాచెదారం తొలగించే కార్యక్రమం నిర్వహించింది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముందస్తు కార్యక్రమాలు ఏమి జరపకుండానే గతంలో నిర్వహించిన పనులు అన్నిటిని బంద్ పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలన్నారు .అర్హులైన అం దరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ అంకు శావల్లికి మున్సిపాలిటీ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, సుదర్శన్ రంగనాథ్, లాల్ సింగ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, వార్డు కౌన్సిలర్, 2వ వార్డు కటకం పద్మావతి, శ్యామల మాధవి 5 వార్డు, తోట లలిత శారద ఆరో వార్డు, జెకె శ్రీను 11వ వార్డు, సంద బిందు 14వ వార్డు, చీమల సుజాత 17వ వార్డు, యలమందల వీణ వాసు ఐదో వార్డు, వాంకుడు తార24 వ వార్డు,కడగంచిపద్మ 13వ వార్డు, ఇతర పాల్గొన్నారు.

## తొలి ఎలక్ట్రిక్ విమానం వచ్చేసింది .. ఇక అతి తక్కువ ఖర్చుతో గగనయానం




**కాలిఫోర్నియా** విమానయాన రంగ చరిత్రలోనే సరికొత్త అధ్యాయానికి తెర లేచింది. ప్రపంచంలోనే మొట్టమొదటి ఎలక్ట్రిక్ విమానం గాల్లోకి ఎగిరింది. ఇందులో భాగంగానే ప్రయోగాత్మకంగా నలుగురు ప్రయాణికులతో టేకాఫ్ అయిన ఈ విమానం సురక్షితంగా గమ్యస్థానంలో ల్యాండ్ అయింది. ఈ ఎలక్ట్రిక్ విమానం పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. చాలా తక్కువ ధరకే ప్రయాణికులకు సేవలు అందించనుంది. ఇందులో మరో విశేషం ఏంటంటే కొంత దూరాన్ని ప్రయాణించేందుకు హెలికాప్టర్‌కు అయ్యే ఇంధనం ఖర్చు కంటే తక్కువలోనే ఈ ఎలక్ట్రిక్ విమానం ప్రయాణించింది. విమానంలో ప్రయాణించాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఆ టికెట్ ధరలు చూస్తేనే కళ్లు గిర్రున తిరిగిపోతాయి. విమానం విమానం ఎక్కాలనే కోరికతో చాలా మంది ఎదురుచూస్తూ ఉంటారు. అప్పుడప్పుడూ ఎయిర్‌లైన్ సంస్థలు ఆఫర్లు ప్రకటించి.. తక్కువ ధరకే విమాన టికెట్ అందిస్తే.. కొందరు కొనుగోలు చేసి.. విమానం ఎక్కి ఆకాశంలో విహరిస్తూ ఉంటారు. కానీ చాలా మంది మాత్రం తాము కూడా విమాన ప్రయాణం చేయాలనే వేచి చూస్తారు. ఇక విమాన టికెట్ల ధరలు అంత ఎక్కువగా ఉండటానికి కారణం.. దాని ఇంధనం, మెయింటెనెన్స్‌కు భారీగా ఖర్చు కావడమే. ఇక ప్రస్తుతం వాహనాల రంగంలో ఎలక్ట్రిక్ వాహనాల హవా నడుస్తోంది. స్కూటీ, బైక్ దగ్గరి నుంచి.. ట్రక్కులు, బస్సులు, రైళ్ల వరకు అన్ని వాహనాలు రోజురోజుకూ ఎలక్ట్రిక్ వెహికల్స్‌గా మారుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రపంచంలోనే తొలి ఎలక్ట్రిక్ విమానం అందుబాటులోకి వచ్చి.. ఎయిర్‌లైన్ చరిత్రలోనే సరికొత్త ట్రెండ్‌కు తెరలేపింది. బీటా టెక్నాలజీస్ సంస్థకు చెందిన అలియా సీఎక్స్ 300 అనే ఎలక్ట్రిక్ విమానం.. నలుగురు ప్రయాణికులతో కలిసి విజయవంతంగా తన తొలి విమానయానాన్ని పూర్తి చేసింది. ఈ నెల మొదట్లో ఈ అలియా సీఎక్స్ 300 విమానం అమెరికాలోని ఈస్ట్ హాంపటన్ నుంచి జాన్ ఎఫ్ కెన్నెడీ ఎయిర్‌పోర్టుకు ప్రయాణికులతో ప్రయాణించింది. ఈ విమానం కేవలం 30 నిమిషాల్లో 70 నాటికల్ మైళ్లు అంటే సుమారు 130 కిలోమీటర్లు దూరాన్ని కవర్ చేసిందని అమెరికాకు చెందిన ఫోక్స్ న్యూస్ వెల్లడించింది. తక్కువ ఖర్చు, ఎక్కువ సౌకర్యంఅయితే ఈ అలియా సీఎక్స్ 300 విమానం ఎగరడానికి అయిన ఖర్చు కేవలం 8 డాలర్లు అంటే రూ.694 మాత్రమే. అయితే అంతే దూరం ప్రయాణించడానికి ఒక హెలికాప్టర్‌కు ఇంధనం ఖర్చే 160 డాలర్లు అంటే సుమారు రూ.13,885 అవుతుందని అంచనా. పైగా ఈ ఎలక్ట్రిక్ విమానంలో పెద్దగా శబ్దం చేసే ఇంజిన్లు, ప్రొపెల్లర్లు లేకపోవడంతో.. నలుగురు ప్రయాణికులు ప్రయాణం పొడవునా స్పష్టంగా మాట్లాడుకోగలిగారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇది పూర్తిగా 100 శాతం ఎలక్ట్రిక్ విమానమని.. ప్రయాణికులతో కలిసి ఈస్ట్ హాంపటన్ నుంచి జాన్ ఎఫ్ కెన్నడీకి ప్రయాణించిందని.. బీటా టెక్నాలజీస్ ఫౌండర్, సీఈఓ కైల్ క్లార్క్ వెల్లడించారు. న్యూయార్క్ పోర్ట్ అథారిటీకి, న్యూయార్క్ ప్రాంతానికి ఇది ఒక రకంగా తొలిసారి అని తెలిపారు. 35 నిమిషాల్లో 130 కిలోమీటర్లు ప్రయాణించినట్లు చెప్పారు. ఇక ఈ విమానాన్ని ఛార్జ్ చేసి.. ప్రయాణం పూర్తి చేయడానికి సుమారు రూ.694 మాత్రమే ఇంధన ఖర్చు అయిందని పేర్కొన్నారు. ఇక పైలట్, విమానానికి మాత్రమే ప్రయాణికులు డబ్బు చెల్లించాల్సి ఉంటుందని.. కానీ ఇది ప్రాథమికంగా చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్న విమాన ప్రయాణమని కైల్ క్లార్క్ స్పష్టం చేశారు.

## అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం : ఎంపీ మల్లురవి

**వెల్దండ జూన్ 23 :** అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్, వెల్దండ గ్రామాల్లో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ఎంపీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు వస్తాయని ఎవరూ అధైర్యపడవద్దని తెలిపారు. రాష్ట్రంలో పేదలందరికి సొంతింటి కలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.



# చమురు కష్టాలు తప్పవా

పశ్చిమాసియా పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడి తరవాత ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు అమెరికా తోడు కావడంతో ఆజ్యం పోసినట్లు అయ్యింది. దీంతో ఇరాన్ చూస్తూ ఊరుకుంటుందని అనుకోవడానికి లేదు. తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకునే ప్రయత్నంలో అది ఎంతకైనా తెగించవచ్చు. ఈ క్రమంలో చమురు రవాణా, ధరలపై ఆందోళన కలుగుతోంది. ఇరాన్‌పై అమెరికా దాడులు, హార్ముజ్ జలసంధి మూసివేత హెచ్చరికలు ఆసియా మార్కెట్‌లపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. సోమవారం ముడి చమురు ధరలు 2 శాతానికి పైగా పెరిగి ఐదు నెలల గరిష్ఠాన్ని తాకాయి. ఇరాన్ ప్రతీకార చర్యలపై ఆందోళనలు పతాకస్థాయికి చేరడంతో మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయిల్ తన దాడులను కొనసాగిస్తూనే ఉంది. అలాగే ఇరాన్ హెచ్చరికలతో అమెరికాలోని పలు నగరాల్లో అప్రమత్త హెచ్చరికలు చేశారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. ఈ యుద్ధం సంగతి ఎలా ఉన్నా, ఇది ఇలాగే కొనసాగితే మాత్రం చమురు దిగుమతులతో భారత్ కుదేలవుతుందన్న ఆందోళన నెలకొంది. హార్ముజ్ జలసంధి మూసేస్తారన్న ఆందోళనల నడుమ ముడి చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్‌లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. అసలు హార్ముజ్ జలసంధి మూసేస్తారా.. ఆ పరిస్థితి తలెత్తితే భారత్‌పై ప్రభావమెంత అనే చర్చలు మొదలయ్యాయి. ఇంధన రంగ నిపుణులు, పరిశీలకులు చెప్పిన దాని ప్రకారం, భారత్ ప్రస్తుతం మధ్య ప్రాచ్యం నుంచే కాకుండా రష్యా, యూఎస్, బ్రెజిల్ నుంచి కూడా చమురును దిగుమతి చేసుకుంటోంది. అనుకోని అవాంతరాలు తలెత్తిన సందర్భాల్లో ఈ దేశాల దిగుమతులతో




చమురు లోటును భర్తీ చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంది. ప్రస్తుతం ప్రపంచంలో చమురు దిగుమతి, వినియోగంలో భారత్ మూడోస్థానంలో ఉంది. భారత ఇంధన అవసరాల్లో 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో 40 శాతం మధ్య ప్రాచ్య దేశాల నుంచే అందుతోంది. ఇదంతా హార్ముజ్ జలసంధి మీదుగా భారత్‌కు చేరుతోంది. దిగుమతి చేసుకునే 5.1 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్ స్వదేశీ రిఫనరీల్లో పెట్రోల్, డీజిల్‌గా శుద్ధి చేసి ప్రజలకు పంపిణీ చేస్తోంది. ఇక మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మొదలైన నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను పెంచింది. సౌదీ, ఇరాక్ నుంచి వస్తున్న దిగుమతులతో సమానంగా రష్యా నుంచి ముడి చమురు తెచ్చుకుంటోంది. ప్రస్తుతం రోజుకు 2.1 నుంచి 2.2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు భారత్‌కు వస్తోంది. మొత్తం చమురు దిగుమతుల్లో ఇది 35 శాతం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలుకాక మునుపు భారత్ మధ్య ప్రాచ్య దేశాల నుంచే చమురును ఎక్కువగా దిగుమతి చేసుకునేది. ఆ తరువాత దిగుమతుల్లో రష్యా వాటా పెరిగింది. అమెరికా ఆంక్షలు, ఐరోపాలో రష్యా ముడి చమురుకు డిమాండ్ తగ్గడం భారత్‌కు కలసి వచ్చింది. మార్కెట్‌లో తక్కువ ధరకే లభిస్తున్న రష్యా ముడి చమురు దిగుమతులను భారత్ క్రమంగా పెంచుకుంది. ఒకప్పుడు 1 శాతానికి కంటే తక్కువగా ఉన్న రష్యా చమురు దిగుమతులు ప్రస్తుతం దాదాపు 40 శాతానికి చేరుకున్నాయని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. అమెరికా చమురు దిగుమతులను కూడా భారత్ పెంచుతోంది. నెల వ్యవధిలోనే అమెరికా దిగుమతులు రోజుకు 2.80 లక్షల బ్యారెళ్ల నుంచి 4.93 లక్షల బ్యారెళ్లకు చేరుకున్నాయి. భారత్ సహజ వాయువును ఖతర్ నుంచి అధికంగా దిగుమతి చేసుకుంటోంది. అయితే, ఇవి హార్ముజ్ మీదుగా కాకుండా మరో మార్గంలో భారత్‌కు చేరుతున్నాయి. సహజవాయువును భారత్‌కు సరఫరా చేసే ఆస్ట్రేయా, రష్యా, యూఎస్ కూడా హార్ముజ్ మార్గాన్ని వినియోగించవు. ఇంధన కొరతను తీర్చుకునేందుకు భారత్ తన వద్ద ఉన్న వ్యూహాత్మక చమురు నిల్వలను వాడుకునే అవకాశం కూడా ఉంది. పది రోజుల దిగుమతులతో సమానమైన ఇంధన నిల్వలు ప్రస్తుతం దేశంలో ఉన్నాయి. పరిస్థితి నుంచి గట్టెక్కేందుకు అమెరికా, బ్రెజిల్ వంటి దేశాల నుంచి దిగుమతులు పెంచుకునే అవకాశం కూడా ఉందని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. హార్ముజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడంతో ముడి ఇంధన ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. సోమవారం ధరల్లో ఏకంగా 2.8 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ట్రేడింగ్‌లో యూఎస్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ (ముడి చమురు) ధర 2.8 శాతం మేర పెరిగి 75.98 డాలర్లు చేరుకుంది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.12 డాలర్లు చేరింది. యుద్ధ భయాలు కరెన్సీ మార్కెట్‌లనూ తీవ్ర ఒడిదుడుకులకు లోను చేశాయి. జపాన్ యెన్‌తో పోలిస్తే అమెరికా డాలర్ మారకం విలువ 0.25 శాతం పెరిగింది. ఇక యూరో మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 0.33 శాతం మేర తగ్గింది. కమోడిటీ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 0.1 శాతం తగ్గి 3363 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ అనిశ్చితిని అమెరికా మార్కెట్లు కొంత తట్టుకున్నట్టే కనిపించాయి. ఎస్ అండ్ పీ ఫ్యుచర్స్ 0.5 శాతం మేర తగ్గగా నాస్‌డాక్ 0.6 మేర నష్టాల్లో ఉంది. ఇక టోక్యో నిక్కీ ఇండెక్స్ 0.6 శాతం మేర, సియోల్ 1.4 శాతం మేర నష్టాల్లో ఉన్నాయి. సిడ్నీ సూచీ కూడా 0.7 నష్టాల్లో పడిపోయింది. ఐరోపాలో యూరోస్టాక్స్ 50 ఫ్యూచర్స్ కూడా 0.7 శాతం నష్టాల్లో ఉన్నాయి. ఎఫ్‌టీఎస్ఈ 0.5 శాతం మేర, డాక్స్ ఫ్యూచర్స్ 0.7 శాతం మేర నష్టాన్ని చవిచూసాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురు ధరలు ఇప్పటివరకూ 76 శాతం మేర పెరిగాయని జేపీ మోర్గన్ ఎనలిస్టులు చెబుతున్నారు. అయితే, హార్ముజ్ జలసంధి మూసివేత జరిగితే బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 100 డాలర్లకు ఎగబాకినా ఆశ్చర్యపోనక్కర్లేదని కొందరు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

---

# ఇరాన్‌పై దాడులకు అమెరికాలో నిరసనలు




- ప్రజలు రోడ్లమీదకు వచ్చి ఆందోళనలు
- ఇరాన్ హెచ్చరికలలో పలు నగరాల్లో అప్రమత్తం

**వాషింగ్టన్,జూన్ 23:** ఇజ్రాయెల్‌కు మద్దతుగా.. ఇరాన్‌లోని కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించడం పట్ల ఆ దేశ ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో సోమవారం యూఎస్‌లోని బోస్టన్, వాషింగ్టన్, న్యూయార్క్ తదితర నగరాల్లో ప్రజలు రహదారులపైకి స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ఆ క్రమంలో ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు ఇవ్వవద్దని.. ఇరాన్‌ను వదిలి పెట్టాలంటూ వారు ప్లకార్డులు చేత పట్టి బిగ్గరగా నినాదాలు చేశారు.రాన్‌తో ఉన్న వివాదాన్ని సైతం నిరోధించాలని ఈ సందర్భంగా అమెరికాను వారు కోరారు. అలాగే ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడం మానేయాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సూచించారు. అదే విధంగా ఇరాన్‌తో యూదు దేశం వివాదంలో ఇకపై అమెరికాకు ఎటువంటి ప్రమేయం ఉండకూడదని వారు స్పష్టం చేశారు. అందు కోసం ప్రదర్శనకారులు బ్యానర్లు పట్టుకుని యుద్ధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆదివారం ఇరాన్‌లోని మూడు కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌ను వదిలేయాలంటూ అమెరికాకు ఆ దేశ ప్రజలు సూచించారు. బోస్టన్, చికాగోలోని పలు కీలక ప్రదేశాలతో పాటు వాషింగ్టన్ డీసీలోని అధ్యక్ష భవనం వైట్ హౌస్, న్యూయార్క్‌లోని టైమ్ స్క్వేర్ ఎదుట ప్రజలు ఈ ఆందోళనలు చేపట్టారు. మరోవైపు ప్రజలు ఆందోళనలకు దిగడంతో పలు నగరాల్లో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో సంస్కృతిక, మతపరమైన, దౌత్య కార్యాలయల వద్ద భారీగా భద్రతా బలగాలను మోహరించారు. ఒకోవైపు అమెరికా వైమానిక దాడులపై ఇక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ ఇర్వానీ స్పందారు. ఆ క్రమంలో అమెరికాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దని చెప్పినా.. తమ మాటను అమెరికా పెడ చెవిన పెట్టిందని పేర్కొన్నారు. అమెరికాపై ఎప్పుడు.. ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది సైన్యం చూసుకుంటుం దని ఇర్వానీ స్పష్టం చేశారు. అంతకు ముందు ఇరానీ సుప్రీం కమాండర్ ఖమేనీ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్‌పై నిప్పులు చెరిగారు. కానీ ఇరాన్‌లోని అణు స్థావరాలపై వైమానిక దాడులు చేసిన అమెరికాను ఒక్క మాట అనకపోవడం గమనార్హం. ఇరాన్‌లో కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ఇరాన్ స్పందించింది. ఈ దాడులతో దౌత్య సంబంధాలను అమెరికా నాశనం చేస్తుందంటూ ఐక్యరాజ్యసమి తిలోని ఇరాన్ రాయబారి అమీర్ సయ్యద్ ఇర్వానీ మండిపడ్డారు. అయితే అమెరికా వ్యవహారాన్ని ఎప్పుడు ఏం చేయాలనేది తమ దేశ సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన చర్యలు చేపడుతుందని వివరించారు. ఆదివారం ఇరాన్‌లోని ముఖ్య అణు స్థావరాలు.. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహా న్‌పై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితిలోని భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా అంతర్జాతీయంగా శాంతి, భద్రత లకు పొంచి ఉన్న ముప్పు అనే అంశంపై చర్చించింది. ఈ సంద ర్భంగా ఇరాన్ రాయబారి అమిర్ సయ్యద్ ఇర్వానీ మాట్లాడుతూ.. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దంటూ అమెరికాను పదే పదే తాము సూచించినట్లు వివరించారు.జూన్ 13, జూన్ 21వ తేదీల్లో ఇరాన్‌పై ఇజ్రాయెల్, యూఎస్ నిర్వహించిన దాడులను ఈ సందర్భంగా ఇర్వానీ ఖండించారు. ఈ రెండు దేశాలు అంతర్జాతీయ చట్టాలను అతిక్రమించాయని మండిపడ్డారు. యూఎస్, బ్రిటన్, ఫ్రాన్స్‌తోపాటు యూరోపియన్ యూనియన్‌లు రాజకీయ, చట్టవిరుద్ధంగా ప్రేరేపించిన చర్యల ఫలితంగా అవి జరిగాయని పేర్కొన్నారు. దౌత్య మార్గాలను ఇజ్రాయెల్ నాశనం చేస్తుందని విమర్శించారు. దౌత్యాన్ని నాశనం చేయాలని ఆ దేశం కంకణం కట్టుకుందంటూ ఇజ్రాయెల్‌పై ఇర్వానీ నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న వైఖరిపై ఇర్వానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌత్య సంబంధాలును అమెరికా నాశనం చేయాలని నిర్ణయించుకుందని గత వారం పలు యూరోపియన్ సభ్య దేశాలతో ఇరాన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జరిపిన చర్చల్లో స్పష్టమైందని తెలిపారు.

# ఆటిజంపై జన్యువుల ప్రభావం

ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది మెదడు అభివృద్ధిలో తేడాల వల్ల కలిగే ఒక రుగ్మత. దీనిని సాధారణంగా మందబుద్ధి అని అంటారు. ఈ రుగ్మత ఉన్న వ్యక్తులు తోటివారితో కలసిమెలసి ఉండకుండా ఒంటరిగా ఉంటుంటారు. తల్లి కడుపులో బిడ్డ ఉన్నప్పటి దశలోనే ఈ ఆటిజం లక్షణాలు సంక్రమిస్తుంటాయి. శిశువు మెదడులో నాడీ కణాల ఉత్పత్తి, వీటి మధ్య సమాచార ప్రసారంలో లోపాలు ఆటిజంకు కారణమవుతున్నాయి. ఆటిజం బారిన పడినవారు సామాజిక సంబంధాలు, ప్రవర్తన, కమ్యూనికేషన్‌లో సమస్యలను ఎదుర్కొంటుంటారు. సామాజిక సూచనలను అర్థం చేసుకోలేరు. ఒకే పనిని పదేపదే చేయడం, కొన్ని వస్తువుల పైనే ఎక్కువ ఆసక్తి చూపడం, కదలికల్లో ఇబ్బంది ఇవన్నీ ఆటిజం లక్షణాలు. శబ్దాలు, వెలుతురు, తాకిడికి భరించలేని సున్నితత్వం. మాట్లాడడం, నడవడం లేదా ఇతర ముఖ్యమైన నైపుణ్యాలు నేర్చుకోవడంలో ఆలస్యం చేస్తుంటారు. ఇటీవల పరిశోధనలో జన్యుపరమైన అంశాలు, పర్యావరణ అంశాలు సంయుక్తంగా ఆటిజంపై ప్రభావం చూపిస్తుంటాయని వెల్లడైంది. ఈ లక్షణాలకు మూలకారణమైన జన్యువులు ఏమిటో తెలుసుకోడానికి పరిశోధనలు చేపట్టగా వాయు కాలుష్యం వంటి పర్యావరణ అంశాలు, తల్లి ఆరోగ్యం ఇవన్నీ జన్యువులతో అనుసంధానమవుతాయని తేలింది. ఆటిస్టిక్ లక్షణాలున్న వారికి, ఆ లక్షణాలు లేనివారికి మెదడు అభివృద్ధిలో తేడాలు కనిపిస్తున్నట్టు పరిశోధకులు తెలుసుకున్నారు. కొన్ని అధ్యయనాలు ఆటిజం బాధితుల్లో మెదడు విపరీతంగా పెరగడం, కార్టికల్ వ్యత్యాసాలను కనుగొన్నాయి. కార్టికల్ వ్యత్యాసాలు అంటే పట్టకట్టు వ్యత్యాసాలు లేదా వల్కల వ్యత్యాసాలు అని చెప్పవచ్చు. ఇది మెదడు బయటిపొర (కార్టెక్స్)లోని నిర్మాణంలో లేదా మందంలో ఉండే తేడాలను సూచిస్తుంది. ఈ వ్యత్యాసాలు, ప్రవర్తన, అభిజ్ఞ సామర్థ్యాలలో తేడాలకు దారితీస్తుంది. కొత్త జన్యువులు, జన్యువుల్లో భేదాలు, అరుదైన ఉత్పరివర్తనాలు, సాధారణ మార్పులు ఆటిజం లక్షణాలతో అనుసంధానమవుతాయని పరిశోధకులు గుర్తించారు. అలాగే నిర్దిష్టమైన ప్రొటీన్లు ఆటిజంతో కలిసి మెదడులోని ఇతర మాలిక్యూల్స్‌తో అనుసంధానమవుతాయని తెలుసుకున్నారు. ఉదాహరణకు జన్యుమార్పు వల్ల సంక్రమించే మైయోటోనిక్ డిస్ట్రోఫీ (డిఎం1)కూడా మెదడు అభివృద్ధిపై ప్రభావం చూపించి ఆటిజం వంటి లక్షణాలకు దారితీస్తుంది. మయోటోనిక్ డిస్ట్రోఫీ అంటే వారసత్వంగా వచ్చే రుగ్మత. ఇది కండరాల క్షీణత, బలహీనతకు కారణమవుతుంది. దీనినే కండరాల క్షీణత వ్యాధి అని అంటారు. ఆటిజంపై వాయు కాలుష్యం వంటి పర్యావరణ ప్రభావాలపై, గర్భస్రావ సమయంలో తల్లి ఆరోగ్యం ప్రభావంపై కూడా పరిశోధనలు జరిగాయి. దీనివల్ల ఆటిజం రిస్కు ఎక్కువవుతుందని తేలింది. గర్భిణిపై అత్యధిక స్థాయిల వాయు కాలుష్యం ప్రభావం చూపిస్తుందని తేలింది. ముఖ్యంగా మూడో నెల గర్భిణిపై వాయుకాలుష్య ప్రభావం తీవ్రంగా ఉంటే పుట్టిన బిడ్డకు ఆ తరువాత ఆటిజం లక్షణాలు బయటపడతాయని పరిశోధకులు చెబుతున్నారు. ఆటిజం ఉన్న వ్యక్తుల్లో మెదడు అభివృద్ధిలో కార్టికల్ దళసరి, విపరీతంగా పెరగడం, మెదడు నెట్‌వర్క్‌లో తేడాలు కనిపించాయి. ఆటిజం లేని వారితో పోలిస్తే ఆటిజం ఉన్న బాలికల్లో మూడేళ్ల వయసులో మెదడులోని కార్టెక్స్ చాలా దళసరిగా ఉండడం కనిపించింది. ఆటిజం ఉన్న మహిళల్లో వారి బాల్యంలోనే కార్టికల్ సన్నబడడం వేగంగా ఉంటోందని పరిశోధకులు గుర్తించారు. శస్త్ర చికిత్సల అవసరం లేకుండా మెదడును చైతన్యపర్చడం, ప్రెజర్ చాంబర్ థెరపీ అంటే హైపర్‌బారిక్ ఆక్సిజన్ థెరపీ (శుద్ధియైన ఆక్సిజన్‌ను ఒత్తిడిగదిలో పీలుస్తుండడంతో రక్తంలో ఆక్సిజన్ శాతాన్ని పెంపొందించడం) వంటి నూతన చికిత్సలను, ఆవిష్కరణ పద్ధతులను పరిశోధకులు ఇప్పుడు ముందుకు తెస్తున్నారు. బిడ్డ దశలోనే ఆటిజం లక్షణాలను కనుగొనడానికి ఎం చాట్ ఆర్/ఎఫ్ వంటి సమర్థవంతమైన స్క్రీనింగ్ పరికరాలను అధ్యయనంలో ప్రవేశపెట్టారు. ఆటిజం పెరగడానికి జన్యువులు, పర్యావరణ అంశాల మధ్య సమస్యలతో కూడిన పరస్పర చర్యలు ముడిపడి ఉన్నాయని పరిశోధన వెల్లడించింది. ఆటిజం పూర్తిగా నయమయ్యేది కాకపోయినా, తగిన సమయంలో చికిత్స అందిస్తే ఆటిజం పిల్లలు మామూలుగా ఎదిగే అవకాశం కలుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు.ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 42 మంది పిల్లల్లో ఒకరికి ఆటిజం సంక్రమిస్తోందని సర్వేలు చెబుతుండగా మన దేశంలో ప్రతి 68 మంది పిల్లల్లో ఒకరు దీని బారినపడుతున్నారని ఇండియన్ జర్నల్ ఆఫ్ పీడియాట్రిక్స్ పత్రికలో అధ్యయనం వెలువడింది. ఆటిజం ఎందుకు వస్తుందో ఏయే అంశాలు దోహదం చేస్తున్నాయో ప్రపంచ వ్యాప్తంగా అధ్యయనాలు సాగుతున్నాయి. పుట్టిన తర్వాత రెండేళ్ల వయసులో పాత నాడీ కణాలకు బదులుగా కొత్త కణాలు వచ్చి చేరేటప్పుడు క్రమపద్ధతి లేకపోవడం కూడా కారణం కావచ్చునని భావిస్తున్నారు. అయితే ఆటిజంలో జన్యు, పర్యావరణ అంశాల ప్రభావమే ఎక్కువ అని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. 700 కంటే ఎక్కువ జన్యువులు ఆటిజంతో సంబంధం కలిగి ఉన్నాయి. క్రోమోజోమల్ మైక్రోఅరే, తర్వాతి తరం సీక్వెన్సింగ్ వంటి జన్యు పరీక్షలను ఉపయోగించి జన్యుపరమైన కారణాలను నిర్ధారించవచ్చు.ఇది ప్రారంభ చికిత్సలోనే వ్యాధి భవిష్యత్‌ను అంచనా వేయడంలో సాయపడుతుంది. ఆటిజం జన్యుపరమైన కారణాలను నిర్ధారించడానికి ప్రస్తుతం ఎన్నో పరీక్షలు అందుబా టులో ఉన్నాయి. అబ్బాయిలకి ఫ్రెగైల్ అండ్ టెస్టింగ్ సిఫార్సు చేస్తుంటారు. కొంతమంది అమ్మాయిల్లో ఎంఇసిపి2 జన్యువుల్లో మార్పులను ఆ జన్యు పరీక్ష గుర్తించ గలుగుతుంది. ఆటిజంకు కారణమయ్యే జన్యువులను తొలగించడం, నకిలీలను గుర్తించడం వంటి చర్యలను క్రొమోజోమల్ మైక్రోఅరే పరీక్షలు చేపడతాయి. పసిపిల్లల్లో ఆటిజంను ముందుగా గుర్తించడానికి ఎంచాట్, త్రివేండ్రం ఆటిజం బిహేవియరల్ చెక్‌లిస్ట్ (టిఎబిసి), సోషల్



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**మొత్తం 261 దరజాస్తుల రాక**



**వేములవాడ:**ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారుల ను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 261 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 106, హౌసింగ్ శాఖకు 53, డీఆర్డీఓకు 34,జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి 14, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 12, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి,జిల్లా విద్యాధికారికి ఐదు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారికి నాలుగు, సెస్ కార్యాలయం, మున్సిపల్ కమిషనర్ వేములవాడకు మూడు చొప్పున,ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఎస్పీ కార్యాలయం,ఎస్సీ కార్పొరేషన్, అటవీశాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, ఎంపీడీఓ గంభీరావుపేట, జీఎం ఇండస్ట్రీస్, జిల్లా వైద్యాధికారి, వేములవాడ రాజన్న ఆలయ ఈఓకు రెండు చొప్పున, ఎంపీడీఓ ముస్తాబాద్ కు ఒక దరఖాస్తు వచ్చింది.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ సెస్ నూతన ఏడీఈగా అనిల్ కుమార్..

**వేములవాడ:**వేములవాడ సబ్ డివిజన్ సెస్ నూతన ఏడీఈ గా చిలుముల అనిల్ కుమార్ సోమవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డి.శ్రీధర్ తంగళ్ళపల్లి సబ్ డివిజన్ కు బదిలీపై వెళ్లగా, జగిత్యాల నుంచి అనిల్ కుమార్ ఇక్కడికి వచ్చారు.

# ప్రజల నుంచి సమస్యలు వింటున్న పరిపాలన అధికారి కే వసుంధర



**ఆదోని :** సోమవారం సబ్ కలెక్టర్ వారి కార్యాలయం సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న కార్యాలయ పు పరిపాలన అధికారి కె. వసుంధర
ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ ఉల్లా,డిఎల్డిఓ బాలకృష్ణారెడ్డి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, ఆర్టీసీ డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ డిఎంహెచ్వో సత్యవతి, ఆదోని డివిజన్ వ్యవసాయశాఖ అధికారులు బాల వర్ధి రాజు, ఖాద్రి, ఆర్టీవో పరిపాలన అధికారి రమాదేవి, ఉప తహాశీల్దారు బాబు, పౌర సరఫరాల శాఖ ఉప తహాశీల్దారు రుద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ భృతి సాధనకై ఉద్యమిద్దాం ఏఐవైఎఫ్



**ఆస్పరి :**
కర్నూలు జిల్లా ఆస్పరి మండలం లో ఆస్పరి పట్టణం లో జరిగిన కార్య క్రమం లో కూటమి ప్రభు త్వం ఏడాది పాలనలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయల ని ఈరోజు అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆస్పరి పట్టణం లో ఏఐవైఎఫ్ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోండి ఏపీ ముత్యాలు డిమాండ్



**అనంతపురం : 23:**రామగిరి మండలం లో ఉన్న ప్రేవేట్ పాఠశాలలు లో అధిక ఫీజు లు విషయం పైన శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు ఇచ్చిన దళిత సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ పి ముత్యాలు రామగిరి మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలో పెద్ద పెద్ద సిటీ ల్లో కూడా లేనంత ఫీజులు వసూలు చేస్తూ ప్రజలను పిడిస్తున్నారు ఆ ఫీజులు తగ్గించా లి మరియు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ను ఫీజులు పట్టికను నోటీస్ బోర్డులో పెట్టాలి అని కోరుతూ ... ప్రతి పాఠశాల లోనూ కూడా ఎస్సీ ఎస్టీ బీసి లలో నిరుపేదలకు 25 శాతం ఫ్రీ అడ్మిషన్ ల యొక్క పిల్లలు తల్లిదండ్రులు వారి ఏ గ్రామం వారు వారి ఫోన్ నెంబర్ తో సహా ఇవ్వాలని కలెక్టర్ ను కోరడం జరిగింది అర్జి ఇచ్చిన వారిలో ముత్యాలు తో పాటు కే .బి.రామాంజనేయులు ఉన్నారు

# అల్లూరిలో ఉదయాన్నే వర్షం



**అల్లూరి జిల్లా :**
అల్లూరి జిల్లాలో సోమవారం ఉదయం భారీ వర్షం కురిసింది. రాజు మంగి, కొయ్యూరు, అడ్డతీగల తదితర మండలాల్లో పడిన వర్షానికి అన్నీ బురదమయం అయ్యాయి. దీంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో వాతావరణం చల్లబడింది. పర్యాటకు లు వర్షంలో పకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. వ్యవసాయ పనులు చేసుకునేందుకు ఈ వర్షం అనుకూలంగా ఉంటుందని రైతులు తెలిపారు.

# ఇరాన్‌పై యూఎస్ దాడులతో 3వ ప్రపంచ యుద్ధంగా మారనుందా !

ఇరాన్ చేస్తున్న అణ్వాయుధాల తయారీ ప్రయత్నాలను వ్యతిరేకించిన ఇజ్రాయిల్ తీసుకున్న తీవ్ర నిర్ణయంతో ఇరాన్ న్యూక్లియర్ ప్రదేశాలను లేదా ఫెసిలిటీలను నేరుగా "ఆపరేషన్ రైజింగ్ లయన్" కోడ్‌తో బాంబులతో పేల్చి మరో యుద్ధానికి తెర లేపారు ఇజ్రాయిలీ అగ్రనేత నేతన్యాహు. ఇప్పటికే ఉక్రెయిన్ –రష్యా, ఇజ్రాయిల్ – పాలస్తీనా యుద్ధాలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్న వేళ నేడు ఇజ్రాయిల్ – ఇరాన్ సంక్షోభం ముదిరినా వేళ అమెరికా 21 జూన్ 2025న ఇరాన్‌లోని మూడు అణ్వాయుధ తయారీ కేంద్రాలను బాంబులతో పేల్చడంతో ఈ సంక్షోభం మరో ప్రమాదకర మలుపు తిరగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. నేడు ఇజ్రాయిల్ పక్షాన అమెరికా చేసిన తీవ్ర దాడులతో చైనా, రష్యా ఇరాన్ పక్షాన చేరితే మరో 3వ ప్రపంచ యుద్ధానికి తెర లేస్తుందేమో అని పౌర సమాజం భయపడుతున్నది. ఇప్పటికే గత 10 రోజులుగా జరుగుతున్న ఇజ్రాయిల్ – ఇరాన్ యుద్ధంలో ఇరాన్‌కు చెందిన 865 మంది చనిపోగా, 3,500ల వరకు గాయపడడం, టెహరాన్ నగరంలో కోట్ల డాలర్ల ఆస్తులు నష్టం కావడం జరిగింది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ చేసిన ప్రతి దాడుల్లో రాజధాని టెల్ ఎ వీవ్‌తో పాటు ఇతర పౌర ఆవాసాలు నేలమట్టం కావడం, వంద వరకు ప్రాణా లు పోవడం, 500 వరకు గాయపడడంతో పాటు ప్రధాన రక్షణ కేంద్రాలే లక్ష్యంగా మారడం జరిగింది. ఇరాన్ సుప్రీమ్ లీడర్ అయొతుల్లా అలీ ఖోమినీని చంపడానికి కూడా వెనకాడబోమని ఇజ్రాయిల్ తెలుపడం ఈ యుద్ధ తీవ్రతను సూచిస్తున్నది.

**ఇరాన్‌పై అమెరికా బాంబు దాడులు - చైనా, రష్యా ప్రతిస్పందనలు:**

21 జూన్‌న అకస్మికంగా, అనూహ్యంగా అమెరికన్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఆక్షేపణీయ నిర్ణయంతో ఇరాన్‌లోని మూడు అణ్వాయుధ ప్రదేశాలు ఫర్డో,నటాంజ్,ఇస్ఫాహన్ కేంద్రా లను క్షణాల్లో నేలమట్టం చేయడంతో ఈ సంక్షోభం ముదిరి మరో భీకర యుద్ధంగా మారుతూ పాకానపడుతున్నట్లు తోస్తున్న ది. ఇజ్రాయిల్ పక్షాన చేరి అమెరికా విజయవంతంగా చేసిన ఈ మూడు దాడులకు ప్రతిస్పందనగా చైనా, రష్యాలు ఇరాన్ పక్షాన చేరితే రానున్న రోజుల్లో 3వ ప్రపంచ యుద్ధ వాతావరణం నెల కొనవచ్చని అంచనా వేయడం జరుగుతున్నదినేడు అమెరికా చేసిన బాంబు దాడులకు స్పందించిన చైనా ఈ చర్య మరో "ప్రమాదకర మలుపు తిరగవచ్చు (జేంజరస్ టర్నింగ్ పా యింట్)" అని తెలుపడం గమనార్హం.రెండు దేశాల మధ్య నెల కొన్న సంక్షోభంలో మూడవ దేశంగా అమెరికా దూరడంతో పాటు మిలటరీ చర్యలకు ఉపక్రమించడం సరైన నిర్ణయం కాద ని, ఇది మరో యుద్ధానికి ఆజ్యం పోసినట్లు కనిపిస్తున్నదని చైనా విమర్శించడం చూస్తున్నాం. రష్యన్ అధ్యక్షులు పుతున్ మాట్లాడు తూ ఇజ్రాయిల్‌లో రష్యన్ భాష మాట్లాడే ప్రజలు 2 మిలియన్లకు పైగానే ఉన్నారని అంటూనే అనాదిగా రష్యా అరబ్, ఇస్లామిక్ దేశాలతో రష్యా మంచి సంబంధాలను కలిగి ఉందని తెలిపారు. నేడు యుద్ధ విరమణకు మార్గాలను వెతకాలని, కాల్పుల విరమ ణ చేసి చర్చలతో సమస్య పరిష్కారానికి కృషి చేయాలంటూ పరో క్షంగా అమెరికన్ ట్రంప్‌కు సలహా చురుకు ఇవ్వడం జరిగింది. ఇరాన్‌పై అమెరికా చేసిన బాంబు దాడులు నేటి సంక్షోభ మంట లకు ఆజ్యం పోస్తున్నాయి.నేడు తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ ప్రతి చర్యలు ఎలా ఉండనున్నాయో అంచనాకు దొరకడం లేదు. అమె రికా దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా తగు సమాధానం ఇస్తుం దని ఇరాన్ విదేశాంగా మంత్రి స్పందించడా కొన మెరుపు. నేడు అన్ని విధాలుగా దెబ్బతిన్న ఇరాన్ తిరిగి ప్రతి చర్యలకు పూనుకోవడం ప్రశ్నార్థకంగానే తోస్తున్నది. నేడు ట్రంప్ తీసుకుం టున్న వివాదాస్పద నిర్ణయాలతో అమెరికా అంతర్గత సంక్షోభ నిరసన మంటలు కొనసాగడం, ప్రపంచ దేశాలు సుంకాల భారంతో వ్యతిరేకించడం జరుగుతోంది. ఇరాన్‌లోని బషేహర్ అణు కేంద్రంపై ఇజ్రాయిల్ దాడి జరిగితే నాటి "చెర్నోబిల్ తరహా మారణహోమం" జరగవచ్చని కూడా హెచ్చరిస్తున్నారు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# మహోన్నత దేశభక్తుడు శ్యామ ప్రసాద్ ముఖర్జి

**బిజెపి నాయకులు**
**కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు)**

దేశ సమైక్యత సమగ్రత కోసం పోరాటం చేసిన మహోన్నత దేశ భక్తుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జి అని బీజేపీనాయకులు అన్నారు.బలిదాన్ దివస్ సందర్భంగా బీజేపీ రంపచోడవరం నియోజకవర్గం కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ కన్వీనర్ ఈక బుల్లి కొండలు దొర మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6 న జన్మించి, 1953 జూన్ 23 న మరణించారు. ఆయన భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు మరియు హిందూ




జాతీయవాదానికి చెందిన ప్రముఖ వ్యక్తి. భారత ప్రభుత్వంలో పరిశ్రమలు మరియు సరఫరా మంత్రిగా కూడా పనిచేశారు.

బిజెపి నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రత కోసం ఏక్ దేశ్ మే దోవిధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహి చలింగే అని నినదించారని, సమున్నత సమైక్య భారత్ కోసం పోరాటం చేసిన మహోన్నత దేశ భక్తుడని కొనియాడారు. ప్రతీ భారతీయుడు బీజేపీ నాయకులు, కార్యకర్తలు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి,గిరిజన మోర్చా కార్యదర్శి కుంజం వెంకటేశ్వరులు, తుర్రం బాబురావు, కేఎల్ఎన్ గురు ప్రసాద్, మారేడుమిల్లి బిజెపి అధ్యక్షులు రేవుల రామకృష్ణారెడ్డి, సారపు వీర ప్రతాప్ దొర, కారు లక్ష్మి, కారం చిన్నబ్బాయి దొర, కారం బాపనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ

**తన జీవితాన్ని సిద్ధాంతానికే అంకితం చేసిన మహనీయుడు**
**ఒకే దేశం-ఒకే జెండా-ఒకే రాజ్యాంగం కోసం తుదిదాక పోరాడిన నేత**
**370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా కోసం పరితపించిన నేత శ్యామా ప్రసాద్ ముఖర్జీ**
**ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత నరేంద్ర మోదీ**





భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని పరితపించడమే కాకుండా 370 ఆర్టికల్ రద్దు కోసం బలిదానమయ్యారని తెలిపారు.తన జీవిత సర్వస్వం సిద్ధాంతానికే అంకితం చేయడమే కాకుండా ఆ సిద్ధాంతం కోసం అధికార పదవులను కూడా తృణప్రాయంగా త్యజించిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని స్మరించుకున్నారు. ఈరోజు శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి. ఈ సందర్భంగా బండి సంజయ్ కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు తన మాతృమూర్తితో కలిసి మొక్కను నాటారు. అనంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకుని మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన సారాంశం....దేశం కోసం యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని జన సంఘ్ కార్యకర్తలను పిలుపునివ్వడమే కాకుండా కార్యకర్తలకు తుపాకీలిచ్చి పాకిస్తాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడు. పార్టీ, వ్యక్తులు, రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ. దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనే. ఒక్క మాటలో చెప్పాలంటే...తన జీవితాన్ని సిద్ధాంతానికి అంకితం చేయడమే కాకుండా అదే సిద్ధాంతం కోసం పదవులను సైతం తృణప్రాయంగా వదిలేసిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ స్వతంత్ర ఫలాలు అట్టడుగు స్థాయి వరకు తీసుకెళ్లాలని పార్లమెంట్ లో పోరాడితే.. .డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం శ్యామాప్రసాద్ కు మద్దతు తెలిపారంటే ఆయన గొప్పతనం, కమిట్ మెంట్ ను అర్ధం చేసుకోవచ్చు. ఆనాడు పార్లమెంట్ లో నెహ్రూ మాట్లాడుతూ 'నీ పార్టీ ఎంత? నువ్వెంత? నీ పార్టీని మొత్తాన్ని అణిచివేస్తా'నని చెబితే.... అందుకు ప్రతిగా "నా పార్టీని అణిచివేయడం సంగతి తరువాత చూద్దాం. అణిచివేస్తాననే మీ ఆలోచననే అణిచివేస్తా"నంటూ ధీటుగా బదులిచ్చిన నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ. భారతదేశ రక్షణ కోసం అణ్వస్త్రాలు ఉండాలని ఆకాంక్షించిన దూరదృష్టి కలిగిన నాయకుడు.
ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం స్వదేశీయులు కాశ్మీర్ వెళ్లాలంటే పర్మిట్ కార్డు తప్పనిసరి అని విధానం తీసుకొస్తే నా దేశం వెళ్లడానికి పర్మిట్ కార్డు ఎందుకని ప్రశ్నిస్తూ 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ నహీ ఛలేగా...నహీ ఛలేగా' అంటూ 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన మహ నీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ. ఆనాడు పర్మిట్ అవసరం లేదని పేర్కొంటూ కశ్మీర్ బయలుదేరిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి కనీస సౌకర్యాలు లేని జైల్లో నిర్బంధానికి గురి చేసింది. ఆనాడు అటువైపుగా వెళుతున్న నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ముఖర్జీని పరామర్శించాలని సోయి లేకుండా వెళ్లిపోయారు.ఆ నిర్బంధంలోనే అనుమానాస్పద స్థితిలో ముఖర్జీ మరణిస్తే కనీసం విచారణ జరపని అమానవీయ ప్రభుత్వం కాంగ్రెస్ ది. ఆయన చనిపోయాక కాశ్మీర్ కు వెళ్లడాని కి వీసా తప్పనిసరి అనే విధానాన్ని నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసింది. ఇది బీజేపీ సాధించిన తొలి విజయం.370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చిన మహానేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ. భారతదేశం ఆర్థిక స్వావలంబన సాధించాలని నిరంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ తపిస్తే... మేక్ ఇన్ ఇండియాతో ఆయన కలలను సాకారం చేసి సిద్ధాంతాల అమలుకు పరిపూర్ణంగా కట్టుబడి పనిచేస్తున్న గొప్ప నాయకుడు మోదీ.మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రదేశాల తో పోటీ పడుతోంది. దేశ ప్రజలంతా మోదీ సర్కార్ కు అండగా నిలిచి భారత్‌ను విశ్వగురు స్థానంలో నిలపాలనే లక్ష్యంలో భాగ స్వాములు కావాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ డిప్యూ టీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, మాజీ కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, కొలగాని శ్రీనివాస్ సహా పలువురు నాయకులు హాజరయ్యారు.

# విద్యార్థి బస్సు పునః ప్రారంభించాలి ఏఐవైఎఫ్

**పత్తికొండ :** కైరుప్పల,పుప్పాలదొడ్డి, బిల్లేకళ్ళు,జూటూరు,చిన్నహుల్తీ మీదుగా పత్తికొండ కి విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డిపో ఇన్చార్జి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి రమంజిని,ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి నజీర్ మాట్లాడుతూ కైరుప్పల పుప్పాలదొడ్డి బిల్లేకల్లు జూటూరు చిన్నహుల్తి మీదుగా పత్తికొండకు విద్యార్థి బస్సు గత సంవత్సరంలో ఉండేది. ఈ సంవత్సరం పాఠశాలలు కాలేజీలు ప్రారంభమై 10 రోజులు పూర్తయిన ఇంకా



విద్యార్థులకు విద్యార్థి బస్సు కల్పించ లేదు.రోజు విద్యార్థులు సర్వీస్ బస్సులో ప్రజలతో పాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వెంటనే ఆ గ్రామాల మీదుగా బస్సును ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. లేనిపక్షంలో విద్యార్థులను మరియు తల్లిదండ్రులను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి మోహన్,ఎం ఈరన్న, లక్ష్మన్న ఎం.కె లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు

**కర్నూలు జిల్లా :** కర్నూలు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు నగరంలో నాట్-పబ్లిక్ హెల్త్ కార్మికుల సమ్మె నేపథ్యంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా, ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. ఆదివారం ఆయన అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా విభాగంతో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న నాన్ పబ్లిక్ హెల్త్ కార్మికులు, వేతనాల పెంపు విషయమై సమ్మెలోకి వెళ్లారని, అయినప్పటికీ నగరంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రోజువారీ కాలకృత్యాల్లో నీరు నిత్యవసరమని దృష్టి ఉంచుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా కొంతమంది తాత్కాలిక కార్మికులతో నీటి సరఫరా మెరుగ్గా సరఫరా చేస్తున్నా మన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే స్థానిక ట్యాబ్ ఇంస్పెక్టర్, సంబంధిత సచివాలయంలో అమినిటీస్ కార్యదర్శి సంప్రదిం చాలని కోరారు. మొదట్లో కొంత ఇబ్బంది కలిగినప్పటికీ ఇప్పుడు వాటిని దాదాపు అధిగమించామని పేర్కొన్నారు



# రాజవొమ్మంగి : వ్యవసాయ పనులకు అనుకూలంగా వర్షం



**అల్లూరి జిల్లా :** రాజవొమ్మంగి మండలం పరిసరాల్లో సోమవారం తెల్లవారుజాము నుంచి వర్షం కురుస్తుంది. తొలకరి వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం తీపి కవరు తెచ్చింది. వర్షాలు పడితే రైతులు ఖరీఫ్ వర్షాలు పనులు మొదలు పెడతామని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. జూన్ 23వ తేదీ దాటిపోతున్న ఇంకా వరినారు వేయలేదు, కాగా నేల నేలను దున్ని, నారు కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఈ వర్షం మేలు చేస్తుందని రైతులు.అంటున్నారు

# రంపచోడవరం : మారుమూల గ్రామాల సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యత



**అల్లూరు జిల్లా :** మారుగోల గ్రామాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతీ స్తున్నట్లు స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ లో నిర్వహించారు. ఈ డివిజన్లోని వివిధ ప్రాంతాల నుంచి 52 మంది పలు సమస్యలపై దరఖాస్తు లు అందజేశారు.ఆయా దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కారానికి శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 88వ సోమవారం అన్న ప్రసాదం





**అనంతపురం :** పుట్లూరు మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 88వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది.ఈ కార్యక్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగుతున్నదని వీర బ్రహ్మేంద్ర స్వామి గుడి కమిటీ పెద్దలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం పుట్లూరు మండల. ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి అన్నదాన కార్యక్రమం ప్రతి సోమవారం జరుగుతుందని వివిధ గ్రామాల నుంచి వచ్చు రైతులు భక్తులు పల్లె ప్రజలు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటున్నారని తమ వంతు బాధ్యతగా స్వామి వారికి సహాయతం చేస్తున్నారని ఈ సందర్భంగా పెద్దలు తెలిపారు ఈ కార్యక్రమం లో దాతలు ఆర్. ఓబులేసు ఎం వి సుబ్బయ్య కేశంరెడ్డి రామచంద్ర రెడ్డి మొద్దుగాల్ల గంగాధర్ మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుంద శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమంలో భాగం కావడం చాలా సంతోషంగా ఉందని శ్రీనివాసులు రెడ్డి తెలిపారు

# దేవాలయ భూములు సాగు చేస్తున్న కవులు రైతులకు సి సి ఆర్ సి ఇచ్చి అన్నదాత సుఖీభవ పంట నష్టపరిహారం ఇవ్వాలి



**అనంతపురం :** వజ్రకరూరు మండలం ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కడమలకుంట గ్రామ దేవాదాయ భూములకు ప్రభుత్వం ఖాతా నంబర్ కేటాయించి సాగు చేస్తున్న కౌలు రైతులకు ఈక్రాప్ బుకింగ్ చేసి పంట నష్టపరిహారము అన్నదాత సుఖీభవ ఇవ్వాలని కోరుతూ తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది తాసిల్దార్ సానుకూలంగా స్పందించారు అలాగే పామిడి మండలం గజరాంపల్లె గ్రామంలో ఉన్న దేవాలయ భూములు సాగు చేసుకుంటున్న కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు ఇచ్చి అన్నదాత సుఖీభవ పంట నష్టపరిహారం ఇవ్వాలని తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది

# ముగేత్తంపల్లి రోడ్డును పరిశీలించిన ఎంపీడీవో మమతా దేవి





**అనంతపురం :** నార్పల మండల పరిధిలోని మూగేత్తం పల్లి రోడ్డును మంగళవారం ఎంపీడీవో మమతా దేవి పరిశీలించారు కంకర తేలిన ముగేతంపల్లిరోడ్డు ఇబ్బంది పడుతున్న వాహనదారు లు అన్న ప్రజాశక్తి వార్తా కథనానికి స్పందించిన ఎంపీడీవో మమతా దేవి పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ ఇంజనీరింగ్ అసిస్టెంట్ మధు తో కలిసి కంకర తేలిన రోడ్డుతోపాటు మూగేత్తంపల్లి నుండి గూగుడు వరకు ఉన్నటువంటి తారు రోడ్డును కూడా పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా హెచ్.ఎల్.సి కెనాల్ నుండి మూగేతంపల్లి వరకు రోడ్డుపై ఉన్న కంకర ను తీపించి కుల్లాయి స్వామి ఉత్సవాలకు వచ్చే భక్తులకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేస్తామని అదేవిధంగా మూగేతంపల్లి నుండి గూగుడు వరకు ఉన్నటువంటి రోడ్డు ఎంపీ నిధుల కింద 40 లక్షల రూపాయలతో ప్యాచ్ వర్క్ లకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఎంపీడీవో మమతా దేవి పిఆర్ ఇంజనీర్ రమణయ్య తెలిపారు.

# తిరుపతి జిల్లా వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో యువత పోరు

**తిరుపతి:**నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి వాగ్దానం ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటన ఏడాది పూర్తయినా హామీలు అమలు చేయని కూటమి ప్రభుత్వం ఇప్పటికే నిరుద్యోగ భృతి రూపంలో రూ.7,200 కోట్ల బకాయి 2025-26 బడ్జెట్లోనూ నిరుద్యోగ భృతికి పైసా కేటాయించని సర్కార్..2014 ఎన్నికల్లోనూ యువతను ఇదే రీతిలో వంచించిన చంద్రబాబు నమ్మించి నట్టేట ముంచిన సీఎం చంద్రబాబుపై యువజనా గ్రహం నేడు కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన సమస్యలపై పోరు.. యువత జోరు..! ప్రధాన గేటు మూసివేత, దద్దరిల్లిన కలెక్టర్ కార్యాలయం డీఆర్ఓకు పార్టీ నేతల వినతి పత్రం అందజేత

తిరుపతి, చంద్రగిరి నియోజక వర్గాల నుంచి భారీగా తరలి వచ్చిన పార్టీ నేతలు నిరుద్యోగ సమస్య, విద్యార్థులు సమస్యలపై ప్రశ్నించిన నేతలు కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసిం దని మండిపాటు ఉన్నత చదువులు చదివే నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజు చెల్లించాలని డిమాండ్ ఇ



కారిక్రమంలో పాలు గొన్న యూత్ అధ్యక్షులు వంశీ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబుల్ రెడ్డి,స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ కె శశిధర్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి ,వివిధ మండల అధ్యక్షులు ముని రెడి,సాయి

# అన్నదాత సుఖీభవ క్రింద తక్షణమే 20 వేల రూపాయలు ఇచ్చి 90 శాతం సబ్సిడీతో 5 ఎకరాలకు సరిపడా విత్తనాలు రైతులకు,కౌలు రైతులకు ఇవ్వాలి ఏపీ కౌలు రైతు సంఘం డిమాండ్

**అనంతపురం :** కౌలు రైతులపరిష్కారము కోరకు ఏపిరైతుసంఘము ఆత్మకూరు మండల డిటితహశీల్దార్ బాలమ్మకు సిపిఐ రైతు సంఘము, కౌలు రైతు సంఘం, అద్వర్యము లో వినతిపత్రము ఇవ్వడము జరిగింది ఈ సంధర్భంగా కౌలు రైతు సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనం దున రైతులకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ క్రింద ప్రభుత్వము రైతులకు మరియు కౌలు రైతులకు 90%సబ్సిడీతో కల్తీలేని విత్తనాలుఇవ్వాలి,కౌలుసాగుచేసే రైతులందరికీకౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి, మరియు రైతులకు, కౌలు రైతులకు బ్యాంకులు పంట రుణాలు సాగుఖర్చులు అధికమవుతున్నం దునస్కేలుఅప్ ఫైనాన్స్ ఏకరాకు 50వేలు ప్రకారం ఋణము ఇవ్వాలి,బంగారుపంటఋణాలనువడ్డీమాత్రమేకట్టించుకోనిమాత్ర మేబ్యాంకర్లు రెన్యూవల్ చేయాలి,కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ అన్నదాత సుఖీభవ పథకం 20 వేల రూపాయలు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకమును వర్తింప చేయాలి,కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం సి2౦50% ప్రకారం పెంచాలి రైతులందరికీ పంటల భీమా ప్రీమియము అందించా లని అన్నదాతలను ఆత్మహత్యలు నుండి కాపాడాలని అంధ్ర ప్రధేశ్ రైతులు కౌలురైతుసంఘముతరపున డిమాండ్ చేస్తున్నా ము.ఈకార్యక్రమములో రైతుసంఘము తొలిసే నాయక్ గోపాల్ నాయక్ హనుమన్న,కృష్ణమూర్తి,సిపిఐ నాయకులు తులసినాయక్



లక్ష్మీదేవి,వెంకటేష్ భాష తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షతపై కూటమి ప్రభుత్వం గొంతు విప్పాలి దళితులపై చిన్న చూపును సహించం సాకే హరి

**అనంతపురం :** దళితులను బహిరంగంగా కుల వివక్షతతో దూషిస్తున్నప్పటికి కూటమి ప్రభుత్వం గొంతు విప్పకపోవడం సిగ్గుచేటని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు.ఆదివారం నగరంలోని భారత రాజ్యాంగాన్ని మతా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై చూపుతున్న కుల వివక్షతను వ్యతిరేకిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో కింద కూర్చొని నిరసన తెలిపారు.అనంతరం సాకే హరి మాట్లాడుతూ.78 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఎస్సీ,ఎస్టీలను అంటరానివారంటూ వారి పట్ల ప్రవర్తిస్తున్న తీరు చాలా దుర్మార్గంగా ఉందని ఆవేదన చెందారు. కర్నూలు జిల్లా ఆదోని ఎమ్మెల్యే బహిరంగ సమావేశంలో దళిత సర్పంచులు అవమానించిన తీరు మానవత్వాన్నే కలిచి వేస్తోందన్నారు.అదే క్రమంలో తిరుపతి వెటర్నరీ వర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్



రవివర్మకు కుర్చి లేకుండా విద్యార్థుల ముందర గోరంగా అవమానించడంతో దళిత రవి వర్మ కింద కూర్చొని విధుల నిర్వర్తించడం బాధాకరమన్నారు.బి టెక్ విద్యార్థి నోట్లో మూత్రం పోసి హింసించి దాడి చేయడం ఘోరమ న్నారు.ఈ దారుణ సంఘటనలకు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ,గుడిసె కృష్ణమ్మ.ఎస్వి వెటర్నరీ వర్సిటీ వీసీ జీవి రమణ, అసోసియేట్ డీన్ రవీంద్ర రెడ్డిలపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కుల వివక్షత కోరలు చాస్తోందని అందుకు నిదర్శనం ప్రజా ప్రతి నిధులు ఉన్నతా విద్యావంతులే బాధితులవ్వడం. ఇక సామాన్యుల పరిస్థితి ఏ రకంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు.సాటి మనిషిని సమానంగా చూడలేని కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడుతామన్నారు.కార్యక్రమంలో మాల మహానాడు సుగా మంచి శ్రీనివాసులు.ఫైట్ పర్ రెట్స్ కేపీ రాజు.జేఏసీ నాయకులు రామకృష్ణ, రాకెట్ల సూర్యనారాయణ, అదాం, నారాయణస్వామి, నరేంద్ర,అది,నరసింహులు,ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.హెచ్.జీ సభ్యులకు సిరిసిల్ల చీరల పంపిణీ గర్వకారణం



**మహిళల ఆత్మగౌరవంతో కట్టుకునేలా నాణ్యమైన చీరలు సరఫరా**
**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**నేతన్నల, రైతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ**
**నేత కార్మికులకు లక్ష రూపాయల వరకు రుణాలు మాఫీ**
**4 కోట్ల 30 లక్షల మీటర్ల చీర ఉత్పత్తి ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలి**
**సిరిసిల్ల ఇందిరానగర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహించిన ఉత్పత్తుల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్**
**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వేములవాడ:**రాష్ట్రంలోని ఎస్.హెచ్.జీ ( మహిళా సంఘాల సభ్యులు)లకు ఇందిరా మహిళా శక్తి కింద సిరిసిల్లలో సిద్ధం చేస్తున్న చీరలు పంపిణీ చేయనుండడం గర్వకారణమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఆత్మగౌరవంతో కట్టు కునేలా నాణ్య మైన చీరలు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని పేర్కొ న్నారు.సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణంలోని ఇందిరానగర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి చీరల నాణ్యతను పరిశీలించారు. అనంతరం చీరల ఉత్పత్తుల సేకరణ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,నేతన్నల, రైతన్నల సంక్షేమం ఎజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలను వానాకాలం పంట పెట్టుబడి క్రింద రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు.నేతలను సంక్షేమా నికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కలెక్టర్ నుంచి చేనేత జౌళి శాఖ మంత్రి,ముఖ్యమంత్రి వరకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పెండింగ్ బకాయిలను కూడా తమ ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో చెల్లించడం జరిగిం దని అన్నారు. ప్రభుత్వ రంగంలో తయారయిన ప్రతి బట్ట ఆర్డర్ చేనేత కార్మికులకు అందిస్తున్నామని, డబ్బుకు వెనకాడకుండా కమిటి వేసి మహిళలకు మెరుగైన చీరలు అందించేలా ప్రభుత్వం నిర్ణయించి,ఆర్డర్‌ను ప్రభుత్వం చేనేత కార్మికులకు అందించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు సిరిసిల్ల లో తయారుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేయడం గర్వకారణమని పేర్కొన్నారు.చేనేత కార్మికులకు, ఆసాములకు చేతి నిండా పని కల్పించడంలో ప్రభుత్వానికి ఆత్మసంతృప్తి ఉందని అన్నారు.చేనేతలకు ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేసిందని, నూలు సబ్సిడీ బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. మహిళల ఆత్మగౌరవం పెంచేలా మంచి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చిందని అన్నారు.4 కోట్ల 30 లక్షల మీటర్ల చీరల ఉత్పత్తి లక్ష్యం ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని అన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుం దని అన్నారు. విద్యుత్ బకాయిల సమస్య కూడా పరిష్కరించుకు న్నామని అన్నారు. నేత కార్మికులను, పవర్ లూమ్ రంగానికి కాపాడే ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రజల దశాబ్దాల కల నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ధార్మిక కార్మిక క్షేత్రంగా నిలిచిపోతుందని అన్నారు. వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.రాష్ట్ర బడ్జెట్‌లో ఇప్పటి వరకు 150 కోట్ల రూపాయలను వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిందని





అన్నారు.47 కోట్ల 98 లక్షల రూపాయల కలెక్టర్ ఖాతాలో జమ చేసే అభివృద్ధి పనులు వేగవంతం చేశామని అన్నారు. ఆలయ అభివృద్ధికి రాజన్న అనుమతి లభించిందని,76 కోట్లతో ఆలయం 4 ఎకరాలకు విస్తరణ పనులు టెండర్లు పిలిచామని అన్నారు. పద్మశాలి భవన్ కు ప్రభుత్వం 5 కోట్ల, 3 కోట్ల రూపాయల సంఘాల నుంచి సేకరించి నిర్మించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,సిరిసిల్ల చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన చీరల ఆర్డర్ ను సకాలంలో పూర్తి చేసి అందిం చాలని తెలిపారు. జూన్ నెలాఖరు నాటికి సగం ఆర్డర్ డెలివరీ పూర్తి చేయాలని,చేనేత కార్మికులకు అవసరమైన నూలు వేముల వాడ డిపో నుంచి తరపున అవుతుందని, కార్మికులు అందించిన చేనేత చీరలను ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేస్తుందని, చీరల ఆర్డర్ తరపున పూర్తి చేసిన వెంటనే ప్రభుత్వం సంబంధిత నిధులను విడుదల చేస్తుందని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందించిన చీరల ఆర్డర్ ను చేనేత కార్మికులంతా విజయవంతంగా పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కర్నూల్ జిల్లా యువత పోరు కార్యక్రమం - విజయవంతంగా ముగింపు

**కర్నూలు జిల్లా** :వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఈరోజు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన యువత పోరు ధర్నా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆలూరు MLA బుసినే విరుపాక్షి గారి తనయుడు రాష్ట్ర యువజన విభాగ సెక్రటరీ బుసినేబిచంద్రశేఖర్ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు వై. శివారెడ్డి నేతృత్వం వహించారు ఈ సందర్భంగా బుసినేబిచంద్రశేఖర్ మాట్లాడుతూ "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తోంది. ముఖ్యంగా నిరుద్యోగ యువతను అనాదరిస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి




ఇప్పటివరకు అమలుకాలేదు. ఏడాది కాలంగా ఉద్యోగాల కల్పన జరగకపోవడమే కాదు, ఉన్న కొద్దిమంది ఉద్యోగులకూ భద్రత లేకుండా పోతోంది" అని అన్నారు. ప్రస్తు తం నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళనలో ఉందని, ప్రభుత్వ నిర్లక్ష్యంపై యువజన విభాగం శబ్దాన్ని పెంచాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. అందుకే ఈరోజు యువత తో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ప్రభుత్వాన్ని ప్రశ్నించామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ కార్యవర్గ సభ్యులు, మరియు జిల్లా యువజన విభాగ సభ్యులు, వివిధ నియోజ కవర్గాల యువజన విభాగ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థిని గర్భవతి అవ్వడంపై స్కూల్ యాజమాన్యం చర్యలు తీసుకోరా

**అల్లూరి.** :స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే విద్యార్థి జీవితం విచ్ఛిన్నం. డివిజన్ స్థాయి అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తీగల బాబురావు. అడ్డతీగల బాలికల ఆశ్రమ పాఠశాల ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిన సంఘటన వివిధ వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలను బట్టి పదవ తరగతి చదువుతున్న మైనర్ బాలిక ఏడు నెలలు గర్భవతి అవటం. విషాదకారమని ఆదివాసి సంక్షేమ పరిషత్.274/16. అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు ప్రశ్నించారు.స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే మైనర్ విద్యార్థి జీవితం విచ్ఛిన్నం అయిందని ప్రధాన బాధ్యులు స్కూల్ యాజ మాన్యం అని ప్రతి బాలికల పాఠశాలలో నెల నెల విద్యార్థులను ఆరోగ్యం పరిస్థితి పై స్కూల్ యజమాన్యం ఒక రిజిస్టర్ నిర్వహిస్తారని రిజిస్టర్ నిర్వహణ వలన వారి యొక్క ఆరోగ్యం పరిస్థితి సందేహం వస్తే ఆరోగ్యం పరీక్షలు నిర్వహించాలని ఇది క్రమం తప్పని నిర్వహణ అని నిర్వహణ యాజమాన్యం అమలు చేయలేదు కనుకనే స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే మైనర్ బాలిక జీవితం విచ్ఛిన్నం అయిందని అన్నారు. ఈ నిర్వహణ క్రమం తప్పకుండా చేసి ఉంటే ఇప్పుడు ఆ బాలిక తోటి విద్యార్థు లను తో కలిసి చదువుకునేది అయితే ఇప్పుడు ఆ బాలిక చదువు కు దూరం మై కుటుంబ బాధ్యతలు మోయవలసి పరిస్థితి వచ్చింది ఈ పరిస్థితి బాధ్యతలు స్కూల్ యాజమాన్యం అని అన్నారు అయితే ఈ విషయం తెలిసిన డివిజన్ స్థాయి అధికారు లు రంపచోడవరం ఐటీడీఏ పీవో. సబ్ కలెక్టర్. అడ్డతీగల ఏటి డబ్ల్యు ఓ. డిప్యూటీ డైరెక్టర్. సిడిపిఓ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవడం లేదు చెప్పాలని ఆయన అన్నారు



# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం

**క్రమశిక్షణ , సుపరిపాలనతో 11 ఏళ్ల మోడీ సర్కార్ వికసిత్ భారత్ లక్ష్యంతో అభివృద్ధికి కొత్త నిర్వచనాన్నిచ్చింది...**

**11 ఏళ్ల బిజెపి పాలన దేశ ప్రజలందరికీ అమృతకాలంలాంటిది**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి...**

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను విమర్శించే స్థాయి, అర్హత కౌశిక్ రెడ్డికి లేదు..**

**ఇల్లందకుంట సంకల్ప సభలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ , జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను, ఆలోచనలను అమలు చేస్తూ, దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చి దిద్దేందుకు బిజెపి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి పనిచేస్తుందని,11 ఏళ్ల మోడీ సర్కార్ దేశంలో క్రమశిక్షణ, సుపరిపాలన రెండింటిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి కొత్త నిర్వచనాన్ని లిఖించిందని బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం సంకల్ప సాకారం పేరిట చేపట్టిన ప్రోగ్రాంలో భాగంగా సోమవారం రోజున ఇళ్ళందకుంట మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో సంకల్ప సభ జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథి హాజరైన ఆయన ముందుగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు కుదరదు అనే నినాదంతో శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతదేశ సమగ్రత , ఐక్యత కోసం చారిత్రక పోరాటం చేశారన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం , సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని స్ఫూర్తి నిస్తాయన్నారు. జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగా మార్చేందుకు దేశాన్ని ప్రేరేపించి, ఒకే దేశం, ఓకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం, 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన యోధుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు.దేశ రాజకీయాలు,విధానాలు, జాతి ప్రయోజనాలు , విద్య, సాంస్కృతిక , జాతీయవాదం వంటి రంగాలలో ప్రత్యేక ముద్ర వేసిన గొప్ప నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు . శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ సర్కార్ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ అనే మంత్రాన్ని అనుసరించి ముందుకు కొనసాగుతుందన్నారు.వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ విజయవంత పాలన 11 ఏళ్లుగా కొనసాగిస్తుందన్నారు .2014 లో కేంద్రంలో అధికారం లోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రయాణాన్ని సాగిస్తుందని తెలిపారు. వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. 370 ఆర్టికల్ , నోట్ల రద్దు , జీఎస్టీ,మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక , సాహసోపేత నిర్ణయాలు దేశ భవిష్యత్తుకు కీలకంగా మారాయన్నారు.అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి, రక్షణ రంగంలో మేటిగా నిలిచి,అంతరిక్షాన పట్టు సాధించి,విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోడీ దే నన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు.ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. అబద్ధపు మాటలు, మోస పూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని కృష్ణా రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకేప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , మోడీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.

**పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో...**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు . పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, బండి సంజయ్ కుమార్ ను విమర్శించే స్థాయి అర్హత కౌశిక్ రెడ్డికి ఎక్కడిదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కౌశిక్ రెడ్డి తనస్థాయి ఏంటో తెలుసుకోకుండా, దిమాక్ లేకుండా మాట్లాడుతున్నారని ఆయన ఫైర్ అయ్యారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఓటు వేయకపోతే చచ్చిపోతానని బెదిరించి, నేడు నియోజకవర్గ సమస్యలను ప్రజలను గాలికి వదిలేసి , పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాడని ఆయన దుయ్యబట్టారు. కెసిఆర్ నీకు దేవుడైతే పూజలు చేసుకో.. భజనలు చేసుకో.. కౌశిక్ రెడ్డి..! కాళేశ్వరం అవినీతి, ఫోన్ టాపింగ్ గురించి , మీ అవినీతి ప్రజలందరికీ అర్థమైంది.. ఇంకా డ్రామాలు ఎందుకు?కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ టాపింగ్ చేసింది ఎవరు..? దీనికి సమాధానం చెప్పే దమ్ము ధైర్యం కౌశిక్ రెడ్డి నీకు ఉందా...? ఎమ్మెల్యేగా హుజురాబాద్ నియోజకవర్గం పై బాధ్యత లేదు. ఎప్పుడూ ఏదో పనికిమాలిన వివాదంతో పబ్లిక్ సిటీ కోసం ఆరాటపడం తప్ప కౌశిక్ రెడ్డి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. కౌశిక్ రెడ్డి ఇకపై మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని, కేంద్ర మంత్రి బండి సంజయ్ గురించి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమం లో ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు,గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, కంకణాల రవీందర్ రెడ్డి, ఎండీ షఫీ, నల్ల లింగారెడ్డి, గురుకుంట్ల సాంబయ్య, అంతం ఎల్లారెడ్డి,తాళ్ల లావణ్యపాపిరెడ్డి,మట్ట పవన్ రెడ్డి, ఉప్పు దుర్గయ్య, జోడు సంపత్, సంజీవ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# షుగర్ ఉన్నవారికి దివ్య ఔషధం ఈ పండ్లు.. ఇంకా ఎన్నో లాభాలు..!

అరటి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ప్రత్యేకంగా వీటికి ఒక సీజన్ అంటూ ఏమీ ఉండదు. అనారోగ్యంగా ఉన్నవారు చాలా మంది అరటి పండ్లను శక్తి కోసం తింటారు. దీంతో రోగం నుంచి త్వరగా కోలుకోవచ్చని భావిస్తారు. అరటి పండ్లను తినడం వల్ల శక్తి లభించడమే కాక పోషకాలు కూడా అందుతాయి. క్రీడాకారులు సైతం తక్షణ శక్తి కోసం అరటి పండ్లను తింటుంటారు. అయితే మనకు సాధారణంగా లభించేవి పసుపు రంగులో ఉండే అరటి పండ్లు. కానీ ఈ పండ్లలోనూ అనేక రకాల వెరైటీలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో ఒక రకమే ఎరుగు రంగు అరటి పండ్లు. ఇవి కూడా మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే ఎరుపు రంగు అరటి పండ్లను తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి, పసుపు రంగు పండ్లకు, వీటికి తేడా ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. పోషకాలు అధికం..ఎరుపు రంగు అరటి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో కెరోటినాయిడ్స్, ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే ఈ అరటి పండ్ల తొక్క ఎరుపు రంగులో ఉంటుంది. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల వల్ల వీటి తొక్కకు ఎరుపు రంగు ఉంటుంది. అందువల్ల ఎరుపు రంగు అరటి పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు. దగ్గు, జలుబు తగ్గుతాయి. శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, అంతర్గత వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె జబ్బులు, ఇతర



ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఎరుపు రంగు అరటి పండ్లలో విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది.కంటి చూపు పెరిగేందుకు..ఈ అరటి పండ్లలో అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ బి6 ఉంటుంది. ఇది మెటబాలిజంను మెరుగు పరుస్తుంది. క్యాలరీలు ఖర్చయ్యేలా చేస్తుంది. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. ఈ పండ్లలో అధికంగా ఉండే బీటా కెరోటిన్ మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు కంటి చూపును మెరుగు పరుస్తుంది.కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఎరుపు రంగు అరటి పండ్లలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచడం తోపాటు గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్తస్రావం జరగకుండా సురక్షితంగా ఉండవచ్చు.డయాబెటిస్ సమస్యకు.. ఎరుపు రంగు అరటి పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఈ పండ్లలో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. ఎరుపు రంగు అరటి పండ్లలో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంతోపాటు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ శక్తి పెరుగుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. పసుపు రంగులో ఉండే అరటి పండ్లను తింటే షుగర్ లెవల్స్ పెరుగుతాయి. కానీ ఎరుపు రంగు అరటి పండ్లను తింటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఎందుకంటే వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ తక్కువగా ఉంటుంది. పైగా యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి కనుక ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా ఎరుపు రంగు అరటి పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సాకే రమేష్ నియామకం



**అనంతపురం**

అనంతపురం పట్టణంలోని జిల్లా ప్రధాన కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుల చెరువు మల్లి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కమిటీలో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సాకే రమేష్ ను రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నిక కాబడిన సాకే రమేష్ కి రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సుశీల ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయాలని ఎక్కడ ఏమి సమస్య జరిగిన ముందుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనాథ్, పార్లమెంటు అధ్యక్షులు చిరంజీవి, గణేష్, రమేష్ వెంకటేశులు పాల్గొన్నారు

## ప్రజలు సమస్యలు తెలుసుకుంటున్న జాయింట్ కలెక్టర్

**కర్నూలు జిల్లా**

కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజి ఆర్ ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులను స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య



## భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ కి నివాళులు



యాడికి మండల కేంద్రంలో యాడికి బిజెపి మండల అధ్యక్షుడు వద్ది రాజశేఖర్ అధ్యక్షతన 49, 82, 85 వారి యొక్క బూత్ స్థాయిలలో బిజెపి కార్యకర్తలతో కలిసి భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ 72వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎస్సీ మోర్చా వేణుగోపాల్ తన 82 బూత్ శివ, రాజు మరియు 49 చందన గ్రామం బూత్ నందు ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ, రామ లక్ష్మణ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గాంధీభవన్లో సమీక్షా సమావేశం





**కరీంనగర్ :** గాంధీభవన్లో జరిగినటువంటి పిసిసి సాహసగత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమావేశంలో పిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్స్ వారి వారి జిల్లాలకు సంబంధించిన కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏఐసిసి ఇన్చార్జి తెలంగాణ మీనాక్షి నటరాజన్ గారు పిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు ఎఐసిసి సెక్రెటరీ విశ్వనాథ్ గారు ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ గారు MLC బల్మూరి వెంకట్ గారు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ గారు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పరిశీలకులు ఇంచార్జ్ వైద్యుల అంజన్ కుమార్ తదితర తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అన్ని జిల్లాల అబ్జర్వ్ పాల్గొన్న

## అన్నా వదినపై హత్యాయత్నం చేసిన తమ్ముడు మరదలు కూతురు అల్లుడు ఇతర గుండాలపై పోలీసులకు ఫిర్యాదు

**కరీంనగర్ జూన్ 23** :కరీంనగర్ జిల్లా మాన కొండూరు మండలం రంగంపేట గ్రామానికి చెందిన మర్రి మల్లారెడ్డి,మర్రి లక్ష్మీలపై తన తమ్ముడు మర్రి కోమల్ రెడ్డి మరదలు చుక్కవ్వ అతని కూతురు మమత అల్లుడు పబ్బతి సంపత్ రెడ్డి మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి భూతగాదా విషయంలో తమపై హత్యాయత్నం చేశారని మర్రిమల్లారెడ్డి సోమవారంమానకొండూరు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు బాధితులు మల్లారెడ్డి లక్ష్మి ల ఫిర్యాదు ప్రకారం సోమవారం ఇద్దరు వ్యవసాయ కూలీలతో కలిసి తన పొలం వద్ద ఒడ్డు పెట్టుకుంటుండగా అదే సమయంలో అకస్మాత్తుగా మర్రి కోమల్ రెడ్డి అతని భార్య చుక్కవ్వ కూతురు మమత అల్లుడు పబ్బతి సంపత్ రెడ్డి మరో ముగ్గురు గుండాలతో కలిసి ట్రాక్టర్ను తమ మీదికి తీసుకువచ్చి హత్యాయత్నం చేశారని ఒడ్డును చెడగొట్టారని కళ్ళల్లో కారం కొట్టి తమపై దాడి చేశారని పొలం కాడి మోటార్ ఫీజులు దౌర్జన్యంగా లాక్కుపోయారని తమకు వారి భారి నుంచి రక్షణ కల్పించాలని మర్రి మల్లారెడ్డి మర్రి లక్ష్మి మానకొండూర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు

## గౌరవ డాక్టరేట్ పొందిన కమలాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్టీఐ నిర్మల్ జిల్లా అధ్యక్షులు వినోద్

**నిర్మల్ : జూన్ 23,** :నిర్మల్ జిల్లా కేంద్రంలో గౌరవ డాక్టరేట్ పొందిన సమాచార హక్కు రక్షణ చట్టం -2005 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ ను నిర్మల్ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు వినోద్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వినోద్ మాట్లాడుతూ సామాజిక రంగంలో డాక్టరేట్ రావడం చాలా సంతోషకరం అన్నారు. నిరంతరం గ్రామస్థాయిలో సహ చట్టంపై, మానవ హక్కుల పై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై చట్టాలపై సైబర్ నేరాలపై మరియు సామాజిక కార్యక్రమాలు తమకు ఆదర్శమనీ వినోద్ అన్నారు. సమాజ అభివృద్ధి కి కృషి చేసే వారికి గుర్తింపు దానంతట అదే వస్తుందన్నారు.

## అత్యవసర సమయంలో ప్రాణదాతలు నిలిచిన అధ్యక్షులు సిడం సాయికుమార్

**ఆదిలాబాద్ :జూన్ 23,** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రి రిమ్స్ లో ఆత్రం జ్యోతి ఆత్రం బలిరాం గ్రామం కొత్తగూడెం ఉట్నూర్ అనే మహిళకు రక్తహీనత ఉంది అని ఐటీడీఏ సూపర్వైజర్ ఆనందరావు మరియు సంతోష్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్ కి తెలపడంతో వెంటనే బి పాజిటివ్ రక్తాన్ని తనే దానంగా ఇచ్చి తల్లి మరియు బిడ్డకు ప్రస్తుతం ఎలాంటి అపాయం లేదు అని డాక్టర్లు తెలియజేశారు

# బుమ్రా సంచలన వ్యాఖ్యలు.. నచ్చింది చేసుకోమంటూ



కొందరు క్రికెటర్లు ఆటతీరుతోనే కాదు.. మాట తీరుతోనూ అభిమానులను ఆకట్టుకుంటారు. విమర్శలు వస్తే అదే మాటను తూటాలా వాడి బదులిస్తుంటారు. అయితే ఇంకొందరు ప్లేయర్లు మాత్రం మాట కంటే ఆటతోనే విమర్శకులకు జవాబు ఇస్తుంటారు. భారత పేస్ గన్ జస్‌ప్రీత్ బుమ్రా ఈ కోవలోకే వస్తాడు. ఎవరు ఏమన్నా పెద్దగా పట్టించుకోని పేసుగుర్రం.. బంతితోనే అన్నింటికీ సమాధానం చెబుతుంటాడు. అలాంటోడు ఈసారి మాటలతో గట్టిగా ఇచ్చిపడేశాడు. ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ కౌంటర్ అటాక్ మొదలుపెట్టాడు. అసలేం జరిగిందంటే. .వ్యూయర్‌షిప్ కోసమే..'ఎవరి రాతల్ని నేను మార్చలేను. ఎవరికి తోచింది వాళ్లు రాసుంటారు. అలాంటి వాళ్లకు ఏం రాయాలి, ఏం రాయకూడదనేది నేను నేర్పించను. వాళ్లకు తోచింది చేసుకోనివ్వండి. ఎవరి స్వేచ్ఛ వాళ్లది. భారత్‌లో క్రికెట్ చాలా పాపులర్ అనే విషయం నాకు తెలుసు. హెడ్‌లైన్స్‌లో నా పేరు ఉంటే వ్యూయర్‌షిప్ భారీగా పెరుగుతుందనేది కూడా తెలుసు. అయితే ఎవరేం రాసినా నేను పట్టించుకోను. ఎందుకంటే ఎవరో ఏదో రాస్తున్నారని నేను పట్టించుకుంటే వాటిని నమ్మాల్సి వస్తుంది. దీని వల్ల లేనిపోని తలనొప్పులు మొదలవుతాయి. నేనేం చేయాలి, ఎలా ఆడాలి, ఏ విషయాన్ని పట్టించుకోవాలనేది నాకు తెలుసు. నాకు నచ్చినట్లు చేస్తా. నేనేం చేయాలో ఇతరులు నిర్ణయించకూడదు' అని బుమ్రా స్పష్టం చేశాడు. 6 నెలలూ ఆడలేనన్నారు..కెరీర్ ఆసాంతం ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని లీడ్స్ టెస్ట్ మూడో రోజు అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బుమ్రా చెప్పుకొచ్చాడు. భారత్‌కు ఆడాలనేది తన చిరకాల కోరిక అని.. అయితే తాను టీమిండియాకు ఆడలేనని కొందరు విమర్శించారని బుమ్రా తెలిపాడు. జట్టుకు ఎంపికయ్యాక కూడా ఆర్నెళ్ల కంటే ఎక్కువ ఆడలేడంటూ నిరుత్సాహపర్చారని అతడు గుర్తుచేసుకున్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో 10 ఏళ్లుగా కొనసాగుతున్నానని.. తానేంటో తనకు తెలుసునన్నాడు

# ఎన్నో సెంచరీలు మిస్సయ్యాను: సౌరవ్ గంగూలీ



కోల్‌కతా: టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ.. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మనోగతాన్ని వివరించారు. తన కెరీర్‌లో ఎన్నో సెంచరీలను చేసే అవకాశాలను మిస్ అయినట్లు పేర్కొన్నారు. వాస్తవానికి అంతర్జాతీయ క్రికెట్‌లో గంగూలీ 38 సెంచరీలు చేశారు. కానీ మరికొన్ని సెంచరీలు చేసే అవకాశాన్ని కోల్పోయినట్లు తెలిపారు. ఎడమ చేతి బ్యాటర్ గంగూలీ.. టెస్టులు, వన్డేల్లో కలిపి మొత్తం 18575 రన్స్ చేశారు. అతను 311 వన్డేలు, 113 టెస్టులు ఆడారు. అయితే వీటిల్లో పలు సందర్భాల్లో సెంచరీలు చేసే అవకాశాన్ని చేజార్చుకున్నట్లు చెప్పారు. మీరేదైనా విషయం గురించి చింతిస్తున్నారా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ గంగూలీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నో సెంచరీలు మిస్సయ్యానని, వాస్తవానికి మరిన్ని సెంచరీలు చేయాల్సి ఉందని, ఎన్నోసార్లు 90, 80 రన్స్ స్కోర్ చేసినట్లు తెలిపారు. క్రికెట్ గణాంకాల ప్రకారం సుమారు 30 సార్లు సెంచరీకి చేరువలో గంగూలీ ఔటైనట్లు తెలుస్తోంది. ఒకవేళ గంగూలీ ఆ ఇన్నింగ్స్‌లను సెంచరీలుగా మలిస్తే, అప్పుడు అతను 50 సెంచరీల మైలురాయిని దాటేవాడు. ఒంటరిగా ఉన్న సమయంలో.. బ్యాటింగ్ వీడియోలను చూస్తుంటానని, తన భార్య సారా లండన్‌లో ఉంటుందని, ఆమెకు దూరంగా ఉన్న సమయంలో ఆ వీడియోలు చూస్తానని, 70ల్లో ఔట్ అవ్వగానే .. సెంచరీ చేయాల్సి ఉండే అన్న భావన వస్తుందన్నాడు. కానీ గతాన్ని మార్చలేమన్నారు. వన్డేల్లో గంగూలీ మొత్తం 72 హాఫ్ సెంచరీలు చేశారు. ఇక టెస్టుల్లో 35 అర్ధశతకాలు సాధించారు. కెప్టెన్‌గా కొన్ని సందర్భాల్లో కీలకమైన ఆటగాళ్లను డ్రాప్ చేయడం పెద్ద సమస్య అన్నారు. పరిస్థితులకు తగినట్లు ఆ నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చేదని, అనిల్ కుంబ్లే గొప్ప బౌలర్ కానీ, పరిస్థితుల వల్ల అతన్ని పలుమార్లు తప్పించాల్సి వచ్చిందన్నారు. తనకు ఆస్ట్రేలియా ఫెవరేట్ ప్రత్యర్థి జట్టు అని, గ్లెన్ మెక్‌గ్రాత్ చాలా ప్రమాదకర బౌలర్ అన్నారు.


# పృథ్వీ షా సంచలన నిర్ణయం

## చాన్సులు రాకపోవడంతో





టీమిండియా క్రికెటర్ పృథ్వీ షా కఠిన నిర్ణయం తీసుకున్నాడు. ఇన్నాళ్లూ ఆడుతూ వస్తున్న ముంబై క్రికెట్‌ను అతడు వదిలేయాలని డిసైడ్ అయ్యాడు. మరో స్టేట్ టీమ్‌కు వెళ్లిపోతానని.. తక్షణమే నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌ఓసీ) ఇవ్వాలని ముంబై క్రికెట్ అసోసియేషన్ పెద్దలను షా కోరాడు. వచ్చే దేశవాళీ సీజన్‌లో కొత్త జట్టు తరఫున బరిలోకి దిగాలని.. ముంబై నుంచి మరో టీమ్‌కు మారాలని అతడు డిసైడ్ అయ్యాడు. దీని గురించి మరింతగా తెలుసుకుందాం. మారక తప్పట్లేదు..'కెరీర్‌లో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మరో స్టేట్ అసోసియేషన్‌కు మారాల్సిన అవసరం ఏర్పడింది. ఇతర జట్ల నుంచి నాకు అవకాశాలు వస్తున్నాయి. ముంబై నుంచి మరో టీమ్‌కు మారడం వల్ల ఒక క్రికెటర్‌గా నేను మరింత ఎదగగలనని అనిపిస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని మరో జట్టుకు అధికారికంగా మారేందుకు అవసరమైన ఎన్‌వోసీని ఇవ్వాలని కోరుతున్నా. దీని వల్ల వచ్చే దేశవాళీ సీజన్‌లో ఇంకో జట్టుకు ప్రాతినిధ్యం వహించగలను' అని ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు రాసిన లేఖలో షా పేర్కొన్నాడు. టీమ్‌లో నుంచి ఔట్..పృథ్వీ షా విజ్ఞప్తిని ముంబై క్రికెట్ పెద్దలు ఇంకా పరిశీలిస్తున్నారని, అతడి లేఖపై తుది నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. కాగా, అప్పట్లో భారత అండర్-19 టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన షా.. టీమిండియా తరఫున 5 టెస్టులు, 6 వన్డేలు, ఒక టీ20 మ్యాచ్ ఆడాడు. ఫిట్‌నెస్ సమస్యలు, ఫామ్ కోల్పోవడం, అధిక బరువు, అవసర వివాదాల కారణంగా మెన్ ఇన్ బ్లూలో చోటు కోల్పోయిన షా.. తిరిగి కమ్‌బ్యాక్ ఇవ్వలేకపోయాడు. ఫిట్‌నెస్ సమస్యలతో సతమతం అవుతుండటంతో గత రంజీ సీజన్‌లో అతడ్ని స్క్వాడ్ నుంచి తొలగించింది ముంబై. 2017 నుంచి దేశవాళీల్లో ఆ జట్టుకు ఆడుతూ వస్తున్న షా.. సరైన చాన్సులు దక్కకపోవడం, జట్టు నుంచి తీసేయడంతో ముంబై నుంచి మరో జట్టుకు మారక తప్పని పరిస్థితి ఏర్పడింది. మరి.. అతడి లేఖ విషయంలో ఎంసీఏ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# ఇరాన్ యుద్ధం ఎఫెక్ట్.. స్టాక్ మార్కెట్లకు భారీ నష్టాలు.



పశ్చిమాసియాలోని ఉద్రిక్తతలు స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధంలోని అమెరికా ప్రవేశించడం అంతర్జాతీయంగా భయానక వాతావరణం సృష్టిస్తోంది. దీంతో ప్రపంచ మార్కెట్లపై నెగిటివ్ ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో దేశీయ సూచీలు కూడా నష్టాలను మూటగట్టుకున్నాయి. దీంతో ఈ వారాన్ని సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో ప్రారంభించాయి. నిఫ్టీ 25 వేల మార్క్‌ను కోల్పోయింది గత శుక్రవారం ముగింపు (82, 408)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 700 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత నష్టాల్లోకి వెళ్లిపోయింది. ఒక దశలో దాదాపు వెయ్యి పాయింట్లు కోల్పోయి 81 ,476 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. అయితే మధ్యాహ్నం తర్వాత భారీ నష్టాల నుంచి సెన్సెక్స్ కాస్తా కోలుకుంది. చివరకు సెన్సెక్స్ 511 పాయింట్ల నష్టంతో 81, 896 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 140 పాయింట్ నష్టంతో 24, 971 వద్ద రోజును ముగించింది. మళ్లీ 25 వేల మార్క్‌ను కోల్పోయింది. సెన్సెక్స్‌లో పూనావాలా ఫిన్‌కార్ప్, కేఈఐ ఇండస్ట్రీస్, పాలీక్యాబ్, ఏంజెల్ వన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఆస్ట్రాల్ లిమిటెడ్, సైమన్స్, యునైటెడ్ స్పిరిట్స్, ఒరాకిల్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 211 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 193 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.75గా ఉంది

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. అగ్రరాజ్యం అమెరికా ఇరాన్‌లోని మూడు అణుకేంద్రాలపై మిస్సైళ్లతో విరుచుకుపడింది. అమెరికా దాడుల ప్రభావం మార్కెట్‌పై పడింది. మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఫలితంగా మార్కెట్లు పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,704.07 పాయింట్ల వద్ద సెన్సెక్స్ నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 82,169.67 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,476.76 పాయింట్లకు పడిపోయింది. చివరకు 511.38 పాయింట్ల నష్టంతో 81,896.79 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 140.50 పాయింట్లు తగ్గి 24,971.90 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,794 షేర్లు లాభపడగా.. మరో 2,113 షేర్లు పతనమయ్యాయి. ట్రెంట్, భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో ఇండస్ట్రీస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఫైనాన్స్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను ఆర్జించాయి. ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టీ, హీరో మోటోకార్ప్, ఎం అండ్ ఎం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే ఐటీ, ఎఫ్‌ఎంసీజీ, ఆటో, బ్యాంక్, టెలికాం 0.3 నుంచి 1.5 శాతం పతనమయ్యాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, మీడియా, మెటల్, క్యాపిటల్ గూడ్స్ 0.3-4 శాతం పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.2 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగాయి


# పంత్‌పై ఐసీసీ బ్యాన్.. తప్పంతా అతడిదే!




టీమిండియా నయా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ అనవసర చిక్కుల్లో పడ్డాడు. లీడ్స్ టెస్ట్ మూడో రోజు ఆటలో ఆన్ ఫీల్డ్ అంపైర్ పాల్ రీఫెల్‌తో గొడవకు దిగాడు పంత్. బంతి పాతగా మారింది.. దాని స్థానంలో కొత్త బంతి ఇవ్వమంటూ అంపైర్‌తో వాదనకు దిగాడు రిషబ్. అయితే ఆ బంతి ఆకారాన్ని చెక్ చేసిన పాల్ రీఫెల్.. కొత్త బంతి ఇచ్చేందుకు నిరాకరించాడు. దీంతో ఎందుకు ఇవ్వవంటూ అసహనాన్ని వ్యక్తం చేశాడు భారత వైస్ కెప్టెన్. ఆ తర్వాత కోపంతో బాల్‌ను కిందకు విసిరేశాడు. పంత్ కోపంలో అలా చేశాడని చాలా మంది ఈ ఘటనను తేలిగ్గా తీసుకున్నారు. అయితే ఐసీసీ మాత్రం అతడిపై చర్యలకు సిద్ధమవుతోందని తెలిసింది.

శిక్ష తప్పదా?అంపైర్‌తో వాదులాట వల్ల ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్‌లోని రెండు నిబంధనల్ని పంత్ ఉల్లంఘించాడని నిపుణులు అంటున్నారు. అంతర్జాతీయ మ్యాచ్‌లో అంపైర్ తీసుకున్న నిర్ణయంతో ఏకీభవించకపోవడం, అసహనాన్ని ప్రదర్శించడం.. అలాగే అంపైర్ డెసిషన్‌పై వాదులాటకు దిగడం నేరమని చెబుతున్నారు. అంపైర్, ప్లేయర్, మ్యాచ్ రిఫరీ లేదా సపోర్ట్ స్టాఫ్.. ఇలా ఎవరి ముందైనా బంతిని లేదా వాటర్ బాటిల్‌ను కావాలని విసిరినా, ప్రమాదకరంగా త్రో చేసినా ఆర్టికల్ 2.9 కింద నేరంగా పరిగణిస్తారు. మ్యాచ్ ముగిసిన తర్వాత దీనిపై మ్యాచ్ రిఫరీ విచారణ జరిపే అవకాశం ఉందని తెలుస్తోంది. సారీ చెప్పినా..ఒకవేళ పంత్ తప్పు చేసినట్లు తేలితే అతడికి జరిమానా లేదా ఒక మ్యాచ్ ఆడకుండా నిషేధం విధించే చాన్స్ ఉందని తెలుస్తోంది. రిషబ్ అనవసరంగా అంపైర్‌తో వాదులాట దిగాడని.. ఒకవేళ బ్యాన్ విధిస్తే అది టీమిండియాకు ప్రమాదకరమని, జట్టు విజయావకాశాల మీద ప్రభావం పడుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అనవసరంగా పీకల మీదకు తెచ్చుకుంటున్నాడని.. తప్పు ఒప్పుకొని సారీ చెబితే సేఫ్ అయ్యే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. అయితే క్షమాపణలు చెప్పినా బ్యాన్ తప్పదని మరికొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరి.. ఐసీసీ ఏం చేస్తుందో చూడాలి.

# మరోసారి మాస్ లేఆఫ్స్ చేపట్టిన టెక్ దిగ్గజాలు



%టెక్ రంగాన్ని మరోసారి మాస్ లేఆఫ్స్ ఊచకోత కుదిపేస్తోంది. 2025 మొదటి అర్ధభాగంలోనే ప్రముఖ టెక్ కంపెనీలు వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఆర్థిక ఒత్తిళ్లు, కరోనా తర్వాత ఏర్పడిన వ్యయభారం, కృత్రిమ మేధస్సు (%ూ×%) దూసుకెళ్తున్న వేగం%౫% ఇవన్నీ కలిసి ఉద్యోగ కోతలకు ప్రధాన కారణాలుగా మారాయి. మైక్రోసాఫ్ట్ %-% మూడోసారి ఊచకోతప్రపంచ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఇప్పటికే రెండు విడతల లేఆఫ్స్ చేపట్టిన తర్వాత, ఇప్పుడు జూలై నాటికి మరో 10,000 మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. ఈసారి ప్రధానంగా సేల్స్ విభాగంలో పనిచేస్తున్న వారే లక్ష్యంగా ఉన్నారు. %ూ×% టూల్స్‌పై పెట్టుబడులు పెంచుతూ, వ్యాపార వ్యూహాలను తిరిగి సిద్ధం చేసుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇంటెల్ %-% చరిత్రలోనే అతిపెద్ద కోతచిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ తన 'ఇంటెల్ ఫౌండ్రీ' విభాగంలో 15%-%20 శాతం ఉద్యోగులను తొలగించనుంది. అంటే దాదాపు 10,000 మందికి పైగా లేఆఫ్స్ చేపట్టింది. క్రౌడ్‌స్ట్రైక్ %-% 500 మందికి ఎత్తిపోతలుసైబర్ సెక్యూరిటీ దిగ్గజం క్రౌడ్‌స్ట్రైక్ 5 శాతం ఉద్యోగులను (దాదాపు 500 మంది) తొలగిస్తోంది. %ూ×% టూల్స్ ఉపయోగించి పనితీరు మెరుగుపరచడం, వ్యయాలను తగ్గించడమే ఈ చర్య వెనక ఉన్న ఉద్దేశం. అమెజాన్ %-% డివైసెస్ విభాగంలో కోతఅమెజాన్ ఇప్పటికే అలెక్సా, కిండిల్, జూక్స్ వంటి డివైసెస్ అండ్ సర్వీసెస్ విభాగాల్లో ఉద్యోగులను తొలగించింది. %జజూ% ఆండీ జాసీ స్పష్టం చేశారు %-% "%ూ×% సాంకేతికత కారణంగా కొన్ని ఉద్యోగాలు పోతున్నా, కొత్త అవకాశాలు కూడా తలెత్తుతున్నాయి."బ్లాక్ %-% జాక్ డోర్సీ కంపెనీలో సంచలనంజాక్ డోర్సీ నేతృత్వంలోని బ్లాక్ (%దీశ్రీశీఎ%) సంస్థ దాదాపు 1,000 మందిని తొలగిస్తోంది. 200 మంది మేనేజర్లను సాధారణ ఉద్యోగులుగా మార్చి, 800 ఖాళీ పోస్టులను పూర్తిగా రద్దు చేసింది. వ్యాపారాన్ని నిష్పత్తిలో నడిపించాలన్న ఉద్దేశమే దీని వెనక ఉంది. మెటా %-% పనితీరు ఆధారంగా నిర్ణయంమెటా %జజూ% మార్క్ జుకర్‌బర్గ్ తక్కువ పనితీరు ఉన్న ఉద్యోగులపై లక్ష్యాన్ని పెడుతున్నారు. దాదాపు 3,600 మందిని తొలగించనున్నారు. ఫేస్‌బుక్, హోరిజన్ వీఆర్, రియాలిటీ ల్యాబ్స్ విభాగాల్లో ఈ కోతలు ప్రధానంగా పడుతున్నాయి .వాల్‌మార్ట్ %-% టెక్ టీమ్ ప్రభావితమైనా గ్లోబల్ రీటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ కూడా గ్లోబల్ టెక్నాలజీ, ఈ-కామర్స్, ఆపరేషన్స్, వాల్‌మార్ట్ కనెక్ట్ వంటి విభాగాల్లో 1,500 మంది ఉద్యోగులను తొలగిస్తోంది. కంపెనీ ప్రస్తుతం వ్యయ నియంత్రణ, వ్యాపార సర్దుబాట్లపై దృష్టి పెడుతోంది.

# సంబరాల నిబంధనలు కఠినతరం

**బెంగళూరు ఘటన నేపథ్యంలో బీసీసీఐ నిర్ణయం**




**న్యూఢిల్లీ:** ఐపీఎల్ విజేత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సంబరాలు తీవ్ర విషాదంగా మారిన నేపథ్యంలో బీసీసీఐ కఠిన నిబంధనలు ప్రవేశపెట్టింది. ఇక మీదట ఐపీఎల్ విక్టరీ ఈవెంట్‌ను నిర్వహించాలనుకొంటే బోర్డు రూపొందించిన నిబంధనలను కచ్చితంగా అనుసరించాల్సిందేనని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశాడు. బోర్డు రూల్స్ ప్రకారం ఇక మీదట టైటిల్ నెగ్గిన 3-4 రోజుల్లోపు సంబరాలకు అనుమతిలేదు. అలాగే హడావుడిగా ఏ కార్యక్రమాన్నీ నిర్వహించకూడదు. ఏ విధమైన సెలెబ్రేషన్స్ చేయాలన్నా బీసీసీఐ నుంచి ముందస్తుగా లిఖితపూర్వక అనుమతి తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు, స్థానిక సంస్థల నుంచి క్లియరెన్స్ తప్పనిసరి. పరేడ్‌లో పాల్గొనే జట్టుకు 4-5 అంచెల భద్రతను ఏర్పాటు చేయాలి. ఎయిర్‌పోర్ట్ నుంచి ఈవెంట్ వేదిక వరకు తగినంత భద్రత ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఈవెంట్ సందర్భంగా ఆటగాళ్లకు, సహాయ సిబ్బందికి కట్టుదిట్టమైన రక్షణ ఉండేలా చూసుకోవాలి. ఈనెల 4న బెంగళూరులో నిర్వహించిన ఆర్సీబీ విక్టరీ సంబరాల్లో తొక్కిసలాట కారణంగా 11 మంది మృతి చెందగా.. ఎంతో మంది గాయాలపాలయ్యారు. ట్రాఫిక్ పోలీసులు అనుమతి నిరాకరించినా.. ఫ్రాంచైజీ మాత్రం విక్టరీ పరేడ్‌ను ప్రకటించింది. చిన్నస్వామి స్టేడియం వద్దకు సామర్థ్యానికి మించి ఫ్యాన్స్ చేరుకోవడం తొక్కిసలాటకు దారితీసింది. ప్రమాదంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కర్ణాటక ప్రభుత్వం బీసీసీఐ, ఫ్రాంచైజీనే దీనికి బాధ్యత వహించాలని చెప్పింది

## నాగార్జునని స్ఫూర్తిగా తీసుకున్న చిరంజీవి.. త్వరలోనే అందులోకి ఎంట్రీ




తెలుగు సినీ పరిశ్రమలో మెగాస్టార్ చిరంజీవికి ఉన్న గుర్తింపు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనదైన స్టైల్‌లో డ్యాన్స్, ఫైట్స్, నటనతో ఎంతో మంది ప్రేక్షకాదరణ దక్కించుకున్నారు చిరు. ఇప్పటికీ ఆయన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. ఇక కుర్ర హీరోలతో పోటీ పడుతూ సినిమాలు చేస్తున్నారు. దర్శకుడు వశిష్ఠతో 'విశ్వంభర' అనే భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేయగా, ఈ మూవీ విడుదలకి సిద్ధంగా ఉంది. మరోవైపు దర్శకుడు అనిల్ రావిపూడితో మరో మాస్ అండ్ ఎంటర్టైనింగ్ సినిమా చేస్తున్నాడు. ఈ చిత్రం మెగా ఫ్యాన్స్ ఆనందాన్ని చేయనుందని అంటున్నారు.అయితే ఈ మధ్య చాలా మంది హీరోలు ఓటీటీ రంగంలోను సందడి చేస్తున్నారు. నటులుగానో లేదంటే హోస్ట్‌గాను అలరిస్తున్నారు. నాగార్జున, వెంకటేష్, బాలకృష్ణ వంటి సీనియర్ హీరోలు ఇప్పటికే ఓటీటీ రంగంలోకి అడుగుపెట్టగా చిరంజీవి ఎంట్రీ ఎప్పుడా అని ఫ్యాన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. ఎట్టకేలకి దీనిపై క్లారిటీ ఇచ్చారు చిరు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన కుబేర చిత్రంగ్రాండ్ సక్సెస్ మీట్‌కి చీఫ్ గెస్ట్‌గా వచ్చిన ఆయన తన స్పీచ్‌తో ప్రేక్షకుల్ని ఉత్సాహపరిచారు. తన స్నేహితుడు నాగార్జునపై ప్రశంసల వర్షం కురిపించి, ఎన్నో విషయాల్లో నాగార్జున తనకు స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు. తన ఆరోగ్యం, నడవడిక, ఆలోచనలు, స్థితప్రజ్ఞత.. ఇలా ఎన్నో విషయాలు నాగ్‌లో నాకు నచ్చుతాయి.నేను కూడా భవిష్యత్తులో ఏమైనా అవసరం వచ్చి ఓటీటీలో సినిమాలు చేయాల్సి వస్తే దానికి రెడీ. ఇప్పటి నుండే ఆ విషయంలో మానసికంగా సిద్ధంగా ఉంటాను. గతంలో తనకు 'ది ఫ్యామిలీ మాన్' వంటి ప్రముఖ వెబ్ సిరీస్ అవకాశం వచ్చిందన్నారు. కానీ అప్పట్లో టైమ్, ఇప్పటి నుండే ఆ విషయంలో మానసికంగా కథ సరిపోక రిజెక్ట్ చేశానని చెప్పారు. ఇప్పుడు పరిస్థితి మారిందని, సరైన పాత్ర, మంచి కథ ఉంటే ఓటీటీ కోసం సిద్ధమని స్పష్టం చేశారు. ఈ విషయంలోనూ నాగార్జున నాకు స్ఫూర్తి. 'ఓటీటీకి రెడీ అన్నాను కదా అని రేపు ఉదయాన్నే స్క్రిప్ట్ తీసుకొని వచ్చేయకండి' అని అన్నారు చిరు. మెగాస్టార్‌ని ఓ వెబ్ సిరీస్ లేదా ఓటీటీ మూవీలో చూడాలని ఎంతోకాలం నుంచి ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవార్త అనే చెప్పాలి.

## ఈ వారం ఓటీటీలో సందడే సందడి ఏకంగా 18 మూవీస్ రిలీజ్




ప్రతి వారం థియేటర్‌తో పాటు ఓటీటీలో సినిమాల సందడి ఓ రేంజ్‌లో ఉంటుంది. సినీ ప్రియులని అలరించేందుకు ప్రతి వారం కూడా పవర్ ఫుల్ డ్రామాలు, థ్రిల్లింగ్ మూవీస్ విడుదల కాబోతున్నాయి. తెలుగు, తమిళం, మలయాళం చిత్రాలు ఓటీటీ రిలీజ్ కు సిద్ధంగా ఉండటం విశేషం.. అమెజాన్ ప్రైమ్ వీడియో, నెట్ ఫ్లిక్స్, జియో హాట్ స్టార్, జీ5 వంటి ఓటీటీ ప్లాట్ ఫామ్స్ లో పలు సినిమాలు సందడి చేయనున్నాయి. ఇక ఈ వారం థియేటర్స్‌లో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప జూన్ 27న విడుదల కాబోతుంది. ఈ సినిమాకి పోటీగా మరే సినిమా రిలీజ్ కావడం లేదు. హిందీలో మా అనే చిత్రం రిలీజ్ అవుతుంది. విజయ్ ఆంటోనీ 'మార్గన్: ది డెవిల్ చిత్రం కూడా ఈ వారమే రానుంది ఓటీటీలో సందడి చేయనున్న సినిమాల జాబితా చూస్తే ముందుగా నెట్‌ఫ్లిక్స్ లో రైడ్2 (హిందీ మూవీ) జూన్ 27 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. స్క్విడ్ గేమ్: ఫైనల్ సీజన్ (వెబ్‌సిరీస్) జూన్ 27 వ తేదీ నుంచి, ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో (రియాల్టీ షో) జూన్ 28 వ తేదీ నుంచి , పింటు పింటు సుర్గా (మూవీ) ఇంగ్లీష్ జూన్ 26 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.ఇక అమెజాన్ ప్రైమ్ లో చూస్తే పంచాయత్ 4 (హిందీ సిరీస్) జూన్ 24 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. సన్ నెక్ట్స్ లో అజాదీ ( తమిళ సినిమా)– జూన్ 27 నుండి స్ట్రీమ్ కానుండగా, ఒక పథకం ప్రకారం ( తెలుగు మూవీ)– జూన్ 27 నుండి స్ట్రీమ్ కానుంది. ఇక బుక్ మై షోలో అల్ఫా ( ఇంగ్లీష్ చిత్రం)– జూన్ 24 నుండి స్ట్రీమ్ కానుంది. ద బ్రేకప్ క్లబ్( డచ్ మూవీ)– జూన్ 24 నుండి, రక్త బీజ్ ( గుజరాతి సినిమా)– జూన్ 26 నుండి స్ట్రీమ్ కానుంది.జియో హాట్‌స్టార్ లో స్మార్ట్ ఆఫ్ బ్యూటీ (వెబ్‌సిరీస్) జూన్ 26 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుండగా, తు దడ్కన్ మే దిల్ (హిందీ మూవీ) జూన్ 23 వ తేదీ నుంచి, ది గిల్డెడ్ ఏజ్ (వెబ్‌సిరీస్: సీజన్3) జూన్ 23 వ తేదీ నుంచి, ఐరన్ హార్ట్ (మూవీ) జూన్ 25 వ తేదీ నుంచి, ది బేర్ (వెబ్‌సిరీస్: సీజన్4) జూన్ 26 వ తేదీ నుంచి , మిస్టరీ (వెబ్‌సిరీస్) జూన్ 27 వ తేదీ నుంచి, ది బ్రూటలిస్ట్ (మూవీ) జూన్ 28 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇక జీ5 లో చూస్తే .. విరాటపాలెం: పీసీ మీనా రిపోర్టింగ్ (తెలుగు సిరీస్) జూన్ 27 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.బిబిషన్ (బెంగాలీ వెబ్‌సిరీస్) జూన్ 27వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఆపిల్ ప్లస్ టీవీ లో స్మోక్ ( ఇంగ్లీష్ సిరీస్)– జూన్ 27 నుండి స్ట్రీమ్ కానుంది.

## విజయ్ చివరి సినిమా జన నాయగన్ అంటూ ప్రచారం.. ఎట్టకేలకి క్లారిటీ ఇచ్చిన దళపతి



టాలీవుడ్‌లో పవన్ కళ్యాణ్‌కి ఎంత ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో, కోలీవుడ్‌లో విజయ్ కి అదే స్థాయిలో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది. వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని అలరిస్తూ వస్తున్న విజయ్ ప్రస్తుతం జన నాయగన్ అనే చిత్రం చేస్తున్నారు. ఈ చిత్రం విజయ్ చివరి చిత్రం అంటూ జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ విషయాన్ని ఎప్పుడూ అధికారికంగా ప్రకటించలేదు. ఈ క్రమంలో సహనటి మమితా బిజు మాత్రం కొంత మేర క్లారిటీ ఇచ్చింది. జన నాయగన్ సినిమాలో దళపతి విజయ్ సోదరి పాత్రలో మమితా నటిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, షూటింగ్ విరామం సమయంలో విజయ్‌ని తన తదుపరి ప్రాజెక్ట్ గురించి మమిత అడిగిందట. 'జన నాయగన్' చిత్రమే మీ చివరి సినిమానా అని విజయ్‌ను అడిగాను. దానికి ఆయన 'ఆ విషయం ఇప్పుడే చెప్పలేను. అది 2026 ఎన్నికల ఫలితాలపై ఆధారపడి ఉంటుంది' అని ఆయన నాతో అన్నారు. ఈ సినిమా షూటింగ్ అయితే ఎంతో సరదాగా గడిచింది. చిత్రీకరణ ఆఖరి రోజు నాతో పాటు అందరం కూడా చాలా ఎమోషనల్ అయ్యాం. విజయ్ సార్ కూడా ఎంతో భావోద్వేగానికి గురయ్యారు అని మమితా చెప్పుకొచ్చింది.అందుకే టీమ్‌తో కలిసి ఫోటోలు కూడా దిగలేకపోయామంటూ మమిత పేర్కొంది. ఇక సినిమాలో తన పాత్ర గురించి ఇప్పుడే ఏమీ చెప్పనని, తెరపైనే చూడాలని మమిత తెలిపారు. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'జన నాయగన్' చిత్రాన్ని పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే కథానాయికగా నటిస్తుండగా, వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది చిత్ర బృందం. రీసెంట్‌గా విజయ్ పుట్టినరోజు సందర్భంగా 'ది ఫస్ట్ రోర్' అనే వీడియో విడుదల కాగా, దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది. ఇందులో విజయ్ పవర్‌ఫుల్ పోలీస్ అధికారి లుక్‌లో కనిపించి అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నారు. విజయ్ ప్రస్తుతం సినిమాలతో పాటు రాజకీయాలతో బిజీగా ఉన్నారు.

## కాజల్ ఫ్యామిలీ వెకేషన్.. ఏకంగా బికినీలో దర్శనమిచ్చిందిగా



కలువ కళ్ల సుందరి కాజల్ అగర్వాల్ పెళ్లైన తర్వాత సినిమాలు తగ్గించింది. పూర్తిగా తన సమయాన్ని ఫ్యామిలీకి కేటాయిస్తుంది. ఏదో అడపాదడపా మాత్రమే సినిమాలు చేస్తుంది. టాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ మంచి గుర్తింపు, గౌరవం దక్కించుకుంది కాజల్. పెళ్లి తర్వాత సినిమాల ఎంపిక మొదలుకుని అన్ని విధాలుగా హుందాగా వ్యవహరించడం, ఒక వివాహితగా బాధ్యతాయుతంగా ఉండడం చూడముచ్చటగా అనిపిస్తుంది. తల్లి అయినప్పటి నుండి అయితే కొడుకు ఆలనా పాలనా చూసుకుంటూ సరదాగా గడుపుతుంది. ఎక్కడికి వెళ్లిన కొడుకుని తీసుకొనే వెళుతుంది.తాజాగా కాజల్ అగర్వాల్ మాల్దీవ్ వెకేషన్‌ని ఎంజాయ్ చేస్తుంది. కుమారుడు, కొడుకుతో పాటు తన చెల్లి నిషా అగర్వాల్‌తో ఫుల్ చిల్ అవుతుంది. ఎప్పుడు లేని విధంగా ఈ సారి బికినీ వేసి కుర్రాళ్ల మతులు పోగొట్టింది. వైట్ కలర్ బికినీలో సూపర్ హాట్‌గా కనిపిస్తున్న కాజల్‌ని చూసి నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ చెల్లి నిషా అగర్వాల్ కూడా హీరోయిన్ అన్న విషయం తెలిసిందే. ఇద్దరు బికినీలో కనిపిస్తూ తెగ ముచ్చట్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. వారి పిక్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి.మొత్తానికి కాజల్ అగర్వాల్ తన మదర్ డ్యూటీని నిర్వర్తిస్తూనే ఎప్పటికప్పుడు కొడుకుతో ఉన్న ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం ద్వారా మరింతగా ఫాలోవర్స్‌ను పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. కాజల్ నటించిన కన్నప్ప సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఆ సినిమాలో గెస్ట్ పాత్రలో మాత్రమే కనిపిస్తుంది. ముందు ముందు సెకండ్ ఇన్నింగ్స్‌లో అక్కగా, అమ్మగా కాజల్ నటిస్తే కచ్చితంగా మరిన్ని ఆఫర్లు వచ్చే అవకాశం ఉంది. మరి కాజల్ అలా నటించేందుకు సిద్ధమేనా , లేకుంటే హీరోయిన్‌గానే మరికొన్నాళ్లు కొనసాగిస్తుందా చూడాలి. 2020లో పెళ్లి చేసుకున్న కాజల్ 2022 ఏప్రిల్ 19న కుమారుడు నీల్ కిచ్లూకి జన్మనిచ్చింది. ఇక అప్పటి నుండి కాజల్ అగర్వాల్ సినిమాలకి కాస్త దూరంగానే ఉంటుంది.

## మహేష్ బాబు మనసు దోచిన అమీర్ ఖాన్ చిత్రం.. నవ్విస్తూనే ఏడిపిస్తుందంటూ ప్రశంసలు




బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ నటుడిగానే కాకుండా నిర్మాతగా మారి రూపొందించిన చిత్రం సితారే జమీన్ పర్. 2007 సంవత్సరంలో రిలీజై మంచి విజయం సాధించిన తారే జమీన్ పర్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రాన్ని రూపొందించారు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జెనీలియా దేశ్ ముఖ్ కీలక పాత్రల్లో నటించింది. ఈ సినిమాకు అపర్ణ పురోహిత్ సహ నిర్మాతగా వ్యవహరించారు.హాలీవుడ్‌లో 2018వ సంవత్సరంలో విడుదలైన స్పానిష్ మూవీ ఛాంపియన్స్ సినిమా ఆధారంగా సితారే జమీన్ పర్ మూవీని రూపొందించారు. చిత్రానికి మ్యూజిక్ శంకర్ అందించారు. సుమారుగా 90 కోట్ల రూపాయలతో చిత్రాన్ని రూపొందించారుసితారే జమీన్ పర్ సినిమాను సొంతంగా రిలీజ్ చేశారు అమీర్ ఖాన్ . ఇండియాలో 3500 స్క్రీన్లు, ప్రపంచవ్యాప్తంగా 4200 స్క్రీనలో రిలీజ్ చేశారు. భారీ లక్ష్యంతో బాక్సాఫీస్ జర్నీని మొదలు పెట్టిన ఈ సినిమా బ్రేక్ ఈవెన్ సాధించాలంటే.. కనీసం ఈ చిత్రం 100 కోట్ల రూపాయలు నెట్ వసూళ్లు బాక్సాఫీస్ వద్ద సాధించాల్సి ఉంటుంది. అయితే ఈ మూవీ కలెక్షన్లు భీభత్సంగా లేకపోయినా క్రమంగా ఊపందుకుంటున్న వైనం చూసి అమీర్ ఖాన్ హమ్మయ్య అనుకుంటున్నాడు. బాలీవుడ్ వర్గాల ట్రేడ్ రిపోర్ట్ ప్రకారం మొదటి మూడు రోజులకు గాను ఈ సినిమా 60 కోట్ల దాకా వసూలు చేసినట్టు తెలుస్తుంది. ఈ మూవీకి ఆదివారం బాగానే కలెక్షన్స్ వచ్చాయి..అయితే ఈ మూవీకి మహేష్ బాబు మద్దతు తెలుపుతూ సోషల్ మీడియాలో కామెంట్ చేయడం పాజిటివిటీని పెంచింది. 'సితారే జమీన్ పర్' ఒక అద్భుతమైన సినిమా అని వర్ణించారు. అమిర్ ఖాన్ గత చిత్రాల మాదిరిగానే ఇది కూడా ఒక క్లాసిక్ చిత్రంగా ఉంది.. ఈ సినిమా చూసిన తర్వాత ప్రతి ఒక్కరూ కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు. ఇది మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది, క్లాప్స్ కొట్టేలా చేస్తుంది అంటూ చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ఆయన మాటలు సినిమాపై కొంత ఆసక్తిని కలిగించాయి. ఇక ఈ మూవీ ఎనిమిది వారాల తర్వాత యూట్యూబ్ పే పర్ వ్యూ మోడల్ లో రావొచ్చని రిలీజ్ కు ముందే జోరుగా ప్రచారం జరిగింది. ఓటిటి సంస్థలు వంద కోట్లకు పైగా ఆఫర్ ఇచ్చినా అమీర్ నో చెప్పాడు.

## డ్రగ్స్ కేసులో నటుడు శ్రీరామ్ అరెస్ట్



కోలీవుడ్ హీరో శ్రీరామ్ మాదకద్రవ్యాల కేసులో అరెస్ట్ కావడం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర కలకలం రేపింది. తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితుడైన ఆయనను చెన్నై పోలీసులు ఈరోజు అదుపులోకి తీసుకున్నారు. ఏఐఏడీఎంకే మాజీ నేత ప్రసాద్ నుంచి శ్రీరామ్ డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ అరెస్ట్ జరిగింది.వివరాల్లోకి వెళితే, చెన్నై నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ పోలీసులు డ్రగ్స్ కేసు విచారణలో భాగంగా నటుడు శ్రీరామ్‌ను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అనంతరం ఆయనను రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అక్కడ శ్రీరామ్ రక్త నమూనాలను సేకరించినట్లు సమాచారం. ఆ తర్వాత నుంగంబాక్కం పోలీస్ స్టేషన్‌కు తరలించి సుమారు రెండు గంటల పాటు అధికారులు ఆయన్ను విచారించారు.ఈ డ్రగ్స్ కేసులో ఇప్పటికే అన్నాడీఎంకే మాజీ నేత ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని విచారించినప్పుడు లభించిన సమాచారం ఆధారంగా నటుడు శ్రీరామ్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది.శ్రీరామ్ అసలు పేరు శ్రీకాంత్ కాగా, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వ్యక్తి. సినిమాలపై ఇష్టంతో చెన్నైకి వెళ్లాడు. తన పేరును శ్రీరామ్‌గా మార్చుకున్నాడు. తమిళ చిత్రం రోజా కూటంతో హీరోగా ఎంట్రీ ఇవ్వగా, ఈ చిత్రం తెలుగులో రోజా పూలు పేరుతో విడుదలైంది. 'ఒకరికి ఒకరు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గర అయ్యారు. ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, ఒకరికి ఒకరు తదితర చిత్రాలతో తెలుగువారికి దగ్గరయ్యారు. ఈ మధ్య 'హరికథ' అనే వెబ్ సిరీస్ ద్వారా ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఇప్పుడు శ్రీరామ్ అరెస్ట్ సినీ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.తిరుపతికి చెందిన శ్రీకాంత్, సినిమాల్లో అవకాశాల కోసం చిన్న వయసులోనే చెన్నైకి వెళ్లారు. అక్కడ తన పేరును శ్రీరామ్‌గా మార్చుకుని, తొలుత చిన్న పాత్రలు పోషించారు. రోజా పూలు సినిమాతో తెలుగు, తమిళ భాషల్లో హీరోగా పరిచయమయ్యారు. ఆ తర్వాత 'ఒకరికి ఒకరు' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుని, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో పలు చిత్రాల్లో నటించారు. ఇటీవలే హరికథ అనే వెబ్ సిరీస్‌లో కూడా శ్రీరామ్ కనిపించారు. ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో, విజయ్ హీరోగా వచ్చిన 'స్నేహితులు' చిత్రంలో జీవాతో కలిసి శ్రీరామ్ కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం శ్రీరామ్ అరెస్ట్ వార్త చెన్నై సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసు విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## మంచు మోహన్ బాబుకి న్యూజిలాండ్‌లో 7 ఎకరాలు.. బ్రహ్మాజీ కౌంటర్

గత కొద్ది రోజులుగా మంచు ఫ్యామిలీ కన్నప్ప సినిమా ప్రమోషన్స్‌తో పాటు పలు వివాదాలతో వార్తలలో నిలుస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. ప్రస్తుతం మంచు మనోజ్– విష్ణు గొడవ కాస్త సద్దుమణిగినట్టే కనిపిస్తుంది. అయితే మోహన్ బాబు, విష్ణు గత కొద్ది రోజులుగా కన్నప్ప సినిమాపై పూర్తిగా దృష్టి పెట్టారు. మూవీని జనాలలోకి తీసుకెళ్లేందుకు గట్టిగానే ప్రచారాలు చేస్తున్నారు. పలు నగరాల్లో కన్నప్ప కోసం ఈవెంట్లు నిర్వహించారు. చివరగా హైదరాబాద్‌లో కన్నప్ప ప్రీరిలీజ్ ఈవెంట్ భారీ ఎత్తున చేశారు. మరికొద్ది రోజుల్లో సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండడంతో సినిమాకి సంబంధించిన విశేషాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇటీవల కన్నప్ప ప్రమోషన్స్‌లో భాగంగా న్యూజిలాండ్‌లో టీం చిల్ అయిన ఓ వీడియోని బ్రహ్మాజీ షేర్ చేశారు. ఈ వీడియోలో మోహన్‌బాబు.. ఓ సువిశాల మైదానంలో నిల్చుని ఇదంతా నాది, విష్ణుదే.. అంటాడు. ఈ వీడియో తీస్తున్న బ్రహ్మాజీ.. ఇన్‌కమ్ ట్యాక్స్ వాళ్లు వింటున్నారుగా.. మొత్తం బ్లాక్‌మనీ తీసుకొచ్చి ఇక్కడ పెట్టారని సరదాగా అంటాడు. దాంతో మోహన్‌బాబు.. మా దగ్గర బ్లాక్‌మనీయే లేదు. న్యూజిలాండ్‌లోని వనాకాలో ఓ ఇల్లు, 7000 ఎకరాలు కొన్నాం. ఇదంతా మనదే అని జోక్ చేయగా, అంతలో ప్రభుదేవా అక్కడికి రావడంతో ప్రభుదేవాతో కలిసి ఏడు వేల ఎకరాలు కొన్నట్లు మాట మారుస్తాడు. ఈ ఫన్నీ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారడంతో దీనిపై జోరుగా చర్చలు నడుస్తున్నాయి.ప్రమోషన్ కోం సరదాగా చేసిన వీడియోని కూడా ఇంత సీరియస్‌గా తీసుకుని వార్తలు రాస్తుండడంతో బ్రహ్మాజీ స్పందించారు. నేను షేర్ చేసిన ఆ వీడియోలో మేం అంతా ఏదో సరదాగా మాట్లాడుకుంటూ ఏడు వేల ఎకరాలు అని అన్నాం. కొండలు కూడా కొనేశామని ఫన్నీగా చెప్పుకొచ్చాం. మేం అంతా అలా ఏదో సరదాగా ముచ్చట్లు పెట్టుకుని జోకులు వేసుకున్నాం.. కానీ ఇదంతా కూడా నిజం అని కొంత మంది నమ్మారు. న్యూజిలాండ్‌లో ఏడు వేల ఎకరాలు కొనడం అంత ఈజీ అనుకుంటున్నారా? అలా అయితే ప్రతీ వీకెండ్ అక్కడికి వెళ్లి షూటింగ్ చేసి వచ్చే వాళ్లం.. జోక్స్‌ని జోక్స్‌లా చూడండి.. కాని హెడ్ లైన్స్ చేయకండి.. ఎవ్వరూ ఏ ల్యాండ్ కొనలేదు.. నాన్ సిటీజెన్స్‌లను లాండ్ ఓనర్లు అయ్యేందుకు న్యూజిలాండ్ చట్టాలు ఒప్పుకోవు అంటూ బ్రహ్మాజీ క్లారిటీ ఇచ్చారు.

## కూతురి అన్నప్రాసన వేడుక.. ఫుల్ ఖుషీగా కనిపించిన జోర్ధార్ సుజాత



జబర్దస్త్ కపుల్ రాకింగ్ రాకేష్, జోర్దార్ సుజాతలు ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. జబర్దస్త్ అలాగే ఎక్స్ట్రా జబర్దస్త్ లో చాలా స్కిట్లు చేసి తన కామెడీతో కడుపుబ్బ నవ్వించే రాకేష్ తన తోటి ఆర్టిస్ట్‌తో కలిసి బుల్లితెరపై కామెడీ చేస్తున్న నేపథ్యంలోనే ఇతనికి జోర్దార్ సుజాతతో పరిచయం ఏర్పడింది. వీళ్ళిద్దరికి కాంబోలో వచ్చిన ఎన్నో స్కిట్లు ప్రజాదరణ పొందాయి. ఇక రోజు రోజుకి వీరిద్దరి మధ్య బాండింగ్ బలపడడంతో ప్రేమలో పడి పెళ్లి చేసుకున్నారు. ఇక కొద్ది రోజుల క్రితం రాకింగ్ రాకేష్ సతీమణి సుజాత పండంటి బిడ్డను ప్రసవించింది. దీంతో సోషల్ మీడియాలో ఈ ఇద్దరికీ అభినందనలు, శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861